Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసు జీవితం శతకసాహిత్యం

నల్లూరి రామారావు
ఎం.ఎ.;ఎం.ఫిల్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation C

Gurukul Kang

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

D 6804
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసు
జీవితం - శతక సాహిత్యం

CC 6804
DONATION
पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

నల్లూరి రామారావు

"Forwarded Free of Cost, and with the compliments of The Department of Education, Government of India, New Delhi."

నాగార్జున విశ్వవిద్యాలయానికి 1987లో
ఎం. ఫిల్ డిగ్రీకై సమర్పించిన పరిశోధనావ్యాసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచురణ : డిశంబరు 1989

ప్రతులు : 1000

హక్కులు : రచయితవి

ముఖచిత్రం : బాలి

ముద్రణ : శ్రీ కోటేశ్వర ప్రింటింగ్ ప్రెస్, నరసరావుపేట.

ప్రతులకు :

నల్లూరి రామారావు

యన్. జి. వో. కాలనీ, నరసరావుపేట.

వెల : రు. 20/-

"This Book is Published with the Financial assistance of TIRUMALA TIRUPATHI DEVASTHANAM Under their Scheme Aid to Publish Religious Books"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పరోపకారమే పుణ్యమని, పరపీడనమే పాపమని భావించి,

అందుకనుగుణంగా జీవించి, మరణించి సుఖించిన

మా తండ్రి

శ్రీ నల్లూరి అప్పయ్యకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రచయిత
జీవిత విశేషాలు

పేరు	:	నల్లూరి రామారావు
జననం	:	19 జూలై .1946
తల్లి దండ్రులు	:	శ్రీమతి నాగరత్నమ్మ, అప్పయ్య
సొంతవూరు	:	పల్లపాడు - గుంటూరు జిల్లా
విద్యాభ్యాసం	:	
ప్రాథమిక	:	పల్లపాడు
ఉన్నత పాఠశాల	:	యడ్లపాడు, జగ్గాపురం, ప్రత్తిపాడు
బి. ఎ.	:	హిందూ కళాశాల - గుంటూరు
ఎం. ఎ.	:	ఏ. యు. పి. జి. సెంటర్, గుంటూరు
ఉద్యోగం	:	తెలుగు లెక్చరర్ కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల నరసరావుపేట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రొఫెసర్ తూమాటి దొణప్ప
ఎం. ఎ., పిహెచ్. డి, డి.లిట్.

G-8, శ్రీసాయి ఎపార్ట్‌మెంట్స్
ఎర్రమంజిల్ ఏరియా
హైదరాబాద్-500 482

శుభాశంసనం

ఆర్షధర్మప్రచారాన్నీ. ఆధ్యాత్మిక మర్మ ప్రసారాన్నీ దృష్టిలో పెట్టుకొని క్రీ. శ. పందొమ్మిదోశతాబ్ది పూర్వార్థంలోనే "ఆర్షధర్మరత్న" శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసు (1800–1882) ఊహాపోహలానికీ, మేధాసంపత్తికీ, సంస్కృతీ పునర్వికసనప్రవృత్తికీ ఉత్తమఫలంగా రూపెత్తిన "రామదండు" భటవర్గం సుమారు ఆరేడు పుష్కరాల అనంతరం "ఆంధ్రరత్న" శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారి (1889–1928)కి స్ఫూర్తినిచ్చిందనడం జగమెరుగనిమాట: భారత జాతీయ సంగ్రామంలో ఒక భాగంగా గోపాలకృష్ణయ్యగారి సారథ్యంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన చీరాల–పేరాల సహాయ నిరాకరణోద్యమానికి (1920–21) వెన్నెముకగా రూపొందిన రామదండు పేరేకాదు, దాని నిర్మాణసరళి, నిర్వహణ సరణి సుబ్బదాసు రూపించిన రామదండునకు నూటికి నూరుపాళ్ళూకాకపోయినా, ఇంచుమించుగా అదేమూసలో అచ్చంగా పోతపోసిన పూస అని అనడంలో అతిశయోక్తిలేదు. ఐతే దానికి నవవిధ భక్తితత్వ ప్రబోధమూ, నానావిధ మానవసేవాదృక్పథమూ ముఖ్యభూమికలుకాగా, దీనికి స్థానికరాజకీయప్రయోజనమూ, సంస్థాగత సమస్యాసంయోజనమూ మూలవేదికలు. అది సార్వకాలికం; ఇది తాత్కాలికం: ఉద్యమనాయకుల ఉద్బోధతో చైతన్య చకచ్చకితమైన యువశక్తి సమీకరణం ఈరెండింటా సమ్మసరిలక్షణం. రెండూ కులవర్గవర్ణాల కతీతమైన స్వచ్ఛంద సేవోద్యమాలు. ఆయనది పలనాటిసీమ. ఈయనది వెలనాటిసీమ. ఆయన నందగోపాలానురక్తుడు; ఈయన రామభూపాలానుషక్తుడు; ఆయన సుబ్బదాసు; ఈయన రామదాసు: ఇరువురూ ఎవరిదారిలోవారు హేమాహేమీలు. తాము నమ్మిన దేవునకుతప్ప మానవమాత్రులు మరెవరికీ తలవంచక, నిరీహులై, నిర్భీకులై, నిఖిలలోక కల్యాణశ్రీకులై చరించి, తరించిన పుణ్యశ్లోకులు.

ఆ సుబ్బదాసుగారి సాహితీపరమైన సేవల శాస్త్రీయ వివరణమే ప్రకృత రచనం "చిఱుమామిళ్ళ సుబ్బదాసు జీవితం – శతక సాహిత్యం". నాగార్జున విశ్వవిద్యాలయంవారి ఎం. ఫిల్ పరిశోధనా పట్టాన్నిపొందిన లఘుసిద్ధాంత ప్రబంధమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బమ్మెర పోతనలాగే సుబ్బదాసుకూడ అచ్చమైన హాలికుడు; సహజపాండిత్య కలితుడు: నందగోకుల విహారికి కూర్చుసేవకుడు. అందుచే "పలనాటిపోతన"గా అసీమలో పరికీర్తితుడు. భక్తితత్వం ప్రధానకేంద్రంగా ప్రవర్తిల్లిన సుబ్బదాసు సాహితీ సృష్టిలో పేర్కొందగ్గ ఏలలు, జోలలు, కీర్తనలు. చూర్ణికలు, లాలిపాటలు, దండకాలు, మంగళహారతులు, యక్షగానాలు నానార్థస్తవాలు, కందార్థ దరువులు. ద్విపదకావ్యాలు, శతకాలు ఇత్యాది శతాధిక రచనలన్నీ, తెలుగున దేసి సంప్రదాయానికి చెంది, రాసిలో వాసిలో తాత్త్వికరచనలలో వేటికీ తీసిపోనివి. ప్రస్తుత సిద్ధాంత ప్రబంధ సమీక్షావ్యాపారం సుబ్బదాసుగారి శతక వాఙ్మయ పరిశీలన కుమాత్రం పరిమితం. శ్రీ సుబ్బదాసుగారు పుట్టిపెరిగిన గ్రామసీమ లన్నింటా పర్యటించి, వాటి ఆనుపానులను అనుశీలించి, దాసుగారి చుట్టపక్కాలతో శిష్యప్రశిష్యులతో ముఖాముఖిచర్చలు సాగించి, దాసుగారి పుట్టుపూర్వోత్తరాలను సమీకరించి, పూర్వపరిశోధకుల కృషి సామస్త్యాన్ని పరిశీలించి. దాసుగారి రచనల నన్నింటినీ అవలోకించి అనేకానేక ఆకరాలనుంచి వలసిన అధారసామగ్రిని సేకరించి, స్వీయప్రతిభా వ్యుత్పత్తులనూ, శక్తియుక్తులనూ జోడించి మాపరిశోధక విద్యార్థి నల్లూరి రామారావు సంధానించిన సిద్ధాంత ప్రబంధమిది. విద్యాబోధకుడుగా, స్వచ్ఛంద సేవాసాధకుడుగా, ఉత్తమ పరిశోధకుడుగా మహదాశీర్వచనాలందిన ఈఅదృష్టశాలిని మనసార అభినందిస్తున్నాను. ఇతని ఇతోధిక సాహితీకృషికిది నాందీవాచకం కాగలదని ఆశిస్తున్నాను..

హైదరాబాద్ — తూమాటి దొణప్ప

శ్రీకృష్ణజయంతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ వి. వి. యల్. నరసింహారావు తెలుగు విశ్వవిద్యాలయం
ప్రచురణ విభాగాధికారి హైదరాబాద్

అభినందన

శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసుగారంటే చాల మందికి తెలియదు. పద్య రచనలూ, పత్రికలూ, చదివేవాళ్ళకు పల్నాటి భక్తకవిగా కొంత తెలిసుండవచ్చు. పల్నాటి సోదరకవుల్లో ఒకరుగా ప్రసిద్ధి చెందిన కన్నెగంటి వీరభద్రాచార్యులుగారు ముప్పయ్యేళ్ళ క్రిందట ఈ సుబ్బదాసు జీవితచరిత్రను పద్యకావ్యంగా వ్రాశారు.

సుబ్బదాసు కవిగా కంటే భక్తుడుగా ప్రసిద్ధుడు. భక్తిలో నుంచే ఈయన కవిత్వం పుట్టింది. కవిత్వం వ్రాసినా కర్షక జీవనం విడనాడలేదు. అచ్చమైన తెలుగు పలుకుబళ్ళను బళ్ళకెత్తిపోసిన కర్షక కవి, కవిబ్రహ్మ, ఏటుకూరి వెంకట నరసయ్యా అంతే. వీరిద్దరు అలనాటి పోతన్నను జ్ఞప్తికి తెస్తారు.

పల్నాడు వీరులకూ, కవులకూ, భక్తులకు పుట్టినిల్లు. అక్కడ పుట్టిన సుబ్బదాసు హరి భక్తుడుగా అనేక మహిమలు చూపి భక్తకవిగా అనేక కృతులు రచించాడు.

వాటిలో శతకాలు, ద్విపదలు, యక్షగానాలు, ఏలలు, దరువులు, లాలిపాటలు, జోలపాటలు జనసామాన్యం పాడుకోవటానికి వీలుగా వ్రాశాడు తాను పాడి, పలువురు భక్తుల చేత పాడించి ముక్తిపొందాడు.

నేను ఆ మహామహుణ్ణి గూర్చి 1975 ప్రాంతంలో తెలుసుకొని దుర్గి, ధర్మవరం, ఓబులేశు పల్లి మొదలైన తావులు స్వయంగా దర్శించి, ఫోటోలు తీయించి, రచనలు పరిశీలించి, పత్రికల్లో వ్యాసాలు వ్రాసి, నలుగురికీ సుబ్బదాసంటే ఎవరో ఏమిటో కొంతవరకు తెలిసేట్లు చెయ్యగలిగాను. పుష్యబహుళ అష్టమినాడు జరిగే ఆరాధనోత్సవాల్లో పాల్గొని, సుబ్బదాసు రచనలు అశేషప్రజ వినేట్లు చదివి, పాడి, ప్రసంగించి, యథాశక్తి కృషిచేశాను. అప్పట్లో నేను మాచర్ల కళాశాలలో ఆంధ్రోపన్యాసకుడుగా పనిచేస్తుండటం కూడా నాకు ఏంతో ఉపకరించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1978లో శ్రీ పులిచెర్ల సాంబశివరావుగారు సంపాదకులుగా శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవికృతులు వెలువడటం శ్రీ నల్లూరి రామారావుగారు శ్రీ సుబ్బదాసు శతక సాహిత్యం ప్రధానాంశంగా గ్రహించి, పరిశోధించి ఇప్పుడీ గ్రంథం ప్రచురించటం నాకెంతో ఆనందం కలిగిస్తున్నాయి.

నాటి పలనాటి సోదరకవి కృషి, ఇటీవలి నా కృషి, సాహితీ మిత్రులకృషి ఇట్లా ఫలించినందుకు సంతోషం.

శ్రీ రామారావుగారు శ్లాఘనీయమైన కృషిచేసి, సుబ్బదాసు శతకాలు పరిశోధించారు. ఆచార్య ద్రోణప్పగారు అనేక పరిశోధక ఏకలవ్యులకు ఆచార్య స్థానీయులు. ప్రత్యక్ష శిష్యుల సంగతి చెప్పక్కర్లేదు. సవ్యసాచులైన పరిశోధక పార్థులు ఎందరో.

వారిలో నల్లూరి రామారావుగారూ ఒకరు.

పరిశోధనలోని విశేషాలు గ్రంథంలో అడుగుపెడితే అవే తెలుస్తాయి.

ఒక్కమాట మాత్రం చెప్పదలుచుకున్నాను.

17వ శతాబ్దివాడైన పోతులూరి వీరబ్రహ్మం రచనలలాగే 19వ శతాబ్దివాడైన సుబ్బదాసు రచనలు కూడా మౌఖికసంప్రదాయం (ఓరల్ ట్రెడిషన్)లో అనేకం అదృశ్యమౌతున్నాయి. పల్నాటి వృద్ధభక్తుల నోళ్లలో ఇంకా ప్రతి ధ్వనిస్తున్న పాటలు లేకపోలేదు. వాటిని సేకరించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

సుబ్బదాసుగారి ముద్రిత రచనలు ముప్పైకి పైగా ఉన్నాయి. వీటిలో శతకాలు ఎనిమిది. అముద్రితాలైన ఇతర రచనలు సేకరించి, సంస్కరించి, అచ్చువేసి, అందరికి అందుబాటులోకి తెస్తే సుబ్బదాసు భక్తి కవిత భక్తులకూ సాహితీ రక్తులకూ పరమసంసేవ్యమౌతుంది.

సుబ్బదాసు శతకాలలో గోచరించే కుటుంబనీతి, సామాజికనీతి, రాజనీతి, తాత్త్విక విషయాలు మొదలైనవి శ్రీరామారావుగారు నిశితమైన అంతర్దృష్టితో పరిశీలించి ప్రవచించిన తీరు నన్ను ఎంతో అలరించింది. వీరికి నా హార్దికమైన అభినందనలు.

హైదరాబాదు
19-9-1989

వి. వి. యల్. నరసింహారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండవీటి వేంకటకవి

ఈనాడు,
హైదరాబాదు,
2 అక్టోబరు 1988

మిత్రులు శ్రీ నల్లూరి రామారావుగారికి శుభాశీర్వాదాలు. శ్రీమాన్ సుబ్బదాసుగారి శతకములను, పరిశ్రమతో గూడిన మీ పరిశోధనను సావధానముగా చూచితిని.

పుణ్యపురుషుల, లోకోత్తర గుణోత్తరుల జీవిత విశేషాలు మునుముందు వారికి ఆదర్శాలు, మార్గ దర్శాలు. నిరీహతో, నిష్కామంతో ఐహికవాంఛలు వీడి పారలౌకికంగా, పునరావృత్తి రహితంగా కృషి సల్పిన జ్ఞానయోగి చిఱుమామిళ్ళ సుబ్బదాసుగారు. అట్టివారి జీవిత విశేషాలను సవిశేషంగా వివరించిన మీ రచన మాకెంతో సంతోషాన్ని సమకూర్చింది.

అష్టాక్షరీ మంత్ర పారాయణంతో సాయుజ్యమందిన భక్తయోగి సుబ్బదాసుగారు అష్టశతకాలు రచించడం వారి విశిష్టాద్వైత ప్రవృత్తికి ప్రబల తార్కాణం. గద్య, పద్య, గేయ కావ్యాలు రచించి ధర్మవరంలో నిర్మమతతో మనుగడ సాగించిన మాన్యచరిత్రుల కృషిని గ్రంథాదుల వలన తెలియబడు అంశములను, పెద్దలవలన, వారి కుటుంబీకుల వలన సేకరించి సంపుటీకరించిన మీ శ్రద్ధాతిశయము శ్లాఘాపాత్రము.

శిష్టులైన గురుకుల క్లిష్టులగువారికిది ప్రశంసనీయము.

హైదరాబాద్
గాంధీజయంతి

ఇట్లు,
కొండవీటి వేంకటకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రొఫెసర్ డి. రామకోటయ్య
ఎం. ఏ; పిహెచ్. డి.
కులపతి
నాగార్జున విశ్వవిద్యాలయం.

నాగార్జుననగర్
9-10-1989

అభినందన

ప్రస్తుతం తెలుగు సాహిత్య రంగంలో జరుగుతున్న పరిశోధన అత్యంతానందాన్ని కలిగిస్తుంది. విస్మృతులైన కవుల నెందరినో ఈ పరిశోధనల పుణ్యమా అని పరిశోధక విద్యార్థులు బహిర్గతం చేసి వారి జీవితమూ రచనలను సాహిత్యలోకానికి తెలియచేస్తున్నందుకు అభినందిస్తున్నాను.

అలాంటి మంచి ప్రయత్నం చేసిన వారిలో శ్రీ నల్లూరి రామారావుగారొకరు. రామారావు ఎం. ఫిల్. డిగ్రీ కోసం "శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసు జీవితం - శతక సాహిత్యం" అనే అంశంపై పరిశోధించి అనేక నూతనాంశాల్ని వెలికి తీశారు. ఇది ముద్రణకు నోచుకోవడం ముదావహం.

ఇందులో సుబ్బదాసు జీవితంతోపాటు అతని శతకాలు, చక్కగా సమీక్షించి, భక్తుడు, వాగ్గేయకారుడు, శతకకర్త, యక్షగానకర్త అయిన సుబ్బదాసుని విశిష్టతను వివరించిన శ్రీ నల్లూరి రామారావుని మనసారా అభినందిస్తున్నాను.

గుంటూరు
విజయదశమి

ఆచార్య డి. రామకోటయ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ తోటకూర వేంకటేశ్వరరావు
అధ్యక్షులు : అభ్యుదయ భారతి

ప్రకాష్‌నగర్,
నరసరావుపేట.

అభినందన

పల్నాట పందొమ్మిదో శతాబ్దంలో జీవించిన వ్యక్తి శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసుగారు. ఇతడు దుర్గి వేణుగోపాలుని భక్తుడు. కృషీవలుడై సాహితీ వ్యవసాయాన్ని చక్కగా నిర్వహించి పలు భక్తి రచనలు చేసిన మహనీయుడు. ఈ భక్తకవి "జీవితం - శతక సాహిత్యం" మీద శ్రీ నల్లూరి రామారావుగారు చేసిన పరిశోధన వ్యాసమిది.

పరిశోధన శ్రమతోకూడినది. విషయాన్నిబట్టి శ్రమలో హెచ్చుతగ్గులుంటాయి. ప్రముఖ కవి రచనల మీద పరిశోధన కొంతసులువు. అతని రచనలు వ్యాప్తిలో ఉంటాయి. సేకరణ తేలిక. ఆ రచనల మీద అంతకుముందే పలువురి అభిప్రాయాలు విమర్శనాత్మకంగాలభిస్తాయి. ఆ రచనల మీద ఇంటివద్ద కూర్చొని పరిశోధన ముగించవచ్చు, అదే అజ్ఞాతకవి రచనలు పరిశోధనాంశమైతే పరిశోధకుడు ఎంతో శ్రమించాలి. రచనల సేకరణ మొదలు అతని జీవిత విశేషాలు మొదలైనవి వెలికితీయటం కష్టంతోకూడినపని. పరిశోధకుడు ఆకవి చరించిన ప్రాంతాలు పర్యటించాలి. ఆ ప్రాంత ప్రజల్ని ప్రశ్నించి ఆ కవి విషయాలు సేకరించాలి. అయితే విషయసేకరణలో చాలా జాగ్రత్తగా ఉండాలి. భక్తకవులయితే అనేక పుక్కిటి పురాణాలు, అసంబద్ధమైన మహత్తులు, అభక్తకవులకు అంటగట్టటం జనసామాన్యంలో జరుగుతుంది. ఏదిసత్యమో ఏదసత్యమో పరిశోధించి వింగడించేనేర్పు పరిశోధికుడికుండాలి.

కొన్నిసత్యాలు బయల్పరిచినపుడు అవి అక్కడి ప్రజానీకం యొక్క మనోభావాల్ని కించపరచటం కూడా జరగవచ్చు. అయితే అటువంటి సత్యాన్ని బయలపరచటానికి పరిశోధనుకునికి గుండెదిటవుకావాలి. సత్యాన్వేషణే అతనికి పరమావధికావాలి. ఉదాహరణకి ఈ పరిశోధక గ్రంథంలో సుబ్బదాసు జీవితానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబంధించిన ఒకవిషయం గమనింపదగింది. సుబ్బదాసు నిజానికి సామాన్య మానవుడు. అతనిలో కవితాంశ వుంది. భక్త్యావేశం వుంది. ఇందువలన అతడు ఉత్తమ కవి అయ్యాడు. ఇది నిర్వివాదాంశం. కాని ఇతనిలో మామూలు మనిషిలోవుండే బలహీనతాలు కూడావున్నాయి. పీకకి పొగచుట్టతాగే అలవాటుంది. ఇది దురభ్యాసమే. ఆనాటి రైతులందరిలో యిది సామాన్యం. ఈ సత్యాన్ని వెలుపరించటంలోనే పరిశోధకుని యొక్క నిజాయితీ ద్యోతకమవుతుంది.

సుబ్బదాసు మామూలు భక్త కవి మాత్రమే కాదు. చాలమంది పూర్వకవుల్లో లోపించిన సామాజికస్పృహ యితనిలోవుంది. వారుశతకాల్లో చేసిన నీతిబోధ అందుకుతార్కాణం. సామాజిక స్పృహేకాదు, సేవాతత్పరత కూడా అతనిలోవుంది మశూచి, కలరాలంటే ప్రజలు భయపడి పరుగులెత్తే ఆరోజుల్లో ప్రక్కగ్రామల్లో మశూచివ్యాపిస్తే అక్కడికి వెళ్ళి వ్యాధిగ్రస్తులకు ధైర్యంచెప్పి, సేవలుచేసి వ్యాధి తగ్గుముఖం పట్టిన తరువాత తిరిగి వచ్చేవాడంటే, అతని సేవాతత్పరత ఎలాంటిదో మనం ఉహించవచ్చు.

పరమభక్తుడై పలురచనలుచేసి, పల్నాడు ప్రజలకు మాత్రమే పరిచితమైన ఈ మహనీయుని రచనలను వెలుగులోకి తెచ్చిన శ్రీ నల్లూరి రామారావుగారు అభినందనీయులు.

నరసరావుపేట
1-11-1989

ఇట్లు,
తోటకూర వేంకటేశ్వరరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓ చిన్నమాట

శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసును గురించి, వారి రచనలనుగురించి ఆలోచిస్తే కొత్త బాధగలుగుతుంది. ఎందుకంటే దుర్గి వేణుగోపాలుని వరప్రసాదంతో ఎన్నో రచనలుచేసి, పరమభక్తుడై పల్నాట భక్తిబీజాల్ని వెదజల్లిన ఈ మహనీయుడు పదిమందికి తెలియకపోవడంవలన. ఈ మహనీయుడు ప్రాచీనుడా! మరుగునపడటానికంటే కేవలం శతాబ్దిక్రితంవాడే. కేవలం ఒకటి రెండు రచనలు చేసినందువలన పదిమందికీ తెలియలేదా అంటే, శతకాలు, యక్షగానాలు, ద్విపద కావ్యాలు, కీర్తనలు సుమారు పది పదిహేను రచనలు చేశారు. రచనలు రసహీనాలా అంటే ఒక్కొక్కటి ఒక్కొ మణిపూస, పోతన, వేమన, రామదాసు, ధూర్జటి, త్యాగయ్య, అన్నమయ్య మొదలైన కవుల వరవడి ఆయనది. ఇతని కవితాధార అమోఘం. భక్తిభావశబలత అసామాన్యం. ఇంతటికవి ఈనాటికి కూడా ఏసాహిత్య చరిత్రకారునిదృష్టిలోనూ పడకపోవటం మనదురదృష్టం.

ఈ మహనీయుని కవితావైభవాన్ని స్థాలీపులాకన్యాయంగానైనా పదిమందికి తెలియజేయాలనే సంకల్పమే నా యీ సిద్ధాంతవ్యాసం. అందునా నాది లఘుసిద్ధాంత వ్యాసంగనుక కేవలం వారి శతక రచనా వైభవాన్నిమాత్రమే తెలియజేయటం జరిగింది.

ఈసిద్ధాంత వ్యాసంలో ఉదాహరించిన సుబ్బదాసుగారి పద్యాలు నాలుగైదింట గణభంగాలు, యతిదోషాలు ఉన్నాయి. నాకు లభించిన ప్రతులలో ఉన్నవాటిని యధాతధంగా ఉదహరించటం జరిగింది. మార్చటానికి నేను సాహసించలేదు. అవి ముద్రారాక్షసాలు అయి వుండవచ్చు. వాటిని మార్చటానికి అముద్రితప్రతులు లభించటంలేదు.

త్యాగయ్య, అన్నమయ్య మొదలైనవారి సరసకు సుబ్బదాసుని చేర్చేవి అతని కీర్తనలు, చూర్ణికలు. ఇవికూడా పరిష్కరించాల్సిన అవసరం వుంది. సుబ్బదాసుగారి మొత్తంరచనలు పరిష్కరించి ముద్రిస్తే అతడు ఆంధ్ర సాహితీ లోకంలో ఒక ప్రముఖ కవిగా నిలువగలడు. ఈమహనీయుని రచనావైభవాన్ని పదిమందికీ తెలియజేసే అవకాశం నాకు కలిగినందుకు సంతసిస్తున్నాను.

నల్లూరి రామారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

ఈ పరిశోధన విషయంలో నాకు పర్యవేక్షకులు, పరిశోధనగురించి నాచే ఓనమాలు దిద్దించిన గురువులు, సహృదయులు, తెలుగు విశ్వవిద్యాలయ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు అయిన శ్రీ ఆచార్య దొణప్పగారికి ముందుగా నాకృతజ్ఞతా నమస్సుమాంజలులు.

పరిశోధన చేయుమని ప్రోత్సహించి, పరిశోధన పూర్తయ్యేవరకు నా వెన్నంటి నాకు సలహాలిచ్చినవారు నరసరావుపేటలోని కొత్తరఘురామయ్య జూనియర్ కళాశాల వ్యవస్థాపకుల్లో ప్రముఖులు, కళాశాల ప్రస్తుత గౌరవాధ్యక్షులు అయిన శ్రీ తోటకూర వేంకటేశ్వరరావుగారు. వారికి నేను సర్వదా కృతజ్ఞుడను.

నన్ను పరిశోధనకు అనుమతించిన కొత్తరఘురామయ్య జూనియర్ కళాశాల కార్యదర్శి శ్రీ మేదరమెట్ల శివలింగప్రసాదరావుగారికి, నాకు పరిశోధనచేయటానికి అవకాశం కల్పించిన నాగార్జున విశ్వవిద్యాలయంవారికి, సుబ్బదాసు రచనలను, జీవితవిశేషాలను అందించిన సుబ్బదాసు మునిమనుమడు, గుంటూరు జిల్లా, దుర్గి మండలం, ధర్మవరం వాస్తవ్యులు శ్రీ చిరుమామిళ్ళ మల్లయ్యగారికి నా హృదయ పూర్వక నమస్సులు.

నా యీ సిద్ధాంత వ్యాసానికి పరీక్షకులైన శ్రీ యం. యల్. గురన్నచౌదరి, శ్రీ పేర్వారం జగన్నాథంగార్లకు, అడగ్గానే ఆశీస్సులు, అభినందనలు పంపినఆచార్య దొణప్ప, శ్రీ వి. వి. యల్. నరసింహారావు, శ్రీ కొండవీటి వేంకటకవి, ఆచార్య రామకోటయ్య, శ్రీ తోటకూర వేంకటేశ్వరరావుగార్లకు నాకృతజ్ఞతాభివందనములు.

ఈ సిద్ధాంత వ్యాసరచనాకాలంలో దుర్గి, ధర్మవరం, ఓబులేశునిపల్లె గ్రామాలలో పర్యటించేటపుడు వ్యయప్రయాసలకోర్చి, నాకు చేదోడు వాదోడుగా వున్న నా మిత్రులు చింతలచెర్వు రాధాకృష్ణమూర్తికి, నాసహోధ్యాయుడు దండా హనుమంతరావుకు, నా యీ వ్యాసరచనలో పరోక్షంగా సహకరించిన అర్ధాంగి నిర్మలకు, ఈనాసిద్ధాంత వ్యాసం గ్రంథరూపం దాల్చటానికి కారకులైన మహనీయు లందరికీ హార్ధికమైన కృతజ్ఞతాంజలులు సమర్పించుకుంటున్నాను.

నల్లూరి రామారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

i. సుబ్బదాసు జీవితవిశేషాలు 1-40

1) పల్నాటి స్వరూప స్వభావాలు 2
2) సుబ్బదాసు పుట్టుపూర్వోత్తరాలు 11
3) దుర్గి-ధర్మవరం-ఓబులేశునిపల్లె 20
4) సుబ్బదాసు మహిమలు 25
5) సుబ్బదాసు మతవిశేషాలు 29
6) సుబ్బదాసు తిరునాళ్ళ 32
7) సుబ్బదాసు రచనలు 35

ii సుబ్బదాసు శతకసాహిత్యం 41-142

1) తెలుగు శతకం పుట్టు పూర్వోత్తరాలు 41
2) సుబ్బదాసు శతకాల పరిచయం 46
3) సుబ్బదాసు శతకాలు భక్తితత్త్వం 62
4) సుబ్బదాసు శతకాలు నీతిబోధ 71
5) సుబ్బదాసు శతకాలు తాత్త్వికవిషయాలు 79
6) సుబ్బదాసు శతకాలు ఛందోవిశేషాలు 90
7) సుబ్బదాసు శతకాలు అలంకారికరచన 99
8) సుబ్బదాసు శతకాలు భాషాసౌందర్యం 111
9) సుబ్బదాసుపై యితరకవులప్రభావం 120

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు జీవిత విశేషాలు

సుబ్బదాసు భక్తకవి. ధర్మవరం యితని స్వగ్రామం. ఇది గుంటూరు జిల్లా దుర్గి మండల గ్రామం. సుబ్బదాసు 1802 లో జన్మించాడు. విద్యాగురువును చెప్ప లేదు. దుర్గి వేణుగోపాల వరప్రసాద లబ్ధ కవితా ధురీణుడనన్నాడు. పల్నాటి పోతనగా చెప్పబడుతున్న సహజపండితుడు. ఆధ్యాత్మిక గురువు శ్రీ అద్దంకి తిరుమల తాతాచార్య దేశికులు.

సుబ్బదాసు పెక్కు రచనలు చేశాడు. నానార్థ స్తవాలు, విష్ణువును గూర్చి ఆంధ్రనామ స్తోత్రాలు, ఉత్పలమాలికలు, దండకాలు మొదలైనవి మార్గ కవితా శాఖకు చెందిన యితని రచనలు. శ్రీకృష్ణలీలామృతము, ప్రహ్లాద చరిత్ర అనే యక్షగానాలు, అంబరీషోపాఖ్యానము, రుక్మాంగద చరిత్ర అనే ద్విపద కావ్యాలు దేశికవితా శాఖకు చెందిన యితని మరికొన్ని రచనలు. ఇవిగాక సుబ్బదాసు రాగ తాళయుక్తంగా రచించిన కీర్తనలు, చూర్ణికలు, తత్త్వాలు, ఏలపాటలు, జోల పాటలు, లాలిపాటలు, మంగళహారతులు మొదలైనవి దేశికవిత్వం మీద అతనికున్న పట్టును తెలియజెప్పే రచనలు. శతకాల విషయానికొస్తే యితడు వ్రాసిన శతకా లన్నీ భక్తిరసాత్మకాలే. తెలుగులోని ప్రముఖ శతకాల సరసకు చేర్చదగినవి.

ఎన్నో రచనలు చేసినా కులవృత్తి అయిన వ్యవసాయాన్ని, గృహస్థ ధర్మాన్ని పరిత్యజించక రాజయోగమార్గంలో జీవితం గడిపిన వ్యక్తి. తను చేసిన భక్తిరచనలను పలువురు భక్తులకు పాడి వినిపిస్తూ తత్త్వబోధనతో తాను తరిం చటమే కాక పలువుర్ని తరింపజేసిన మహనీయుడితడు. ఇంతటి మహనీయుని జీవిత విశేషాలను, రచనలను తెలిసికొనే ముందు యితని భక్తి బోధలతో పునీత మయిన పల్నాటి స్వరూప స్వభావాల్ని కూడా స్థాలీపులాక న్యాయంగానైనా తెలిసి కోవటం సముచితమే।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్నాటి స్వరూప స్వభావాలు

పల్నాటి స్వరూప స్వభావాల్ని గూర్చి వినుకొండ వల్లభరాయుడు, అప్పకవి, అక్కిరాజు ఉమాకాన్తం, రావిపాటి లక్ష్మీనారాయణ, కుందూరి ఈశ్వరదత్తు మొదలైన ప్రముఖుల అభిప్రాయాలు క్రింద పొందుపరచటం జరిగింది.

వినుకొండ వల్లభరాయుడు క్రీ.శ. 15 వ శతాబ్దికి చెందినవాడు. ఇతడు తన క్రీడాభిరామంలో పల్నాటికి కొన్ని హద్దులను పేర్కొన్నాడు.

నల్లగొండయు, నాగరి
కల్లును ధరణీస్థలిం బ్రగల్భస్థలముల్
పల్లెలు నాగులేటును
పల్లెక్ష్మకాంత యెల్ల ప్రారంభమ్ముల్ క్రీడాభిరామము 121 ప.

ఇందులో పేర్కొన్న "నాగరికల్లు"ను నేడు "నకరికల్లు" అని పిలుస్తారు. ఇది పల్నాటికి దక్షిణపు హద్దుగా పేర్కొనవచ్చు. నల్లగొండ నేటి జిల్లా కేంద్ర మయిన నల్లగొండ గాదు. ఈ నల్లగొండ కార్యంపూడి మేళ్ళవాగు మధ్య నాయకురాలి కనుమ వద్ద నున్నది. మాచర్ల నుండి కార్యంపూడి కదనరంగానికి వచ్చిన బాలచంద్రుడు దీనిమీద విడిది చేసినట్లు శ్రీనాథుడు తన పల్నాటి యుద్ధంలో వర్ణించాడు. దీన్ని పల్నాటికి నైఋతి దిక్కునున్న హద్దుగా భావించవచ్చు. పల్లెలు, నాగులేటులు పల్నాటి అంతర్భాగాలే. కనుక పై పద్యం వలన పల్నాటి ఒకటి రెండు హద్దులు మనకు తెలిశాయి.

అట్లాగే పల్నాటిని గురించి ప్రస్తావించిన మరొక వ్యక్తి లాక్షిణికుడైన అప్పకవి. తను పల్నాటివాడ్ని అని చెప్తూ తన అప్పకవీయం పీఠికలో తన పూర్వుల గొప్పతనాన్ని వివరించే సందర్భంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పల్లెనాటను నూట తొంబదియు నాల్గు
గ్రామముల నీడుగానక కాకునూరి
వేంగనార్యుడు వేద వేదాంగములను
ప్రస్తుతికెక్కె మారట బ్రహ్మయనగ.

అంటూ కాకునూరి వేంగనార్యుడు పల్నాటిలోని 194 గ్రామాల్లో ఎదురులేని వాడని చెప్పాడు, అయితే పల్నాడులో ప్రస్తుతం 100 గ్రామాలకన్నా లేవు మిగిలిన 94 గ్రామాలు ఏమైనాయో మరింకే సీమలోనైన విలీనమయ్యాయో తెలిసికోవడం కష్టం. ఆ నూటతొంబదినాల్గు గ్రామాలు ఏవో అప్పకవి చెప్పలేదు. తెలిసికోవడంకూడా కష్టమే. బహుశా పల్నాడు యిప్పుడు మనం చెప్పుకానే ప్రాంతంకన్నా ఎక్కువ విస్తృతిలో పూర్వంఉండేదేమో!ఆధారాలులభించటంలేదు.

ఇటీవలివాడైన రావిపాటి లక్ష్మీనారాయణ తన "పల్నాటి చరిత్రలో" "ప్రస్తుతం పల్నాటి తాలూకానున్న, సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ తాలూకాలలోని కొన్ని గ్రామాలను కలిపి పూర్వము పల్నాడనిరి" [1] అంటూ పల్నాటిని వివరించాడు,

"పలనాడు ప్రస్తుతము గుంటూరు జిల్లాలో నొక తాలూకాయైవున్నది. దీనికి ముఖ్యగ్రామము గురజాల. ఇచ్చటనే తహశీల్దారుండును. పల్నాటి సీమ కృష్ణానది దక్షిణతీరమున సముద్రమునకు 120 మైళ్ళదూరములో నున్నది. దీనికి ఉత్తరమున పడమర 75మైళ్ళపొడవున కృష్ణానది ప్రవహించుచున్నది. దక్షిణమున కొండలచేతను, సాంద్రారణ్యములచేతను ఆవరింపబడియున్నది. తూర్పున చిన్న అడవులు వ్యాపించి వున్నవి. దీనివైశాల్య మించుమించుగ 1050 చదరపు మైళ్లు. నాగులేరు, చంద్రవంక ముఖ్యనదులు...." [2] అంటూ పల్నాటి స్వరూపాన్ని అక్కిరాజు ఉమాకాంతంగారు వివరించారు. ఉమాకాంతంగారి వివరణ ప్రభుత్వము జిల్లాగజెట్‌లో యిచ్చిన వివరణకు సరిపోతుంది. గజెట్‌లోని వివరణప్రకారం పల్నాడు 16.16° 16.45°ల ఉత్తర అక్షాంశముల మధ్య, 79.15° – 80.00°ల తూర్పు రేఖాంశముల మధ్య ఉంది. దీని విస్తీర్ణము 1040 చదరపుమైళ్ళుగా వివరించబడింది. [3]

---

1) పల్నాటి చరిత్ర. రావిపాటి లక్ష్మీనారాయణ, పు-2.
2) పల్నాటి వీరచరిత్ర, ప్రథమభూమిక, అక్కిరాజు ఉమాకాంతం పు-2
3) సెన్సెస్ ఆఫ్ ఇండియా, 1961 డిస్ట్రిక్టుసెన్సెస్ హ్యాండ్ బుక్ గుంటూరుడిస్ట్రిక్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భౌగోళికస్థితి :

పల్నాడు ప్రాంతం యెక్కువగా కొండలతోను, గుట్టలతోను, చిట్టడవులతోను నిండివుంది. అనేక ఖనిజనిక్షేపాలున్నాయి. కారంపూడి సమీపంలోని అగ్నిగుండాలవద్ద సీసపుగనులున్నాయి. ఈప్రాంతంలోనే రాగికూడా లభ్యం కాగలదని శాస్త్రజ్ఞులంటున్నారు.పిడుగురాళ్ళ ప్రాంతంలోని సున్నపురాయినిక్షేపాలు, మాచర్లప్రాంతంలోని నాపరాయి నిక్షేపాలు, పల్నాటి ప్రజల ఆర్థికాభ్యున్నతికి తోడ్పడుతున్నాయి. పల్నాటికి ఉత్తర సరిహద్దుగాను, పడమరసరిహద్దుగాను 75మైళ్ళ పొడవున కృష్ణానది ప్రవహించడం విశేషం. నాగార్జునకొండవద్ద కృష్ణానదిపై నిర్మించిన నాగార్జునసాగర్ ఆనకట్ట పల్నాటిని సస్యశ్యామలం చేసింది. మాచర్ల సమీపములోని చంద్రవంక, కారంపూడి సమీపంలోని నాగులేరు కృష్ణానదికి ఉపనదులై వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

ఆచార్య నాగార్జునుని పేరవెలసిన నాగార్జునకొండ ప్రముఖ యాత్రాస్థలం. ఇది బౌద్ధసంస్కృతిక ప్రతీకగా నిలిచింది. గుత్తికొండ సమీపంలోని గుత్తికొండ బిలంలో పల్నాటి వీరుడు బ్రహ్మనాయుడు తపస్సుచేసికొంటూ చిరంజీవిగా ఉన్నాడని ప్రతీతి. ప్రతి సంవత్సరం తొలి ఏకాదశికి యిక్కడ ఉత్సవాలు జరుగుతాయి. ఇవిగాక మాచర్ల సమాపలోని ఎత్తిపోతల జలపాతం, మాచర్లలోని చెన్నకేశవాలయం, దుర్గిలోని కాకతీయుల కాలం నాటి ఆలయాలు, సత్రశాల, కారంపూడిలోని వీరులగుళ్ళు, నాయకురాలి కనుమ మొదలైనవి దర్శనీయమైన చారిత్రికస్థలాలు.

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత గల రెంటచింతల గ్రామం పల్నాడు లోనిదే. ఇది స్థూలంగా పల్నాటి భౌగోళికస్థితి.

పూర్వ చరిత్ర : పల్నాడను పేరుగల గ్రామంగాని, పట్టణంగాని ఈ ప్రాంతంలో లేదు. ఈ ప్రాంతంలో క్రీస్తు పూర్వం నుండి మనుష్య జాతి నివసించేదనటానికి తార్కాణం కృష్ణానది తీరంలోపల్నాడు మొదలుకొని గుంటూరు వరకు, వినుకొండ ప్రాంతంలోను కనిపించే ఆదిమ మానవుల సమాధులేనని శ్రీ చీమకుర్తి శేషగిరిరావు వివరించారు. 1

1) తెలుగు విజ్ఞాన సర్వస్వము, 4వ సంపుటము, పు - 1326

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మనకు తెలిసినంత వరకీ ప్రాంతమున ప్రప్రథమమున నివసించినవారు నాగజాతి వారై యుందురు. నాగజాతివారిచట నివసించి వున్నందునే నాగులేరను పేరు వచ్చియుండునని తోచుచున్నది."[1] అన్న విషయాన్ని బట్టి

"నాగాధిపతి ప్రాణనాశంబుజేసి
నడుమగాబారిన నాగులేరాయె"[2]

అని శ్రీనాథుడు 'పల్నాటి యుద్ధం'లో వ్రాసిన విషయాన్ని బట్టికూడా ఈ ప్రాంతం నాగులకు నివాస భూమి అని భావింపబడుతుంది.

క్రీస్తు శకారంభం నుండి మనకు లభించే చారిత్రకాధారాలను బట్టి ఈ ప్రాంతాన్ని అనేక రాజ వంశాలు పాలించినట్లు తెలుస్తుంది. క్రీ. శ. 2, 3 శతాబ్దాలలో శాతవాహనులు పాలించినట్లు వారి తరువాత శ్రీ పర్వత సమీపములోని విజయపురిని రాజధానిగా చేసికొని ఇక్ష్వాకులు క్రీ. శ. నాలుగవ శతాబ్దం వరకు పరిపాలించినట్లు, ఇక్ష్వాకుల తరువాత ఆనంద గోత్రజులు, పల్లవులు, తూర్పు చాళుక్యులు, చాళుక్య చోళ సామంతులు, హైహైలు, కాకతీయులు క్రమంగా ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తుంది.[3]

చరిత్రలో ప్రసిద్ధికెక్కిన పల్నాటి యుద్ధానికి కారకులైనవారే ఈ హైహయ రాజులు.

కాకతీయుల తరువాత పల్నాటిని కొండవీటిరాజులు, విజయనగర రాజులు పరిపాలించారు. తళ్ళికోట యుద్ధంతో విజయనగర సామ్రాజ్యం అంతరించింది. పల్నాడు గోల్కొండ నవాబుల వశం అయింది. 1787వ సంవత్సరంలో ఆర్కాట్ నవాబు పల్నాడును ఆంగ్లేయులకు తాకట్టు పెట్టటంతో 1790 నుండి పల్నాడులో ఆంగ్లేయ ప్రభుత్వపాలన ప్రారంభమైంది. ఆంగ్ల పాలన ప్రారంభించిన కొంతకాలానికి పల్నాడును ఒంగోలు సీమలో కలిపి ప్రత్యేకంగా ఎరాస్కిన్ అనే కలెక్టరు ఆధీనంలో ఉంచటం జరిగింది. అపుడు దాచేపల్లిలోతహశీల్దారు.

1) గుంటూరు మండల సర్వస్వము, (సం) దరువూరి వీరయ్య పు - 149
2) పల్నాటి వీర చరిత్రము, శ్రీనాథుడు
3) తెలుగు విజ్ఞాన సర్వస్వము, చీమకుర్తి శేషగిరిరావు 4వ సంపుటము పు-1326

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుమ్మురుకోడు (తుమృకోట)లో డిప్యూటీ తహశీల్దారు ఉండేవాడు. కొంతకాలానికి ఒంగోలు ప్రాంతం నెల్లూరు జిల్లాలోను, పల్నాడు ప్రాంతం గుంటూరు జిల్లాలోను కలుపబడింది. 1859లో గుంటూరు, మచిలీపట్నం సర్కారులు కలసి కృష్ణా జిల్లాగా ఏర్పడి తిరిగి 1904లో గుంటూరు జిల్లా ఏర్పడగా ఒంగోలు, పల్నాడు గుంటూరు జిల్లాలో భాగంగానే ఉన్నాయి [1] ఈవిధంగా అప్పటి నుండి పల్నాడు గుంటూరు జిల్లాలో భాగంగానే ఉంది.

పల్నాడు - నామ నిర్దేశం :

ఇప్పుడు మనం పల్నాడని పిలుస్తున్న ప్రాంతాన్ని ఎప్పటినుండి పల్నాడని పిలుస్తున్నారనే విషయంగాని, ఆపేరు ఈ ప్రాంతానికి ఎలావచ్చిందనే విషయంగాని తెలుసుకోటానికి సరైన ఆధారాల్లేవు. పలువురు వారికి దొరికిన ఆధారాల్ని ఆసరాగా తీసికొని పలు ఊహలుచేసి వాటికి సమర్థనలు చూపారు. వాటినిఈక్రింద వివరించడం జరిగింది.

పల్లవులు పరిపాలించినందువలన ఈప్రాంతం పల్లవనాడు అయిందని, ఇది క్రమంగా పల్నాడుగా మారిందని శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు అభిప్రాయం వ్యక్తం చేశారు [2]

పల్లవులు ఎంతో ప్రాంతం పరిపాలించారు దాన్నంతటిని పల్నాడనకుండా ఈకొద్ది ప్రాంతాన్ని మాత్రమే పల్నాడనటంలో హేతువేమిటో వీరువివరించలేదు.

ఆచార్య నాగార్జునుడు నివసించిన నాగార్జునకొండ ప్రాంతంకన్నా ఇది పల్లంగా వుందిగనుక "పల్లునాడు" అయిందని కాలక్రమంలో "పల్లునాడు" పదమే పల్నాడుగా మారిందని అక్కిరాజు ఉమాకాంతంగారి అభిప్రాయం. [3]

పలునాడులు కలిగివున్నందునకాని, పాలరాయి ఉన్నందునకాని, పల్నాడయి వుంటుందని గుంటూరు మండల సర్వస్వములో చెప్పబడింది. [4]

---

1) గుంటూరు మండల సర్వస్వము, దరువూరి వీరయ్య (సం.) పుట 151
2) ఆంధ్రుల చరిత్రము - ప్రథమభాగము, పు - 120
3) పల్నాటి వీరచరిత్ర ప్రథమభూమిక - పు 8
4) గుంటూరు మండల సర్వస్వము దరువూరి వీరయ్య (సం.) పు-257

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే కుందూరి ఈశ్వరదత్తుగారు తమ ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళంలో "పల్లి" అంటే బౌద్ధ లేక జైనసన్యాసులు నివసించే ప్రాంతమనీ, పల్లెలు ఎక్కువగా వున్న ఈప్రాంతం పల్లెనాడై క్రమంగా పల్నాడయిందని తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. [1] ఊహలన్నిటిలో ఇది సబబైనదిగా కనిపిస్తుంది.

పల్నాటి ప్రాముఖ్యత :

పల్నాటి ప్రాముఖ్యతకి దాని భౌగోళిక పరిస్థితులే ఒక విధంగా కారణమైనప్పటికి వాటికి తోడు పల్నాడు నేడు అన్ని రంగాలలోను ముందంజలోవుంది.

ప్రపంచంలోనే ఎత్తయినదిగా చెప్పబడుతున్న నాగార్జున సాగర్ అనకట్ట ఈ పలనాటిలోదే. దీనికి 24 కి. మీ. దూరములో నదీ మధ్యభాగాన నాగార్జున కొండ ఉంది. ఇది బౌద్ధ సంస్కృతికి ప్రతీక. క్రీ. శ. 2వ శతాబ్దంలో ఆచార్య నాగార్జునుడు ఈ పర్వతమునుండే బౌద్ధ బోధల్ని ప్రపంచ దేశాలకి వ్యాపింపజేశాడు. ఇతడు పలనాటిలోని "వైదలి" గ్రామానికి చెందినవాడు కావటంతో పలనాటికి ఆ మహనీయుణ్ణిగన్న ఖ్యాతి దక్కింది. [2]

ప్రముఖ సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి చౌదరిచే కలియుగ భారత యుద్ధంగా తన కురుక్షేత్ర గ్రంథంలో పేర్కొనబడిన పలనాటి యుద్ధం 12 వ శతాబ్దిలో జరిగింది ఇదికూడ పలనాటికి ఒక ప్రాముఖ్యతని సంతరించింది.

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కోహినూరు వజ్రానికి పుట్టిల్లు పలనాటిలోని "కోళ్ళూరు" అని తెలుస్తుంది. [3]

పల్నాడు స్వాతంత్ర్యోద్యమ కాలం నుండి కూడ రాజకీయ చైతన్యంతో తొణికిసలాడుతుంది. ఇక్కడి ప్రజలు గాంధీజీ సహాయనిరాకరణోద్యమానికి స్పందించి బ్రిటీష్ ప్రభుత్వోద్యోగులను సాంఘిక బహిష్కరణకు గురిచేసి తమ దేశభక్తిని చాటుకొన్నారు. పల్నాటిలోగల చిట్టడవుల్లో పశువులు మేపినందుకు

1) ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, కుందూరి ఈశ్వరదత్తు, పు — 205.
2) తెలుగు విజ్ఞాన సర్వస్వము, నాలుగవ సంపుటము, పు - 892.
3) గుంటూరు మండల సర్వస్వము, దరువూరి వీరయ్య, (సం), పు - 147.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుల్లరి చెల్లించుమని ప్రభుత్వమంటే, పుల్లరికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేపి ప్రజలు ఆనాటి ప్రభుత్వానికి ఎదురునిలిచారు. పుల్లరి వ్యతిరేకోద్యమంలో పల్నాటిలోని మించాలపాటి వాస్తవ్యుడైన కన్నెగంటి హనుమంతు అసువులుబాసి అమరుడయ్యాడు. ఈనాడు చలనచిత్ర నిర్మాతలు పల్నాటిపులి, పల్నాటి సింహం, పల్నాటి బ్రహ్మన్న మొదలైన పేర్లతోచిత్రాలు నిర్మించడం పల్నాటి పౌరుషాన్ని ఆధారంగా జేసికొనే.

పల్నాడు గతంలో కవిసార్వభౌముడైన శ్రీనాథునిచేత

రసికుడు పోవడు పల్నా
డెస గంగా రంభయైన యేకులె వడుకున్
వసుధేసుడైన దున్నును
కుసుమాస్త్రుండైన జొన్నకూడే కుడుచున్.

అని ఈసడింపడినా నేడు మాత్రం సాగర్ జలాలతో సస్యశ్యామలమై సిరిసంపదలతో తులతూగుతుంది. వరి ప్రధానమైన పంటకాగా, ప్రత్తి, పసుపు, మిరపమొదలైన పంటలు ఈ ప్రాంతీయులు పండిస్తున్నారు. ఈ విధంగా పల్నాడు నాగార్జునసాగర్ వలన వ్యవసాయ రంగంలోను ముందంజవేసింది.

రాష్ట్రప్రభుత్వం కృష్ణానది మీద వాడపల్లివద్ద తలపెట్టిన రోడ్డువంతెన, త్వరలో పూర్తిగా నున్న నడికూడి-బీబీనగేర్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం వలన ఇక్కడ నుండి మద్రాసు - హైదరాబాదు నగరాలకు సరాసరి రవాణా మార్గం ఏర్పడి పల్నాడు పారిశ్రామికంగాఇంకా అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయి.

కవితా రంగంలోను పల్నాడు ఎందరో కవులకు పుట్టినిల్లయి తన ప్రత్యేకతని నిలుపుకుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసవత్ప్రబంధరాడ్రచనాధురీణుడౌ
భట్టుమూర్తినిగన్న ప్రౌఢురాలు
కవిచక్రవర్తి పింగళి సూరనామాత్య
గడుపారగన్న బంగారుతల్లి
తరచి ఛందశ్శాస్త్రసరణిదెల్పిన యప్ప
కవిచంద్రు మునిగన్న గణ్యహృదయ
విశ్వవిశ్వ జ్ఞానేశ్వరో పాధ్యాయు
బ్రసవించినట్టి శుంభత్కలాఢ్య

బ్రహ్మమూర్తులు పెందోటపట్టణాధి
పతుల శిల్పులగన్న తపః ప్రభావ
సకల విద్యాసమేత, యశః ప్రపూత
దిగ్విజయజాత, పల్నాటి దేశమాత. [1]

పల్నాటి సోదరకవుల ఈ పద్యంవలన వసుచరిత్ర రచించి ప్రబంధలోకాన ఇంతకంటె గొప్ప ప్రబంధాన్ని వ్రాయడానికి అవకాశంలేదని చూపిన రామరాజ భూషణుడు, తెలుగులో మొట్టమొదటిగా వినూత్న కథాకావ్యంరచించినపింగళిసూరన, తెలుగువారికి తెలుగులో మొట్టమొదటి లక్షణగ్రంథాన్ని రచించి యిచ్చిన అప్పకవి, ఏలేశ్వరోపాధ్యాయుడు మొదలైన కవులేగాక శిల్పులనుగూడ కన్నతల్లి పల్నాడని మనకు తెలుస్తుంది.

వీరేగాక వీరికి పూర్వము 1241 ప్రాంతంవాడైన యథావాక్కుల అన్నమయ్య పల్నాటిలోని సత్రశాల వాడుగా పేర్కొనబడింది. [2] ఇతడు సర్వేశ్వర శతకాన్ని రచించాడు.

ఇంతెందుకు చిన్నచిన్న రాళ్ళు చిల్లరదేవుళ్ళు-అని పల్నాటిని ఈసడించిన శ్రీనాథుడుకూడా పల్నాడు పర్యటన చేయకపోతే, అతని కవితాకన్యక మృదుమధుర ద్విపదకవితారాగాన్ని ఆలపించి వుండకపోవచ్చు.

1) నవభారతం, కన్నెగంటి వీరభద్రాచార్యులు, పు - 4
2) పల్నాటి చరిత్ర పు - 29. రావిపాటి లక్ష్మీనారాయణ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహితీరంగంలో అత్యంత ప్రాశస్త్యం, ప్రాముఖ్యం సంతరించుకొన్న నవల "మాలపల్లి". దీని రచయిత శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, పల్నాటి ప్రజలను సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనేటట్లు రెచ్చగొట్టారనే ఉద్దేశ్యంతో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులును 1921 జులై 22వ తేదీన మాచర్లలో అరెస్టుచేయించి జైలుకు పంపింది అప్పటి బ్రిటీష్‌ప్రభుత్వం. అతడు తన సంవత్సర జైలు జీవిత కాలంలోనే "మాలపల్లి" నవల రూపొందించాడు. [1] ఆవిధంగా ఈ ఉత్తమ నవల వెలువడటానికి కూడా పల్నాడు కారణభూతమైంది,

వీరేకాదు సారంగధర త్ర్యర్థి కావ్యాన్నీ, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన హరిశ్చంద్ర ప్రబంధాన్నీ రచించిన పోకూరి కాశీపతి; మట్టుపల్లి నరసింహశతకం రచించిన నరిగొండ రామచంద్రరాజు; మాఘపురాణం, రామరాఘవశతకం రచించిన ముటుకూరి వాసన్యుడు వేదాంతం శేషాచారి; యల్లమంద కోటేశ్వరశతకం రచించిన నాగులవరం నివాసి కూరపాటి కోటమరాజు మొదలగువారు పల్నాటి వారే,[2]

ఇలాంటి పల్నాటిలోనే జన్మ పల్నాటనే భక్తకవి చిరుమామిళ్ళ సుబ్బదాసు జన్మించాడు.

---

1) "మాలపల్లి నవలపై పరిశీలనాత్మక విశ్లేషణలు, ఎర్రబోతు గోపాలకృష్ణారెడ్డి (బెంగళూరు) పు – 50.

2) పల్నాటి చరిత్రలో ఆణిముత్యాలు, – శ్రీ రావిపాటి లక్ష్మీనారాయణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు పుట్టు పూర్వోత్తరాలు

అధునిక పండితులకు కవుల రచనలేకాక వారిచరిత్ర తెలిసికోవాలనే కుతూహలం పెరిగింది. కొందరి కవుల చరిత్రలు మనకు లభించాయి. కొందరి కవుల చరిత్రనుగురించి భిన్నాభిప్రాయాలు వున్నాయి. అందుకు కారణం కొందరు కవులు తమరచనల్లో తమ స్వవిషయాలు ప్రస్తావించకపోవటం, ప్రస్తావించినా అవి నష్టపోవటం లేక ప్రస్తావించినవి అస్పష్టంగా వుండటం.

సుబ్బదాసు కూడా స్వవిషయాలు తన రచనల్లో చెప్పుకోలేదు, తనపేరు, తనగురుపుపేరు, తన ఆరాధ్యదైవంపేరు, మినహా యింకేమి చెప్పలేదు. కేవలం శతాబ్దికిత్రితం జీవించివున్న వ్యక్తి కావటంచేత వీరి వారసులు పెక్కురు ఉన్నందు వలన సుబ్బదాసు పుట్టుపూర్వోత్తరాలు తెలిసికోవటంలో యిబ్బందులు ఎదురు కాలేదు. దీనికితోడు సుబ్బదాసు మనుమని కుమారులైన చిరుమామిళ్ళ వెంకటప్పయ్య, మల్లయ్యలు 1960 ప్రాంతంలో పల్నాటి సోదరకవుల్లో ఒకరైన కన్నెగంటి వీరభద్రాచార్యులచేత సుబ్బదాసు జీవితచరిత్రను చంపూ పద్ధతిలో వ్రాయించారు. అందువలన సుబ్బదాసు పుట్టుపూర్వోత్తరాలను తెలిసికోవటానికి కన్నెగంటి వీరభద్రాచార్యులు వ్రాసిన సుబ్బదాసు చరిత్ర, సుబ్బదాసు రచనలు, సుబ్బదాసు మనుమని కుమారుడైన మల్లయ్యగారు చెప్పిన విషయాలు ఆధార మయినాయి. అందులో భిన్నత్వంలేదు. వీటిని ఆధారంజేసికొని వంశవృక్షం యివ్వటం జరిగింది.

([illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంశవృక్షం :

చిరుమామిళ్ళ శేషయ్య
చంద్రమ్మ

నరసయ్య	వెంకయ్య	కృష్ణయ్య
తిరుమలమ్మ	భార్యతెలియదు	భార్యతెలియదు

సుబ్బయ్య (సుబ్బదాసు)
వేణమ్మ

నరసయ్య	రామకృష్ణయ్య
అంబమాంబ	ఆదెమ్మ

రామయ్య (కవి)	గోపయ్య	హనుమయ్య
మహాలక్ష్మమ్మ	కామాక్షమ్మ	భార్యతెలియదు

సుబ్బయ్య	వెంకటప్పయ్య	మల్లయ్య	రామయ్య	లక్ష్మయ్య
సుబ్బమాంబ	రాఘవమ్మ	లక్ష్మమ్మ		

సుబ్బదాసుకు నలుగురు మనుమరాళ్లుకూడవున్నట్లు తెలుస్తుంది. వారు

1) రామమ్మ (భర్త గంట కృష్ణయ్య, చింతపల్లి)

2) లక్ష్మమ్మ (భర్త కొంగర రామయ్య, పేటసన్నిగండ్ల)

3) వెంకమ్మ (భర్త మందలపు వెంకయ్య, అడిగొప్పుల)

4) చంద్రమ్మ (భర్త మందలపు రామయ్య, బోదెలవీడు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు చిరుమామిళ్ళ శేషయ్య, చంద్రమ్మల మనుమడు, నరసయ్య తిరుమలమ్మలకు కుమారుడు.

సుబ్బదాసు పెదకమ్మ కులములో జన్మించాడు. గోత్రము పమిడికాలకుల గోత్రం.

పమిడికాలకుల సద్గోత్ర పావనుండు
కల్ల కపటమునెరుగని కర్షకుండు
జాలిగలతండ్రి వేణుగోపాలమూర్తి
పాద భక్తవరేణ్య దాస్యాబుతయుడు. [1]

సుబ్బదాసు వంశము చిరుమామిళ్ళ వంశము. వంశం విషయంమాత్రం తన పేరుతో కలిపి.

............గృహనామము

చిరుమామిళ్ళవారు దుగ్గి శ్రీ గోపాలా। శ్రీ గోపాల 100 ప.

..........సిరిమామిళాన్వయ శరధి చంద్రుడ గోపాల 100 ప.

వర సిరిమామిళ వంశోద్భవుండ అంబరీషోపాఖ్యానము పు. 138

ఇట్లా తన రచనలన్నిటిలో "సిరిమామిళ" అని కొన్నిచోట్ల "చిరుమామిళ" అని కొన్నిచోట్ల తనవంశ నామాన్ని తెలియజేశాడు. కాని నేడు వారి వంశీకు లందరు తమ గృహనామాన్ని చిరుమామిళ్ళ అని వ్రాస్తున్నారు.

శిథిలమై నామమాత్రావశిష్ఠమైన
ధర్మ వరమునునిల్పు పితామహుండు
గడ్డనెత్తెడి సుముహూర్తకాలమందు
నాయన జనించె మేనమామయింట [2]

1-2) సుబ్బదాసు చరిత్ర - కన్నెగంటి వీరభద్రాచార్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై పద్యాన్నిబట్టి సుబ్బదాసు తన తాత శిధిలమైన ధర్మవరాన్ని పునరుద్ధరించే సమయంలో తనమేనమామయింట జన్మించాడు. సుబ్బదాసు తల్లి ఓబులేశునిపల్లె వాస్తవ్యులైన బొల్లినేడి కబ్బయ్య కుమార్తె.

జననకాలం !

సుబ్బదాసు తన రచనల్లో ఎక్కడా తన జననకాలాన్ని గురించి చెప్పుకోలేదు. పూర్వం నుండి అనూచానంగా అందరూ అనుకొనేది ధర్మవరాన్ని వారితాత పునరుద్ధరించేటప్పుడు జన్మించాడని, అయితే ఆ పునరుద్ధరణ ఏసంవత్సరంలో జరిగిందో తెలిసికోటానికి ఆధారాలు లేవు.

సుబ్బదాసు మరణాన్ని తెలియజేసే సీసమాలిక ఆధారంగా సుబ్బదాసు జననకాలాన్ని తెలిసికోవచ్చు ఈ సీసమాలికప్రకారం సుబ్బదాసు వృషనామ సంవత్సరం, పుష్య బహుళ అష్టమినాడు ధర్మవరంలో పరమపదించాడు. [1]

దీనికి సరియైన ఆంగ్లసంవత్సరం క్రీ. శ. 1882 జనవరి 12వ తారీఖు [2]

సీసమాలిక ప్రకారం సంక్రాంతి భోగినాడు అంటే ఉత్తరాయణపుణ్యకాల ఆరంభదినాన సుబ్బదాసు మరణించినట్లు వంశజులందరు చెప్తున్నారు.

---

1) ఈ సీసమాలిక సుబ్బదాసు మనుమడైన రామయ్య చెప్పినట్లు సుబ్బదాసు చరిత్రలో చెప్పబడింది. సీసమాలికకు చూ. అనుబంధం 1 ఈ రామయ్య రుక్మాంగద చరిత్రను యక్షగానంగా వ్రాసి ప్రదర్శించినట్లు తెలుస్తుంది.

2) 100 Years Indian Calender Containing Christian Saka. Bengali, Mulki Mugue - and other Eras with corresponding dates from 1845 to 1944 A. D.Jagjeevan Ganeshji Jethe Limbadi, Lhathawar, 1912

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు నిండు 80 సంవత్సరాలు జీవించాడని వారి వంశీయులు చెప్తున్నారు. దీన్ని ఆధారంగా జేసికొని సుబ్బదాసు జననకాలం 1802గా వారు నిర్ణయించుకొని సుబ్బదాసు గ్రంథాలలోని పీఠికల్లో ఒకటి రెండుచోట్ల పేర్కొన్నారు.

సుబ్బదాసు-పేరు :

సుబ్బదాసుకు తల్లిదండ్రులు పెట్టినపేరు సుబ్బయ్య అయితే తనరచనలలో కొన్నిచోట్ల సుబ్బయ్యఅని, సుబ్బయాఖ్య అని. సుబ్బదాసు అని, సుబ్రహ్మణ్య దాసు అని సుబ్రహ్మణ్యకవి అని ఇట్లా పలురకాలుగా చెప్పుకొన్నాడు.

అడియనికి అడియడను
సుబ్రహ్మణ్యదాసుని నేలవే హరి॥

సు. చ. — వామనావతార కథా ప్రారంభం-చూర్ణిక

"సొగసుగా చిరుమామిళ్ళ సుబ్బయాఖ్యదాస
హృన్మందిరమున వసించియుండు

శ్రీకృష్ణ లీలామృతం పు-82

ధర సిరిమామిళ కులసా
గర హిమకరుడన్ రమేశుకథాసాగర సం
చరుడన్ హరి కింక రకిం
కరుడన్ నేను సుబ్బదాసకవితా హ్వయుడన్.

— ప్రహ్లాద చరిత్ర

నిర్మలభక్తిచేత కరుణింపు మీవటంచును సుబ్బదాసు నే
మర్మములేక దుర్గిపురి మాధవుజేరి భజింపు చిత్తమా

చిత్త 110 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈవిధంగా పలు రకాలుగా సుబ్బదాసు పేర్లు అతని రచనల్లో మనకు కనిపిస్తున్నాయి. పల్నాటి సోదర కవులలో ఒకడైన శ్రీ కన్నెకంటి వీరభద్రాచార్యులు "సుబ్బదాసు చరిత్ర" పేరున ఈ కవిచరిత్ర వ్రాసి వున్నందువలన, విశిష్టాద్వైతుడు కనుక "దాసు" శబ్దము అతనికి యిష్టమైన శబ్దమయి వుంటుందనే అభిప్రాయంతో సుబ్బదాసు అనేపేరునే ఈసిద్ధాంత వ్యాసంలో ఉపయోగించటం జరిగింది.

సుబ్బదాసు-గురువు :

కావ్యకర్తలు తమ కావ్యాల్లో జీవితానికి ఆదర్శప్రాయులై యుండి, తమకు విద్యావిషయకంగా గాని, ఆధ్యాత్మిక విషయకంగాగానితమకుగొప్పతనాన్నిచేకూర్చిన గురువులను పవిత్రులుగాభావించి వారి విషయాన్ని కావ్యావతారికల్లో పొందుపరిచి వారియెడల గౌరవభావాన్ని కనబరిచారు.

ఈ కావ్యకర్తల మార్గాన్నే అనుసరించి సుబ్బదాసు తన గురువైన అద్దంకి తిరుమల తాతాచార్య దేశికులను తన రచనల్లో పేర్కొన్నారు.

ఆర్యున్ పాపతిమిరగణ
సూర్యున్ లోకప్రసిద్ధు సుజ్ఞానుని స
త్కార్యున్ తిరుమలతాతా
చార్యున్ స్తుతింతునెపుడు సద్గురువర్యున్॥

అని తన యక్షగానమైన శ్రీకృష్ణ లీలామృతములో గురుస్తుతి చేశాడు. అట్లాగే.

పూత శ్రీశైలకుల సం
జాతుండౌ జ్ఞానతత్త్వ సంపన్నుని యా
శీతకరుడైన సద్గురు
తాతాచార్యున్ భజింతు తాత్పర్యమతిన్॥

వేదాంతసార ప్రబోధిని పు - 31

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశైల వంశాబ్ధి శీతకరుడు తాత
దేశికామణిచేత దెలువబడిన
తిరుమంత్రి యుగమంత్రి చరమసుశ్లోకాను
సంధానుడ తవదాస్య ధార్మికుడను

.... గోపాల 108 వ.

పైన తన గురువును గూర్చి యిచ్చిన వివరణ వలన సుబ్బదాసుగురువు శ్రీశైల వంశస్థుడని, తిరుమంత్రాన్ని సుబ్బదాసుకు బోధించాడని, విశిష్టాద్వైత తత్వజ్ఞాన సంపన్నుడైన అతని పేరు తిరుమల తాతాచార్యులని మనకు తెలుస్తుంది.

విశిష్టాద్వైత మత స్థాపకుడైన రామానుజాచార్యులు తన మామ "తిరుమల నంబి" వద్ద మంత్రోపదేశం పొందినట్లు తెలుస్తుంది. ఈ తిరుమలనంబి పదాన్ని సంస్కృతీకరిస్తే శ్రీశైల పూర్ణులు అవుతుంది. ఈ తిరుమల నంబి వద్ద మంత్రోపదేశం పొంది పరంపరగా మంత్రోపదేశం పొందేవారందరు శ్రీశైల వంశస్థులుగా పేర్కొనబడ్డారు. ఇది వారియొక్క అధ్యాత్మిక వంశము. ఈ శ్రీశైల వంశములో "మన వాళ్ళయ్య" ప్రసిద్ధుడైనవాడు. సుబ్బదాసు గురువైన అద్దంకి తిరుమల తాతాచార్య దేశికులు కూడా ఈ గురు పరంపరలోని వాడే కనుక అతడు శ్రీశైల వంశస్థుడయ్యాడు. ఇక అద్దంకి అనేది అతని జనన వంశము. అద్దంకి సమీపం లోని తక్కెళ్ళపాడులో అద్దంకి తాతాచార్యుల వంశీకులు కొందరు వున్నారు.

సుబ్బదాసు తన విద్యా గురువుని గూర్చి ఎక్కడా ప్రస్తావించలేదు. బహుశా ఇతడు సుబ్బదాసుకు విద్యా గురువు కూడా అయివుండవచ్చు. లేదా సుబ్బదాసు స్వయం కృషితో విద్యాభ్యాసం చేసి బహు పురాణాలు చదివి అభ్యాసముచేత ఉత్తమ కవితల్లి ఉండాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కాసుల పురుషోత్తమ కవి గురువు కూడా అద్దంకి తిరుమల తాతాచార్యులుగా తెలుస్తుంది. పురుషోత్తమ కవి, సుబ్బదాసు సమకాలికులు - అందుచేత సుబ్బదాసు గురువయిన అద్దంకి తిరుమల తాతాచార్యులే కాసుల పురుషోత్తమకవికి కూడా గురువై ఉండవచ్చు.

సుబ్బదాసు - వివాహం :

సుబ్బదాసు తన రచనల్లో తన వివాహ ప్రసక్తి ఎక్కడా తేలేదు. అట్లాగే భార్య "వేణమ్మ" పేరు కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. వేణమ్మ ఓబులేశునిపల్లి వాస్తవ్యుడైన బొల్లినేడి కబ్బయ్య కుమార్తె. కబ్బయ్య సుబ్బదాసు మేనమామ.

సుబ్బదాసు అద్దంకి తిరుమల తాతాచార్య దేశికులచేత చక్రాంకితాలు పొంది ప్రియశిష్యుడై వేదాంత తాత్విక విద్యలు నేర్చికూడా గృహస్త ధర్మాన్ని పరిత్యజించక రాజయోగమార్గంలో జీవితం సాగించాడు.

సుబ్బదాసు మేనత్త కుమార్తె లక్ష్మమ్మ. ఈమె దుగ్గి వాస్తవ్యుడైన ముసలప్ప నాయకుని కుమార్తె. అయితే సుబ్బదాసు పెద్ద ఆస్తిపరుడు కాకపోవడంచేత, లక్ష్మమ్మను లింగాలపేట వాస్తవ్యుడైన చిరుమామిళ్ళ వెంకయ్యకిచ్చి వివాహం చేయటం జరిగిందని అందుచేత సుబ్బదాసు మేనత్త కుమార్తెకు బదులు మేనమామ కుమార్తెను వివాహం చేసుకున్నాడని సుబ్బదాసు వంశీకులైన చిరుమామిళ్ళ మల్లయ్యగారి వలన తెలుస్తుంది. 1

---

1) లక్ష్మమ్మ అత్త, ఆడపడచుల కుట్ర వలన భర్తచేతనే చంపబడింది. అనంతరం ధర్మవరంలో పేరంటాలుగా వెలసింది. అపుడు ప్రతి సంవత్సరం లక్ష్మమ్మ తిరునాళ్ల చేసేవారు. వేలాదిమంది భక్తులు ఆ ఉత్సవాల్లో పాల్గొనేవారు. సుబ్బదాసు ఈ లక్ష్మమ్మ తిరునాళ్ళలో వచ్చిన కానుకలతోటి ఆంజనేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తన ఆంజనేయ ప్రతిష్ఠోత్సవ మాలికలో సుబ్బదాసు వివరించారు ఈ లక్ష్మమ్మ జీవిత కథని ఆధారంగా చేసికొని 40 సంవత్సరాల క్రితం త్రిపురనేని గోపీచంద్ మీర్జాపురం జమిందారులు పోటీపడి లక్ష్మమ్మ కథ అని ఒకరు శ్రీ లక్ష్మమ్మ కథ అని ఒకరు చలనచిత్రాలు నిర్మించి ఆంధ్ర దేశములో సంచలనం సృష్టించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు భార్యయైన వేణమ్మ సుబ్బదాసు కన్నా సుమారు 20 సంవత్సరాలు ముందు చనిపోయినట్లు వారి వంశీకుల వలన తెలుస్తుంది. వీరికి నరసయ్య రామకృష్ణయ్య అని ఇరువురు కుమారులు కలిగారు. కుమార్తెలు లేరు.

సుబ్బదాసు – శిష్యులు :

తనకు శిష్యులుగాని, అనుచరులుగాని ఉన్నట్లు సుబ్బదాసు ఎక్కడా చెప్పుకోలేదు. అడిగొప్పల నివాసి అయిన చిలకల వెంగళరెడ్డి సుబ్బదాసుని శిష్యుడని వారి వంశీకుల వలన తెలుస్తుంది.

సుబ్బదాసు మరణానంతరం సుబ్బదాసు సమాధి నిర్మించేటప్పుడు ఒక చిలుక తాపీవారికి అడ్డువచ్చేదట. అది సుబ్బదాసుకన్నా ముందు మరణించిన వెంగళరెడ్డి ఆత్మ అని అది గురువుని అంటిపెట్టుకొనే ఉంటుందని భావించి సుబ్బదాసు సమాధి మీద ఒక చిలుక బొమ్మను చెక్కారు. అప్పటి నుండి సుబ్బదాసు సమాధిని దర్శించి సుబ్బదాసుని స్మరించేవాళ్ళు, అతని శిష్యుడు వెంగళరెడ్డిని కూడా స్మరిస్తూ ఉంటారట. ఇది గురుశిష్య బంధానికి రూపకల్పన.

ఇవి స్థూలంగా సుబ్బదాసు పుట్టు పూర్వోత్తరాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్గి - ధర్మవరం - ఓబులేశునిపల్లె విశేషాలు

మాచర్ల–కారంపూడి రహదారిలో మాచర్ల నుండి 12 వ కిలోమీటరువద్ద దుర్గి గ్రామం ఉంది. 14 వ కిలోమీటరు వద్ద ఓటులేశునిపల్లి ఉంది. ఓబులేశుని పల్లెకు వాయువ్యదిశగా రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో ధర్మవరం ఉంది

ఈ మూడు గ్రామాలమధ్య ఒక వంద ఎకరాల విస్తీర్ణంగల చెరువుంది. ధర్మవరం నుండి అ చెరువు కుడి గట్టున వెళితే రెండుకిలోమీటర్లు దూరంలో దుర్గి ఉంది. ఎడమగట్టున వెళితే అంతే దూరంలో ఓబులేశునిపల్లె వస్తుంది. ఈ విధంగా ఈ మూడు గ్రామాలు ఒక సమబాహు త్రిభుజంలాగా ఉన్నాయి.

సుబ్బదాసు స్వగ్రామం ధర్వవరం, అరాధ్యదైవం దుర్గిలోని వేణు గోపాలుడు, అత్తగారి ఊరు ఓబులేశునిపల్లె. కనుక సుబ్బదాసుకి ఈ మూడు గ్రామాలతోను పరిచయముంది. అందుచేత ఈ మూడు గ్రామాలను గురించి ఇక్కడ వివరించటం జరిగింది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మవరం:

CC6804

पुस्तकालय गुरुकुल कांगड़ी विश्वविद्यालय

ఇది సుబ్బదాసు స్వగ్రామం. దీన్ని చింతలగుంట ధర్మారాయుడు స్థాపించినట్లు ఐతిహ్యం. దీనికి ఆధారంగా ధర్మవరం గ్రామంలో నైఋతి దిశలో ఉన్న బావి వద్ద పూర్వం ఒక శాసనం ఉండేదని దానిమీద చింతలగుంట ధర్మారాయుడు ధర్మవరాన్ని స్థాపించినట్లు చెప్పబడిందని ఆవూరి వారంటున్నారు.

చింతలగుంట ధర్మారాయుడు ధర్మవరాన్ని స్థాపించిన తరువాత కొంత కాలానికి అది శిథిలమైందని, శిథిలమైన ఈ గ్రామాన్ని దేవినేని దేవయ్య పునరుద్ధరించాడని ఆ ఊరిలోని వృద్ధుల వలన తెలుస్తుంది. ప్రస్తుతం ఆ ఊరికి సమీపాన దేవినేని దేవయ్య కుంట అని 10 ఎకరాల పై వైశాల్యంగల కుంట ఉంది. దేవినేని దేవయ్య ఈ గ్రామాన్ని పునరుద్ధరించిన తరువాత కలరా, మశూచి మొదలైన వ్యాధులు వ్యాపించటం జరిగిందని దానితో ఈ గ్రామం మరలా శిథిలమైందని, శిథిలమైన ఈ గ్రామాన్ని సుబ్బదాసు తాతయైన చిరుమామిళ్ళ శేషయ్య పునరుద్ధరించాడని సుబ్బదాసు వంశీకులలో ఒకరైన మల్లయ్యగారి వలన తెలుస్తుంది.

ఒకసారి శిథిలమైనచోట మరల గ్రామం నిర్మించరు. అలాంటిది, శిథిలమైన చోటనే ఈ గ్రామాన్ని రెండుసార్లు పునరుద్ధరించడం ఎట్లా జరిగిందని ప్రజలనడుగగా పునరుద్ధరణ విషయం నిజమని మా పూర్వుల నుండి పరంపరగా ఈ విషయాన్ని వింటూనే ఉంటున్నామని వారు అంటున్నారు. ఈ గ్రామంలో దారివేముల, ఆలవాల అనే మరి రెండు గ్రామాలు కూడా ఉన్నాయి ఈ మూటిని ధర్మవరం అనే పేరుతోనే పిలుస్తున్నా, దారివేముల అనే గ్రామం రెవిన్యూ గ్రామం.

ఈ గ్రామంలో 4000 జనాభా ఉన్నారు. 110 కమ్మ కుటుంబాలు, 110 తెలగ కుటుంబాలు, 50 రెడ్డి కుటుంబాలు కాక 60 ఇతర కుటుంబాలవారు ఉన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కులతత్వం ఎరుగని గ్రామం ఇది. అన్ని కులాలవారు కలసిమెలసి జీవిస్తారు. అందరికీ ఆరాధ్య దైవం సుబ్బదాసు. ధర్మవరంలో ఉన్న కమ్మవారిలో చిరుమామిళ్ళ, దిగుమర్తి, ఉన్నం, వాసిరెడ్డి, ఉమ్మనేని, గాడిపర్తి మొదలైన ఇంటిపేర్లు గల వారున్నారు. ఈ గ్రామంలో ప్రాచీనమైన రామాలయం, సుబ్బదాసుచే ప్రతిష్ఠింపబడిన ఆంజనేయుని ఆలయం ఉంది. ఇదిగాక పేరంటాలు లక్ష్మమ్మ గుడి కూడా వుంది. ఈ ఆంజనేయుని మీద భక్తితోనే సుబ్బదాసు శ్రీ ఆంజనేయ ప్రతిష్ఠోత్సవమాలిక 100 పంక్తులు రచించారు.

ఈ ధర్మవరం గ్రామం, గుంటూరుజిల్లా ఏర్పడక పూర్వం కృష్ణామండలం క్రిందనే వుండేది. అప్పుడు ధర్మవరం తుమ్మకోట తాలూకాకు చెంది ఉంది. తుమ్మకోట మాచర్ల సమీపంలోని ఒక పెద్ద గ్రామం. గుంటూరు జిల్లా ఏర్పడిన తరువాత ధర్మవరం గురజాల తాలూకా క్రిందికి వచ్చింది. మాచర్ల తాలూకా ఏర్పడిన తరువాత అది మాచర్ల తాలూకాలోని ఒక గ్రామ మయింది. ప్రస్తుతము తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మాండలిక వ్యవస్థ ప్రకారం ధర్మవరం "దుర్గి" మండలంలోని గ్రామ మయింది.

దుర్గి

"గుంటూరు మండలమున పల్నాటి సీమలో మాచర్లకు ఆగ్నేయముగా 8 మైళ్ళ దూరంలో దుర్గి అను గ్రామము కలదు. ఈ యూర శ్రీదుర్గాదేవి నెలకొని యుండుటచే దీనికీనామము కలిగినదని చెప్పవచ్చును" అని దేవి నరసింహారావు దుర్గి దేవాలయములు అను వ్యాసములో తెలియజేశారు. [1] ప్రస్తుతం ఈ దేవాలయం శిథిలావస్థలో ఉంది. దీనిని బట్టి ఆ గ్రామానికి దుర్గి అనే పేరు వచ్చినట్లు దుర్గి లోని శిల్పియైన దార్ల భిక్షాచార్యుల వలనను తెలిసింది.

1. గుంటూరు మండల సర్వస్వము (సం) దరువూరి వీరయ్య పు-289

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్గిలో ప్రముఖమైన దేవాలయాలు మరి రెండు వున్నాయి. అందులో ఒకటి పంకేశ్వరాలయం. ఇది కాకతీయ రాజులు నిర్మించినది. గణపతి దేవుని కాలంలో అశ్వదళాధిపతిగా నున్న కాయస్థ వంశజుడైన గండ పెండార గంగయ్య సాహిణి దీనికి "ఎయ్యూర" గ్రామాన్ని దానం చేసినట్లు తెలుస్తుంది. [1]

ఇక్కడున్న మరొక ప్రముఖ ఆలయం శ్రీ వేణుగోపాల ఆలయం. ఈ వేణుగోపాలుడే సుబ్బదాసు ఆరాధ్య దైవం. ఇది క్రీ. శ. 1269 లో రుద్రమదేవి కాలంలో నిర్మించినట్లు, రెండవ ప్రతాపరుద్రుని కాలంలో క్రీ, శ. 1297 లో కొన్ని భూములు ఈ ఆలయానికి దానం యిచ్చినట్లు శాసనాలను బట్టి తెలుస్తుంది.

ఈ ఆలయంలోని శాసన విషయాన్ని శ్రీ కుందుర్తి ఈశ్వర దత్తుగారు తమ ప్రాచీనాంధ్ర భూగోళంలో ఈ విధంగా యిచ్చారు.

"బ్రహ్మకులోత్తముండును కాశ్యపగోత్రుండును, నందాపురి అగ్రహారపుర ముఖ్యుండును యైన సనదరం మల్లపరాజు కొడుకు కరణము నామయ పల్లెనాంటి లోని దుగ్య పట్టణమునందు గోపీనాధ దేవవరం ప్రతిష్ఠచేసి" - అని యిచ్చి ఈ ఆలయాన్ని రుద్రమదేవి కాలంలో నిర్మింపజేసినట్లు పేర్కొన్నారు. [2] ఈ కరణము నామయచేత ప్రతిష్ఠింపబడిన గోపీనాధ దేవర సుబ్బదాసుని వేణుగోపాలుడు. నేడీ ఆలయం గాలిగోపుర నిర్మాణం గలిగి దుర్గి గ్రామం మధ్యలో అలరారుతోంది.

దుర్గిని గురించి "సెన్సెస్ ఆఫ్ ఇండియా" 1961 వాల్యూమ్ 3 లో కూడా కొంత చెప్పబడినది. అందు దుర్గి అనేక పురాతన వస్తు విశేషాలను కలిగి యుందని ఇందులో 12, 13 శతాబ్దాలకు చెందిన ఆలయాలున్నాయని చోళ, చాళుక్య, కాకతీయ రాజుల కాలంలో ఇది గొప్ప పట్టణంగా వెలసిల్లిందని చెప్ప

---

1. కాకతీయ శాసన సాహిత్యం, సంకలనం, పుచ్ఛా వాసుదేవశాస్త్రి పుట - 52, 53

2. ప్రాచీనాంధ్ర చారిత్రిక భూగోళము, కుందూరి ఈశ్వరదత్తు, పుట — 202

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బడింది. అట్లాగే దుర్గ, మహాలక్ష్మమ్మ, వేణుగోపాలస్వామి, మల్లికార్జునస్వామి ఆలయాల్లో ఇక్కడివారు పూజ చేస్తుంటారని కూడా వివరించడం జరిగింది. ఈ గ్రామంలోని దుర్గ ఆలయం క్రీ. శ. 2 వ శతాబ్దానికి చెందినట్లు అక్కడి శాసనాల వలన తెలుస్తుందని ఈ ఆలయంలోని దుర్గ సింహవాహనారూఢ కాక వృషభ వాహనం మీద ఉందని చెప్పబడింది.

అయితే ప్రస్తుతం దుర్గాలయం శిథిలం కావటంతో దుర్గ సింహాన్ని అధిష్ఠించిందో లేక ఎద్దుమీద కూచుందో తెలుసుకోవటం కష్టంగా ఉంది. పై గ్రంథంలో మహాలక్ష్మమ్మ తిరునాళ్లు దుగ్గిలో జరుగుతున్నట్లు పేర్కొనబడటం పొరపాటు మహాలక్ష్మమ్మ ధర్మవరంలో వెలసింది. అక్కడే తిరునాళ్ళ జరుగుతుంది.

ప్రస్తుతం దుగ్గి మండల కేంద్రం. సుమారు 6000 జనాభా కలిగిన గ్రామం ప్రభుత్వంవారు ఇక్కడ ఏర్పాటు చేసిన శిల్పకళా శిక్షణా కేంద్రం వలన ప్రతి సంవత్సరము ఇక్కడి నుండి శిల్పులు తయారగుచున్నారు. ముఖ్యంగా దేవాలయాలకు కావలసిన శిల్పాలు ఇక్కడ ఎక్కువగా తయారుచేయబడుతున్నాయి. ఏడెనిమిది విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకు శిల్పకళ జీవనోపాధిని కల్పిస్తుంది.

ఓబులేశునిపల్లె :

సుబ్బదాసు తల్లి, భార్యల పుట్టిల్లు ఓబులేశునిపల్లె. ఇది 3000 జనాభా కలిగిన గ్రామం. ఇదీ దుర్గి మండలంలోని గ్రామమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు - మహిమలు

భక్తులకు, కవులకు జానపద వీరులకు అతిలోక శక్తులు అపాదించడం సర్వసాధారణం. లేనివాటిని ఆపాదించడం, ఉన్నవాటిని గోరంతలు కొండత లుగా చేయడం ఈ మహిమల విషయంలో గోచరిస్తుంది. సుబ్బదాసు మరణించి నేటికి నూరేళ్ళు దాటింది. కవిగా, భక్తుడుగా, తాత్త్వికుడుగా, బంధువుగా ఆయనను భావించిన లోకులు ఆయనచుట్టూ అనేక గాథలను అల్లినట్లు స్పష్ట పడుతుంది ఇందులో కొన్ని జరిగి వుండవచ్చు, కొన్ని కల్పించివుండవచ్చు. జరిగిన వాని విషయంలో కొన్ని అతిశయోక్తులు కూడా వుండవచ్చు. పల్నాటి సుబ్బదాసును గురించి ప్రచారంలో వున్న కొన్ని అంశాలు ఈ భాగంలో నిరూపించ బడ్డాయి.

సుబ్బదాసు దినచర్యల్లో ఒకటి నిత్యం వేకువన దుర్గి వెళ్ళి వేణుగోపాలుని సేవించిరావడం. అయితే ఒక రోజు వేకువన సుబ్బదాసు గుడికి వెళ్ళేసరికి గుడి తలుపులకు తాళం వేసి వుండడం జరిగింది. ఇది సుబ్బదాసంటే గిట్టని కొందరు చేసిన పని అయితే సుబ్బదాసు వేణుగోపాలుని స్మరించటంతో గుడి తలుపులు వాటంతటవే తెరుచుకొన్నాయట. అప్పటి నుండి ఆ దుండగులు సుబ్బదాసు జోలికి రాలేదట.

వ్యవసాయం వృత్తిగా జీవించే సుబ్బదాసు తమ తూర్పుచేలో సేద్యం చేస్తుండగా, కవితావేశం వెల్లుబికి, అరకను ఆపి. కవితల్లల్లడంలో మునిగిపోయాడు. పొద్దుగూకే వేళకాగా అరక దగ్గరకు వెళ్ళిచూడగా, ఒక నల్లని యువకుడు అరక దున్నుతూ కనిపించాడట. ఎవరు నీవని అడగ్గా అతడు "నేనొక పల్లెయందు నివ సించే గొల్ల పిల్లవాడ్ని, నిన్ను కాపాడేవాడ్ని, అప్పుడప్పుడు నీకు కనబడుతుం టాను నన్ను గుర్తుపట్టలేదా అని అదృశ్యుడు కాగా, అపుడు సుబ్బదాసు అతడిని తన ఆరాధ్య దైవం దుర్గి వేణుగోపాలునిగా గుర్తించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకరోజు సుబ్బదాసు తన దగ్గరకు వచ్చిన హరిదాసులకు కీర్తనలు వ్రాసి యిచ్చి వాటిని పాడి వినిపిస్తూ అకస్మాత్తుగా కళ్ళుమూసుకొని చేయెత్తి అగుమాగు మని అదిలించాడట. ఏంటని శిష్యులడగ్గా దుగ్గిలో వేణుగోపాలుని ఆలయం దగ్గర రెండు ఆంబోతులు పోడుచుకొంటున్నాయి. అందులో ఒకటి రెండో దానిని క్రింద పడేసి కుమ్ముతుంది, దాన్ని అదలించాను. అది అవతలికి పోయింది అని చెప్పాడు.[1] శిష్యులు ఈ విషయాన్ని దుగ్గి వెళ్ళి ఆరా తీయగా యదార్ధమని తెలిసిందట. సుబ్బదాసు వాక్కు అమోఘం అనటానికి నిదర్శనాలయిన కొన్ని సంఘటనలు గమనింపదగ్గవి.

ధర్మవరం గ్రామానికి తూర్పు దిశలో అడిగొప్పల గ్రామం వుంది. రెండు గ్రామాల పొలాలు కలసి వుంటాయి. అక్కడ దాసుగారికి ఒక చేనుంది. అడిగొప్పుల రైతు తన చేలో మేపుతున్నాడని తెలిసి, వినయంగా, ఆ పని చేయ వద్దని హెచ్చరించాడు సుబ్బదాసు.

కాని ఒకరోజు సుబ్బదాసు పొలం వచ్చి చూచే సరికి ప్రక్కచేను రైతు ఎద్దులు తన పంట చేలో మేస్తున్నాయి. ఇది చూచి దాసు నన్ను యిట్లా బాధ పెడుతున్నావు నిన్ను ఆ వేణుగోపాలుడు బాధ పెట్టడా అంటూ ఇంటికి వచ్చాడు. ఇది జరిగిన కొన్నాళ్ళకి ఆ రైతు కుటుంబం అష్ట కష్టాల పాలయింది.

ఇది మహిమ కాకపోయినా సుబ్బదాసు వాక్కు అమోఘం అనటానికి ఒక నిదర్శనం.

ఒక పర్యాయం సుబ్బదాసు దుగ్గి వెళ్ళి ఎండలో ధర్మవరం తిరిగి వస్తుండగా దారిలో ఒక వ్యక్తి ఎదురొచ్చి, తన కివ్వవలసిన పది రూపాయలు యివ్వమని నిలవేశాడు. ఆ సమయంలో అ దారిన వచ్చే వర్తకుడిది చూచి యింటికెళ్ళి పది

---

1. వేమన విషయంలో కూడా వేమన పోడుచుకొంటున్న రెండు అబోతులను నివారించటం కనబడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపాయలు తెచ్చి సుబ్బదాసు బాకీ తీర్చాడట. సుబ్బదాసు మెచ్చుకొని నాకు యిలాంటి సహాయం చేశావు, లక్ష్మి నిన్ను కనికరిస్తుంది అన్నాడు. ఈ దీవెన ఫలితంగా ఆ వ్యక్తి అనతికాలంలోనే ధనవంతుడైనట్లు చెప్పుకొంటారు.

సుబ్బదాసు పెద్దకోడలు అంబమాంబ పరమ భక్తురాలు, చిన్నకోడలు ఆదెమ్మ దానికి భిన్నం. ఒకరోజు దాసు పూజ చేస్తుండగా చిన్న కోడలు ఎడమ కాలితో పూజ పాత్రను తన్నిందట. దానికి సుబ్బదాసు హరి వస్తువులను తాకిన చరణమ్ములు నిలుచునా అన్నాడు. అనతి కాలంలోనే ఆమె పాదం గిలక వరకు ఊడిపోయిందట.

పోకల శేషాచలం ప్రభుత్వాధికారి. అధికార రీత్యా అతడు కారంపూడి వచ్చి సుబ్బదాసు గొప్పవాడని తెలిసికొని అతనిని ఒకసారి వచ్చి పోవలసిందిగా కబురెట్టాడట. ఆ సందర్భంగా సుబ్బదాసు వెళ్తూ కారంపూడి సమీపంలో చుట్ట కాల్చుకోటానికని నిప్పు అడిగాడట. దానికి ఆ యింటి యిల్లాలు బద్ధకించి పొయ్యి మండుతున్నా, పొయ్యి మంటచేయలేదని అబద్ధం చెప్పిందట. దానికి సుబ్బదాసు "మండకపోతుందా" అని వెళ్ళాడట. అతడవతలకు వెళ్ళాడో లేదో యిక్కడ ఈ యిల్లు తగలబడిందట.

దీని వలన సద్గుణరాశియైన సుబ్బదాసు కూడా ధూమపాన వ్యసనాన్ని వదలించుకోలేక పోయినట్లు తెలుస్తుంది. పరమభక్తుడైనా కోపాన్ని నిగ్రహించుకోలేకపోవడం మనకు కనబడుతుంది. అలాగే సాత్వికుడు, పరమభక్తుడు అయిన సుబ్బదాసు ఈ విధంగా శపించి వుంటాడా! సందేహించవలసిన విషయమే.

దుగ్గి జమిందారు కాంచనపల్లి నారాయణరావు. అన్నకొడుకు ఉద్యోగం ఊడితే బందరు వెళ్ళటానికి బయల్దేరాడు. వేణుగోపాలునికి నమస్కరిద్దామని ఆలయానికి పోగా సుబ్బదాసు కనిపించి "నీవు పోయే పని అవుతుంది. కాని వచ్చేటప్పుడు మన వల్లవాగు దగ్గర జాగ్రత్త" అన్నాడట. అన్నంతపని అయింది. పని పూర్తిచేసికొని తిరిగి వచ్చేటప్పుడు వల్లవాగు దగ్గర దొంగలు వెంటపడగా గుర్రాన్ని వేగంగా పరుగెత్తించి తప్పించుకొన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలాంటి మహిమలు సుబ్బదాసు విషయంలో మనకు గోచరిస్తున్నాయి.

సుబ్బదాసు మహిమలలో చోటుచేసుకున్నది అతని సేవాతత్పరత, 50 సంవత్సరాల క్రితం వరకు కలరా, మశూచి మొదలైనవి భయంకరమైన అంటు వ్యాధులు. ఈ వ్యాధులు సోకిన వాళ్ళలో నూటికి 50 శాతం పైగా చనిపోయేవారు. అందుచేత ప్రజలు భయపడుతుండేవారు. ఇలాంటి సమయాల్లో ప్రక్క గ్రామాలకు కూడా వెళ్ళి, వారిలో ధైర్యాన్ని కలిగించి, వ్యాధులు నెమ్మదించిన తరువాత తిరిగి వచ్చేవాడు సుబ్బదాసు.

సుబ్బదాసు రామదండు నొకదానిని ఏర్పాటుచేశాడు. కరువు కాటకాలు వచ్చినపుడు, అవి తొలగిపోవాలని శ్రీరాముని వీరు ప్రార్థిస్తారు. ప్రతి గ్రామంలోను కొంతమంది యువకులు, దండుగా ఏర్పడి, రాముని పటం, ఆంజనేయుని జండాతో రాత్రిపూట భజనచేసికొంటూ ఊరికి ఉత్తర దిక్కుగా వెళ్తారు. ఆ విధంగా ఆ పటాన్ని ప్రక్క గ్రామానికి చేర్చి వీరు తిరిగివస్తారు. ఒకవేళ ప్రొద్దుపోతే భోజనాలకు అక్కడే వుండి మరుసటి రోజు ప్రొద్దున వస్తారు. ఆ పటాన్ని ఆ గ్రామం వాళ్ల ఆ ప్రక్క గ్రామం చేరుస్తారు. ఈ విధంగా ఆ పటం భద్రాచలం చేరుస్తారు. ఈ విధంగా కరువు కాటకాల్ని పారద్రోలటానికి శ్రీరాముని ప్రార్థించే పద్ధతి ఆ రోజుల్లో వుంది.

ఒక పర్యాయం మబ్బదాసు అప్పటి కరువు పరిస్థితులు తొలగటానికి రామదండును ఏర్పరచి ప్రక్కగ్రామమైన "మాడుగల" సమీపానికి వెళ్ళారు. అపుడు మాడుగల ప్రజలు ఎదురొచ్చి సుబ్బదాసును "మాడుగల" రాకుండా నిరోధించారు. అపుడు రాత్రిపూట ఎటువెళ్ళాలో వీరు ఆలోచిస్తుండగా "మంచికల్లు" గ్రామస్తులు వచ్చి తమ గ్రామానికి ఆహ్వానించడం జరిగింది. అప్పుడు సుబ్బదాసు కుపితుడై మాడుగలను దూషించగా అది అనతికాలంలోనే దుర్భిక్షానికి నెలవైనట్లు చెప్తారు.

ఇలాంటి గాథలు పెక్కులు సుబ్బదాసుని గురించి పల్నాటి ప్రాంతంలో ప్రచారంలో వున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు మఠ విశేషాలు

ధర్మవరం గ్రామంలో సుబ్బదాసు మరణానంతరం నిర్మించిన సమాధిపైన ఈ మఠం నిర్మించారు. దీనిని అక్కడి ప్రజలు అయ్యగారి మఠం అని, స్వామి మఠం అని, సుబ్బదాసు మఠం అని పలువురు పలురకాలుగా పిలుస్తుంటారు.

మఠాలు సామాన్యంగా చనిపోయినవారి సమాధులచుట్టూ నిర్మించబడినవ్పటికి తెలుగునాట బ్రహ్మంగారి మఠం అతడు మరణించిన ప్రదేశంలోనే కాక ఎక్కువ పల్లెల్లో అతన్ని పూజించేవారు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

సుబ్బదాసు మఠం కూడా బ్రహ్మంగారి మఠం లాగా ఆంధ్రదేశంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేయక పోయినప్పటికి సుబ్బదాసు భక్తులు కొందరు వినుకొండ సమీపంలోని మర్రిపాలెం గ్రామంలో సుబ్బదాసు మఠాన్ని ఏర్పరచి సుబ్బదాసును పూజించటం జరుగుతుంది.

సుబ్బదాసు మఠం వినుకొండ ప్రాంతంలోని మర్రిపాలెంలో ఉన్నా ధర్మవరంలో నిర్మించబడినంత గొప్పగా అక్కడ నిర్మింపబడలేదు. ధర్మవరంలో జరిగేనంత వైభవంగా సుబ్బదాసు వర్థంతినాడు జరిగే అరాధనోత్సవాలు ఇక్కడ జరగవు.

ధర్మవరం గ్రామానికి తూర్పువైపున అనుకొనిఉన్న పొలంలో సుబ్బదాసుని మఠం నిర్మించారు. ఇది ఒక ఎకరం విస్తీర్ణంలో నిర్మింపబడింది. ప్రస్తుతం సుబ్బాదాసు మఠ నిర్వాహకులైన చిరుమామిళ్ళ మల్లయ్య గారు, సుబ్రహ్మణ్యంగారు కృషి చేసి పలువురి నుండి నిధులు సేకరించి మఠం యొక్క ప్రాంగణ ప్రవేశ ద్వారం మీద 5 లక్షల ఖర్చులో ఏడంతస్తులతో కూడిన గాలిగోపుర నిర్మాణాన్ని ఇటీవలనే పూర్తి చేశారు మనం ఈ గాలిగోపుర ముఖద్వారాన్ని దాటి లోపలికి ప్రవేశిస్తే ఎడమచేతి వైపు పెద్ద బావి 70 అడుగుల లోతుగలది కనిపిస్తుంది. మండు వేసవిలో కూడా ఈ బావి ధర్మవర వాసులకు నీటిని అందిస్తుంది. ప్రస్తుతం దీని సమీపాన గొట్టపు బావి ఒకటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏర్పాటు చేయబడింది. సుబ్బదాసు వంశీకుడైన చిరుమామిళ్ళ రామచంద్రయ్య 50 సంవత్సరాల క్రితం ఆ బావిని త్రవ్వించినట్లు మల్లయ్యగారి వలన తెలిసింది.

మఠ ప్రాంగణంలోనికి ప్రవేశించగానే ఎడమ వైపున బావి ఉంటే, కుడివైపున రెండు సమాధులతో కూడిన చిన్న మఠం ఉంది. ఈ మఠంలోని సమాధులు సుబ్బదాసు మనుమడైన చిరుమామిళ్ళ రామయ్య కుమారులైన సుబ్బయ్య, రామచంద్రయ్యలవని అక్కడి ఆధారాలనుబట్టి తెలుస్తుంది.

మఠ ప్రాంగణంలో మరికొంత ముందుకు సాగితే ఇరువైపులా పున్నాగ, జమ్మి తదితర వృక్షాలు ఉన్నాయి. ఇవి సుబ్బదాసు ఆరాధనోత్సవాల సమయంలో భక్తులకు నీడనిచ్చి సేద తీరుస్తాయి. ఇవి దాటి మరికొంత ముందుకు పోతే సుబ్బదాసు మఠం వస్తుంది. ఈ మఠానికి ప్రవేశ ద్వారం ఉత్తర ముఖంగా ఉంది. ప్రవేశ ద్వారముందు భాగాన ధ్వజస్తంబం ఉంది. పుట్టు వెంట్రుకలు, తలనీలాలు దీనిముందు తీయిస్తారు. మఠం లోపలి భాగంలో సుబ్బదాసు సమాధి ఉంది.సమాధి ముందు భాగంలో ఉత్తరాభిముఖంగా సుబ్బదాసు విగ్రహం ఉంది. ఈ విగ్రహ శిల మీద కుడి ప్రక్కన వేణుగోపాల స్వామిని, ఎడమ ప్రక్కన ఆంజనేయుని శిల్పాలను శిల్పులు మలచారు. సుబ్బదాసు వేణుగోపాలస్వామిని, ఆంజనేయుని పూజించేవాడు. అంజనేయునిమీదకన్నా వేణుగోపాలునిమీదే అతనికి భక్తి ప్రపత్తులు మిన్న. అందు చేతనే శిల్పులు కుడి ప్రకన వేణుగోపాలుని, ఎడమ ప్రక్కన అంజనేయుని ప్రాధాన్య వివక్షననుసరించి మలచారు.

సుబ్బదాసు విగ్రహానికి సమీపాన కుడి ప్రక్కగా సుబ్బదాసు ఉత్సవ విగ్రహం ఉంది. ఈ ఉత్సవ విగ్రహాన్ని ఆయన వర్ధంతి రోజున తీసి మఠం వెలుపలి భాగంలో ఉన్న రధం మీద ఉంచి ఊరేగిస్తారు.

ఈ విగ్రహాలకు కుడివైపున సుబ్బదాసు మనుమలైన చిరుమామిళ్ళ రామయ్య, గోపయ్యల సమాధులను నిర్మించారు. ఈ చిరుమామిళ్ళ రామయ్యయే "రుక్మాంగద" చరిత్రమును యక్షగానంగా రచించి ఆనాడు పల్లెలలో ప్రదర్శింపజేసినవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మఠంలోని స్తంభాల మీద మఠం చుట్టూ ఉన్న స్తంభాలమీద వేణుగోపాలుడు, అంజనేయుడు, విష్ణువు, శివుడు, బుద్ధుడు, లక్ష్మి, బ్రహ్మంగారు మొదలగు వారి విగ్రహాలు మలచబడ్డాయి. ఈ మఠాన్ని అనుకొని పశ్చిమ దిక్కున నాలుగడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పు, 25 అడగుల పొడవు కలిగిన విశాలమైన వేదిక ఉంది. వర్ధంతి రోజున జరిగే సాంస్కృతిక కార్యక్రమాలన్నీ ఈ వేదికనుండే జరుగుతాయి.

మొదట సుబ్బదాసు సమాధిమీద నాలుగు ప్రక్కలా నాలుగు స్తంభాలుంచి చిన్నమఠంలాగా నిర్మించడం జరిగిందని అదిశిథిలం కాగా 1952లో ప్రజలు కానుకల రూపంలో ఇచ్చిన డబ్బునకు కొంత చేర్చి తాము మఠాన్ని విశాలంగా నేడున్న పద్ధతిలో నిర్మించామని చిరుమామిళ్ళ మల్లయ్యగారు చెప్పారు. సుబ్బదాసు మనుమరాలైన లక్ష్మమ్మ పేటసన్నిగండ్ల [1] నివాసి. ఈమె కుమారులు ఇచ్చిన 3000 రూపాయలతో గర్భాలయం నిర్మించినట్లు తెలిపారు.

ఈ మఠాన్ని 1952వ సంవత్సరం అంటే ఖరనామ సంవత్సరం ఫాల్గుణ బహుళ ఏకాదశి రోజున రాతితో నిర్మించినట్లు ధ్వజస్తంబం ముందున్న శిలా ఫలకం వలన కూడా తెలుస్తుంది.

ఈ మఠాన్ని నిర్మించినవాడు మల్లెల గురవయ్య అని: విగ్రహాలు, ద్వార బంధాలు చెక్కిన శిల్పులు దుర్గి వాసులైన దార్ల వీరభద్రాచార్యులు, మల్లాచార్యులు అని, రథాన్ని తయారుచేసినవాడు పాన్నెకంటి నివాసియైన కసుకుర్తి గోవిందయ్య అని, భక్తులు విశ్రమించటానికి సత్రాన్ని నిర్మించినవాడు మోర్జంపాటి నివాసియైన శౌరయ్య అని శ్రీ కన్నెగంటి వీరభద్రాచార్యులు తన సుబ్బదాసు చరిత్రలో వివరించారు.

---

1. కారంచేడుకి దక్షిణంగా 5 కిలోమీటర్లు దూరంలో రహదారికి లోపలగా ఉంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు తిరునాళ్ళు

తిరునాళ్ళు అంటే సామాన్యంగా దేవతలకు – దేవుళ్ళకు జరిగే ఉత్సవాలను తిరునాళ్ళు అంటారు. ఇది సంవత్సరానికి ఒక పర్యాయం జరగటం పరిపాటి. సుబ్బదాసు దేవుడు కాకపోయినా పల్నాటి ప్రజలకు భక్తి ప్రబోధాన్ని చేసిన ఆరాధ్య దైవం. అందు చేతనే అతని వర్ధంతి రోజున జరిగే ఉత్సవాన్ని పల్నాటి ప్రజలు స్వామి తిరునాళ్ళు అని, అయ్య తిరునాళ్ళు అని, తాత తిరునాళ్ళు అని పలుపురు పలురకాలుగా పిలుస్తారు.

పల్నాడు తిరునాళ్ళకు ప్రసిద్ధి. మాచర్లలో చెన్నకేశవుని తిరునాళ్ళు కారంపూడిలో పల్నాటి వీరుల తిరునాళ్ళు అట్లాగే దేవళంపాడు, గురజాల మొదలైన ప్రాంతాలలో స్థానిక దేవరలకు, దేవుళ్ళకు తిరునాళ్ళు జరుగుతాయి.

పై గ్రామాల్లో జరిగే తిరునాళ్ళకు ధర్మవరం గ్రామంలో జరిగే తిరునాళ్ళకు వ్యత్యాసంవుంది. ధర్మవరంలోని తిరునాళ్ళలో మొదటిది సుబ్బదాసు వర్ధంతి రోజు జరిగే తిరునాళ్ళ, రెండవది లక్ష్మమ్మ తిరునాళ్ళ. వీరిద్దరు 19వ శతాబ్దికి చెందినవాళ్లు. అయినా వారు ఆర్జించిన కీర్తి అనంతం. ఇందులో సుబ్బదాసు, తిరునాళ్ళ పుష్యబహుళఅష్టమి నాడు జరిగితే లక్ష్మమ్మతిరునాళ్ళ చైత్రపున్నమినాడు జరుగుతుంది.

నేడు శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసు తిరునాళ్ళను ఆలయ నిర్వహకులైన చిరుమామిళ్ళ మల్లయ్యగారు, చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్యంగారు నిర్వహిస్తున్నారు. చిరుమామిళ్ళ సుబ్బదాసు మనుమడైన గోపయ్యకు వెంకటప్పయ్య మల్లయ్యఅని ఇద్దరు కుమారులు. ప్రస్తుతం వెంకటప్పయ్య మరణించి నందువలన అతని కుమారుడైన సుబ్రహ్మణ్యం ఆలయ నిర్వాహకులలో ఒకరుగా ఉన్నారు. గోపయ్య కుమారుడైన మల్లయ్యగారు, సుబ్రహ్మణ్యం గారు ప్రస్తుతం మఠం నిర్వాహకులు. వీరు సంవత్సరానికి ఒకరు చొప్పున మఠం నిర్వాహణని చేపడుతూంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు తిరునాళ్ళ రెండు రోజులు జరుగుతుంది. రెండు రోజులు జరిగే ఈ ఉత్సవానికి సుమారు 25000 మందికి పైగా భక్తులు వస్తారు. వీరికి భోజన వసతులు మఠ నిర్వాహకులే ఏర్పాటు చేస్తారు. విశేషమేమంటే ప్రతి సంవత్సరం భోజనాలకి వర్ధంతి సందర్భంలో పెట్టే ఖర్చంతా భక్తులనుండి కానుకల రూపంలో వస్తుంది. అందుచేత వర్ధంతి ఉత్సవాలు నిర్వహించటం పెద్ద కష్టతరం కాదని నిర్వాహకులన్నారు.

సుబ్బదాసు తిరునాళ్ళ జరిగే రెండు రోజులలో మొదటి రోజు అంటే పుష్య బహుళ అష్టమి రోజు ఆరాధనోత్సవం జరుగుతుంది. మరునాడు గురుపూజోత్సవం జరుగుతుంది. ఆరాధనోత్సవం రోజు ధర్మవర సమీప గ్రామాలైన దుర్గి, మంచికల్లు, అడిగొప్పుల, పేట సన్నిగండ్ల తదితర గ్రామాల నుండి భక్తులు భజన బృందాలుగా వచ్చి సుబ్బదాసు కీర్తనలను ఆలపిస్తారు. స్త్రీ పురుషులు ఈ భజన బృందాల్లో పాల్గొంటారు. పూర్వం మొక్కుబడి క్రింద కుంకుమబళ్ళు [1] కట్టేవారని కొన్ని గ్రామాల నుండి ప్రభలను కూడా కట్టుకొచ్చేవారని అక్కడి వారి వలన తెలుస్తుంది. కొందరు భక్తులు మొక్కుబడి క్రింద మఠంలో ఇత్తడి గంటలు ఏర్పాటు చేస్తే కొందరు వంట పాత్రలు మఠానికిస్తారు.

రథోత్సవంనాడు సుబ్బదాసు ఉత్సవ విగ్రహాన్ని రథం మీద వుంచి మనుష్యులే ఆ రథాన్ని లాగుతూ గ్రామంలో ఊరేగిస్తారు. భక్తులు రథానికి వారుపోసి, హారతి ఇచ్చి టెంకాయలు కొడతారు. ఊరేగింపు పొద్దుగూకే వేళకుపూర్తవుతుంది. రాత్రికి మఠంలోని వేదిక మీద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడతాయి. భక్తపోతన, రామదాసు, మార్కండేయులు తదితర భక్తుల

1. గుంటూరు జిల్లాలో జాతర్లు జరిగేటప్పుడు ఈ బండ్లని కట్టటం సాంప్రదాయం బండిని పసుపు, కుంకుమలతో రంగురంగులుగా అలంకరించి గృహ యజమాని కుటుంబంలోని వారలతోటి ఆ బండిని తోలుకెళ్లి గుడిచుట్టూ తిప్పుకొని దేవుని పూజించి వస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథలను హరికథలుగా చెబుతారు. ఇలాంటి కథలు చెప్పడంలో జంగమహేశ్వర పురం ఉపాధ్యాయులైన ధూళిపాళ శివరామకృష్ణయ్యగారు ప్రసిద్ధులు. ఇవిగాక పౌరాణిక నాటకాలైన సత్యహరిశ్చంద్ర, కురుక్షేత్రం, మొదలైనవి, భువన విజయం మొదలైన కవితా గోష్ఠులు కూడా నిర్వహింపబడతాయి. దీనితో మొదటి రోజు ఆరాధనోత్సవం పూర్తవుతుంది.

మరునాడు గురుపూజోత్సవం. ఈ రోజున భక్తులు స్వామికి తల నీలాలు సమర్పిస్తారు. చిన్న పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయిస్తారు. అనంతరం తీర్థ ప్రసాదాదులు తీసుకొని భక్తులు ఇండ్లకు పోతారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవు.

ఈ తిరునాళ్ళ సందర్భంగా ఆవూరి ప్రజలు తమ బంధువులను స్నేహితులను ఆహ్వానిస్తారు. ఆడపడచులకు బట్టలు పెట్టే సాంప్రదాయం కూడా ఉంది.

భక్తులు, తమ కోరికలు తీరిస్తే స్వామికి ముడుపులు చెల్లిస్తామని కూడా మొక్కుకొంటారు. బిడ్డలు లేని వాళ్లు బిడ్డలు పుడితే సుబ్బదాసు పేరు పెట్టుకోవటం ఉంది. వివాహాది శుభ కార్యాలయినా, ఏరువాక సాగాలన్నా, గృహనిర్మాణం ఆరంభించాలన్నా, గృహ ప్రవేశం చేయాలన్నా ఎలాంటి శుభ కార్యాలైనా సుబ్బదాసును తలచుకొని చేయటం ఆ వూరి ప్రజలకే కాక ఆ ప్రాంత ప్రజలకు కూడా ఒకఅలవాటు. పూర్వం ఈ తిరునాళ్ళకు మహబూబ్‌నగర్, నల్లగొండ, కృష్ణాజిల్లాలనుండి భక్తులు వచ్చేవారు ఈ విధంగా సుబ్బదాసు పల్నాటి ప్రజలకు ఆరాధ్య దైవమయ్యాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు రచనలు

సుబ్బాదాసు చిన్ననాటి నుండి కులవృత్తి అయిన వ్యవసాయాన్ని చేపట్టినా, మనసు భక్తిపైపు మొగ్గటంతో దుర్గి వేణుగోపాలుని సేవిస్తూ సంస్కార బలం వల్ల కమ్మని కవితలల్లాడు. ఆతని జీవితంలాగా అతని కవిత్వం కూడా భక్తిమయమే. తన ప్రతి రచనను దుర్గి గోపాలునికే అంకితం చేసిన భక్తకవి యితడు.

సుబ్బదాసు రచనలు అనేకము. ఇతడు ; 1. శ్రీ దుర్గి పురీశ శతకము 2. త్రిలోక వందిత శతకము 3. కేశవ శతకము 4. చిత్త శతకము 5. గోపాల శతకము 6. విచిత్ర శతకము 7. శ్రీ గోపాల శతకము 8. భక్తవశవర్తి శతకము అనే ఎనిమిది శతకాలు రచించాడు.

ఇవి గాక శ్రీ కృష్ణలీలామృతము, ప్రహ్లాద చరిత్ర అనే యక్షగానాలు, రుక్మాంగద చరిత్ర, అంబరీషోపాఖ్యానము అనే ద్విపద కావ్యాలు, నానార్థ స్తవము పేరుతో 167 కంద పద్యాలు, సగుణ, నిర్గుణ తత్త్వకందార్థదరువులు పేరుతో 172 కందాలు యితడు రచించాడు. ఇవిగాక మరెన్నో సీసమాలికలు, ఉత్పల మాలికలు, జోలపాటలు, దరువులు, చూర్ణికలు, స్తవాలు, మంగళహారతులు, కీర్తనలు రచించి వాగ్గేయకారుల కోవలో చేరాడు.

ఈ రచనలుకాక సుబ్బదాసు మరికొన్ని రచనలు చేశాడని అవి ముద్రించడానికి సుబ్బదాసు మనుమడైన రామయ్య మద్రాసులో ఇచ్చాడని తరువాత కొంతకాలానికి రామయ్య అస్వస్థుడై ధర్మవరంలో మరణించగా మద్రాసులో ముద్రణకిచ్చిన రచనలు అచూకి తెలియకుండా పోయిందని వారి వంశీకుల వలన తెలిసింది. లుప్తం కాగా మిగిలిన సుబ్బదాను రచనలను ప్రస్తుతం నాలుగు గ్రంథాలుగా కలగాపులగంగా వారి వంశీకులు ముద్రించారు. అందులో 1. సుబ్బదాసు చరిత్ర 2. శ్రీకృష్ణలీలామృతము, ప్రహ్లాద చరిత్ర 3. వేదాంత సారప్రబోధిని 4. రుక్మాంగద చరిత్ర తదితర రచనలతో కూడిన గ్రంథం. ఈ విధంగా సుబ్బదాసు రచనలన్నీ పైన పేర్కొన్న నాలుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథాలుగా మనకు లభిస్తున్నాయి. అయితే పైన పేర్కొన్న పుస్తకాలలో కొన్నిటికి పుస్తకానికి ఉంచిన పేరుకి దానిలోని విషయానికి సంబంధం లేకుండా ఉంది. అందుచేత ఆ గ్రంథాలను వానిలోవి విషయాలను స్థూలంగా పరిచయం చేయడం జరిగింది ఇక్కడ.

1. సుబ్బదాసు చరిత్ర :

ఇది ప్రస్తుతము అరు ముద్రణలు పొందింది. ప్రస్తుతము 1984 లో ముద్రణ పొందిన సుబ్బదాసు చరిత్ర మనకులభిస్తుంది. ఇది ఏ ముద్రణాలయంలో ప్రచురింపబడిందో తెలుసుకోడానికి అధారాలు లేవు. దీని మొదటి ముద్రణ సుబ్బదాసు మనుమడు రామయ్య 1890లో వేయించినట్లు గ్రంథాదిన చేర్చబడింది. పూర్వం ఈ గ్రంథం ఏ పేరుతో ఉందో తెలియదు. 1963 ప్రాంతంలో పల్నాటి సోదర కవులలో ఒకడైన కన్నెగంటి వీరభద్రాచార్యులచేత సుబ్బదాసు జీవిత చరిత్రను వ్రాయించి దానిని సుబ్బదాసు కీర్తనలు, చూర్ణికలు మొదలైన వాగ్గేయాలు గల గ్రంథంతో జోడించి నేడు సుబ్బదాసు చరిత్ర పేరుతో ముద్రిస్తున్నారు దీని రెండవ ముద్రణ సుబ్బదాసు ప్రియశిష్యుడైన రామచంద్రదాసు ప్రేరణతో భగవద్భక్తుల సహాయంతో 19.8 లో జరిగినట్లు సుబ్బదాసు చరిత్రలో అట్టి వెనుక వివరించబడింది. ఈ రామచంద్రదాసు ఎవరో వివరాలు లభించ లేదు.

సుబ్బదాసు చరిత్ర పేరుతోనున్న ఈ గ్రంథంలోని విషయాలు స్థూలంగా ఇక్కడ పొందు పరచబడ్డాయి.

1. సుబ్బదాసు జీవిత చరిత్ర : దీనిని శ్రీ కన్నెగంటి వీరభద్రాచార్యులు రచించారు. ఇది 30 పుటలలో చంపూ పద్ధతిలో వ్రాయబడింది.
2. శ్రీకృష్ణ జననకాల నిర్ణయ సీసమాలిక రెండు పుటలుంది. దీని తరువాత "దుర్గి గోపాలుని ప్రశంసించెదన్" అనే మకుటంతో పదునాల్గు శార్దూలాలు వ్రాయడం జరిగింది.
3. కేశవ శతకం : "హరికృష్ణ రమేశ కేశవా" అనే మకుటంతో చంపకోత్పలమాలలతో 108 పద్యాలు గల శతకం ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. నరసింహ సీస పంచకము

5. యుక్తి లెక్క. సుబ్బదాసు శ్రీకృష్ణుని అతని అష్ట భార్యలను దృష్టిలో పెట్టుకొని చమత్కారపూరితమైన ఈ యుక్తి లెక్కనిచ్చాడు.

శ్రీ దుర్గధాముడాశ్రిత పారిజాతుండు యొకనాడు రుక్మిణీయువతికొసగె రత్నముల్ గలుగు హారము. రుక్మిణీ సత్యభామకొసగిన జాంబవతియు దాను కూరిమితో పంచుకొనగ సమంబుగా లెక్కింపగా నొకటెక్కువయ్యె. కాళిందితో ముగ్గురు కలసి పంచుకొనగా లెక్కింపగా నొకటి యెక్కువయ్యె. చిత్రింబుగ నాగ్నజిత్తితో నేవురు లెక్కింపగా నొకటెక్కువయ్యె, భద్రయు నార్గురు పంచుకొనంగను లెక్కింపగా నొకటెక్కువయ్యె, లక్షణతో గూడి రమణులేడ్గురు పంచుకొనుచుండ తక్కువెక్కువలు లేక సమముగా పంచుకొనిరి యాసఖియలెల్ల. హారమునకున్న రత్నంబులవియెన్ని యుక్తియోచనచేత నీయుపమునెరిగి, తెలియజెప్పుడి గణికులు తేటపడగా – ఇలాంటి లెక్కలు పూర్వము సుబ్బదాసు చాలా వేసేవాడని అంటున్నారు. కాని మరెవరూ ఇలాంటి యుక్తిలెక్కను ఆ గ్రామవాసులు తెలుపలేదు.

6. శ్రీరామ స్తుతి పద్యాలు శార్దూలవృత్తంలో నాలుగు రామసీస పంచకం శ్రీరామ కంద పంచవింశతి ఇవ్వబడ్డాయి.

7. శ్రీకృష్ణ స్తవము "భయంబు నేటికిన్" అనే మకుటంతో" పది ఉత్పలమాలలు యివ్వటం జరిగింది.

8. అదితాళంతో "శ్రీకృష్ణమూర్తి గీతార్థాలు" అని పదహారు వ్రాయబడ్డాయి.

9. సీసమాలికాస్తుతి యివ్వబడింది.

10. గజేంద్రమోక్షము కథాసూచన మాలిక యివ్వబడింది.

11. తరువాత 20 పుటలు చూర్ణికలు ఉన్నాయి. ఇందులో నరసింహావతారం, వామనావతారం, రామావతారం, శ్రీకృష్ణావతారం, కాళింది మర్ధనము, వర్ణింపబడ్డాయి.

12. పరతత్వార్థ కీర్తనలు : ఇవి నలుబది పుటలున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇవికాక కొన్ని తత్త్వాలు, కొన్ని లాలి పాటలు, జోలపాటలు, మంగళ హారతులు దరువులు, జావళీలు కూడా ఉన్నాయి. వీటి తరువాత సర్వాంగలక్షణ వివరం ఇవ్వబడింది. ఇందులో అచల సిద్ధాంతం చెప్పబడింది. ఈ విధంగా సుబ్బదాసు చరిత్ర పేరుతో ప్రచురింప బడిన గ్రంథము క్రమంగా పై విషయాలతో నిండివుంది.

2. వేదాంతసార ప్రబోధిని :

ఈ గ్రంథం పేరుకు ఇందులోని విషయాలకు సంబంధం లేదు. దీనికీపేరు ఎవరు ఎపుడు పెట్టారో తెలియడం లేదు. ఇందులో సగుణ నిర్గుణతత్త్వ కందార్థ దరువులు 172 ఉన్నాయి. ఇవిగాక గోపాల శతకము, త్రిలోక పందిత శతకము, భక్తవశవర్తి శతకము, చిత్త శతకము ఉన్నాయి. వీటి తరువాత విజ్ఞాన దండకం, రెండు పుటలు ఉంది. ఇవి కాక యాలలు, ఒక కీర్తన, రెండు మంగళ హారతులు, ఒక జోలపాట ఉన్నాయి. ఇవిగాక శ్రీకృష్ణనిందాస్తుతితో కూడిన 13 సీస పద్యాలు ఇవ్వబడ్డాయి.

ఈ గ్రంథం మూడు ముద్రణలు పొందింది. మొదటి రెండు ముద్రణలు లభించడం లేదు. మూడవ ముద్రణ మాత్రం లభించింది.

ఈ మూడవ ముద్రణ సుబ్బదాసు మనుమడైన చిరుమామిళ్ళ గోపదాసు ప్రేరణచే లంకెలపల్లి, పింజమూరు మాడుగల (నైజాం) గ్రామములలోని భక్తుల సహాయంతో 1948 లో సిటి ముద్రాక్షర శాల, గుంటూరు నందు ముద్రింపబడింది.

3. ? ? ? ?[1]

ఈ పుస్తకానికి పేరులేదు. ముఖపత్రం మీద గ్రంథంలోపలి పుటల్లో ఇవ్వబడ్డ విషయాలు స్థూలంగా ఇచ్చారు. అందులో

1. పూర్వ ముద్రణలలో ఈ గ్రంథంనానార్థస్తవం పేరుతో వున్నట్లు తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. శ్రీ ఆంజనేయ ప్రభావము. "రాక్షస కాలపాశమే" అనే మకుటంతో 10 ఉత్పలమాలలు ఇవ్వబడ్డాయి. తరువాత 8 మత్తకోకిలలు, కీర్తన మంగళ హారతి ఉన్నాయి.
2. విష్ణువుయొక్క ఆంధ్రనామస్తోత్రాలు 32 కంద పద్యాలలో టీకతాత్పర్య సహితంగా ఇవ్వడం జరిగింది.
3. 167 కంద పద్యాలలో నానార్థ స్తవము ఇవ్వబడింది.
4. శ్రీ దుర్గిపురీశ శతకము, నిఖిల విచిత్ర శతకము, శ్రీ గోపాల శతకము ఇవ్వబడ్డాయి.
5. రుక్మాంగద చరిత్ర 60 పుటలలో ద్విపద ఛందంలో రచించబడివుంది.
6. అంబరీషోపాఖ్యానము ద్విపదలో కేవలం ఏడు పుటలలో రచింపబడి ఉంది.
7. గజేంద్ర మోక్షం అంతరార్థం ఇవిగాక మాడుగాల మీద చెప్పిన పద్యాలు కొన్ని ఉన్నాయి. ఈ విధంగా ఈ పేరు లేని పుస్తకాన్ని కూడా కలగూర గంపగా ముద్రించారు. ఇదికూడా మూడు ముద్రణలు పొందింది. మొదటి రెండు ముద్రణలు లభించడంలేదు. ఈ మూడవ ముద్రణ చిరుమామిళ్ళ సుబ్బదాసు మనుమడైన గోపదాసు కుమారుడైన వెంకటప్పయ్యగారి ప్రేరణచే చింతపల్లి గ్రామ వాసి చిరుమామిళ్ళ చలమయ్య, లింగమాంబల గారి సత్పుత్రుడైన సత్యనారాయణ ధన సహాయంతో ముద్రింపబడినట్లు ముఖపత్రంమీద ఉంది. ఇది 1951 లో గుంటూరులోని ఓంకార ముద్రాక్షర శాలలో ముద్రించబడింది. ఇది ఎన్నో ముద్రణో తెలిసికోవడానికి ఆధారాలులేవు. వారి వంశీకులు చిరుమామిళ్ళ మల్లయ్యగారు దీనిని మూడవముద్రణ అని తెలిపారు.

4. శ్రీకృష్ణలీలామృతము - ప్రహ్లాద చరిత్ర :

ఈ రెండు గ్రంథాలు యక్షగానాలు. ఈ రెంటిని కలిపి ఒకే గ్రంథంగా ప్రచురించారు. ఇది 1948లో గుంటూరులోని సిటీ ప్రెస్‌లో ముద్రింపబడినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖపత్రం వలన తెలుస్తుంది. ఇది ఎన్నో ముద్రణో దాని మీద వివరించలేదు. మూడవ ముద్రణగా మల్లయ్యగారు చెబుతున్నారు.

ఈ గ్రంథాన్ని సుబ్బదాసు మనుమరాలి పనుమడు పేటసన్నిగండ్ల నివాసి యగు కొంగర లక్ష్మయ్య గారి ఆర్థిక సహాయంతో 1948లో ముద్రింపబడింది. ఇది 110 పుటల గ్రంథం. ఇందులో 86 పుటలు శ్రీకృలీలామృతము, 26 పుటలు ప్రహ్లాద చరిత్ర ఉన్నాయి. ఈ విధంగా సుబ్బదాసు రచనలు మొత్తం నాలుగు గ్రంథాలుగా ముద్రింపబడ్డాయి. వీటిని గ్రంథాలనటంకంటె సంపుటాలనటమే సబబుగా ఉంటుందేమో.

పై గ్రంథాలు కాక ఇటీవల "శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు" అనే పేరుతో 1978లో రాజ్యలక్ష్మి ప్రెస్ గుంటూరు నందు ఒక గంథ్రం ముద్రింపబడింది. దీనిని సుబ్బదాసు బంధువర్గంవారైన ఓబులేశుని పల్లె వాస్తవ్యులు కోట వెంకయ్య, కోట రామయ్యలు ప్రచురించారు. దీనిలో వీరు పై నాలుగు గ్రంథాలలో ఉన్న శతకాలను ముద్రించి సుబ్బదాసు శతకాలన్ని ఒకే గ్రంథంలో ఉండేటట్లు ఏర్పాటు చేశారు వీరు శతకాల వరకు ఈ గ్రంథంలో ప్రచురించి ఉంటే బాగుండేది. కాని వీరు శతకాలతోపాటు పై నాలుగు గ్రంథాలలో అక్కడక్కడా ఉన్న నానార్థ స్తవము, శ్రీ ఆంజనేయ ప్రతిష్ఠోత్సవ మాలిక, శ్రీఆంజనేయ మహిమ కొన్ని కీర్తనలు, చూర్ణికలు కూడా ముద్రించి దీనిని కూడా కలగూరగంప జేశారు.

సుబ్బదాసు రచనల ముద్రణలు ఈ విధంగా ఉన్నాయి. ఏది ఎట్లా ఉన్నా సుబ్బదాసు మీది అభిమానంతో సుబ్బదాసు బంధువులు, భక్తులు విరాళాలిచ్చి ఆ గ్రంథాలను ముద్రింపజేసి వాటికి శాశ్వతత్వం కలుగజేయటం విశేషించి, ప్రశంసింప దగిన విషయమే. ఈ మాత్రం శ్రద్ధ వారు కనబరచకపోతే సుబ్బదాసు రచనలు వెలుగుచూసే భాగ్యానికి నోచుకొనేవి కావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతక సాహిత్యం

1. తెలుగు శతకం - పుట్టు పూర్వోత్తరాలు

తెలుగు సాహిత్య ప్రక్రియల్లో శతకం ఒకటి. క్రీ.శ. 19 వ శతాబ్దం వరకు వచ్చిన ఆంధ్ర సాహిత్యం చాలా భాగం సంస్కృత సాహిత్యానికి నకలు. స్వతంత్ర రచనలు చాలా తక్కువ. కాని శతక వాఙ్మయము దీనికి అపవాదము. నూటికి 99 వంతులు శతకాలు స్వతంత్ర రచనలని చెప్ప వచ్చు. అయితే భర్తృహరి రచనలు, సూర్య శతకం లాంటివి ఒకటి, రెండు అను వదింపబడి కనుపిస్తాయి.

తెలుగులోని ఈ శతక సాహిత్యం బండ్లకెత్తదగినంత అపారమైంది. [1] ఆంధ్ర సారస్వతంలో ఉన్నన్ని శతకాలు మరే సారస్వతంలోనూ లేవు. ఇందు శతకాల సంఖ్య 8000 పైచిలుకని పరిశోధనలవల్ల తెలుస్తుంది. [2]

కావ్య పురాణాల్లాగ తెలుగు శతకాలు సంస్కృతానువాదాలుకావు. ఇవి చాలా వరకు స్వోపజ్ఞకాలైన స్వతంత్ర రచనలు. స్వతంత్ర రచనలైన ఈ శతకాల్లో ఒకటి, రెండు కథాశతకాలు కనిపించినా ఎక్కువ శతకాలు కథా విరహితాలని చెప్పవచ్చు. ఇవి నవరస భరితాలై సమకాలీన సమాజానికి ప్రతి బింబాలుగా విరాజిల్లుతున్నాయి.

---

1. శతకవాఙ్మయ సర్వస్వము-సమీక్ష, మల్లంపల్లి సోమ శేఖరశర్మ పు. 11
2. కాసుల పురుషోత్తమకవి శతకద్వయ సౌందర్యం, పీఠిక - దివాకర్ల వెంకటావధాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శతక రచనలో కవి మనతో మనభాషలో మాట్లాడుతూ తనబాధ తన సాధన తన అనుభవం మనవి చేస్తాడు. ఇందువల్లనే శతక కవి మనకు చాలా సన్నిహితంగా వస్తాడు. అతని హృదయ స్పందన మనది అవుతుంది"[1] అన్నకొత్తపల్లి వీరభద్రరావుగారి మాటలవల్ల శతకం సామాన్య పాఠకుడికి ఎంత చేరువైందో మనకవగతం అవుతుంది.

శతక సాహిత్యం స్వతంత్ర రచనగా తెలుగులో మనకు కనిపించినా దీని మౌలిక లక్షణాలు కొన్ని సంస్కృత, ప్రాకృత, కన్నడ భాషలనుండి సంక్రమించినట్లు ఆధారాలు కనిపిస్తున్నాయి.

మన శతకాల్లో కనిపించే మకుటనియమం సంఖ్యా నియమం, ఛందో నియమం, రసనియమం, ఆత్మాశ్రియత్వంతదితర లక్షణాలన్నీ సంస్కృత, ప్రాకృతాల నుండి వచ్చినట్లు శ్రీ కోవూరి గోపాలకృష్ణారావుగారు తమ సిద్ధాంత గ్రంథంలో నిరూపించారు.[2]

"క్రీ. పూ. ప్రాకృతంలో ఉన్న సంప్రదాయాలు ఇప్పటికీ మన శతకాల్లో ఉండటం ఆశ్చర్యకరమైన విషయం."[3] అంటూ తెలుగు శతకంలో ప్రాకృత శతక లక్షణాలున్నాయి అనే అభిప్రాయాన్ని శ్రీ వంగూరి సుబ్బారావుగారు కనబరచారు.

"తెలుగువారు సంస్కృత ప్రాకృతముల నుండియే ఈ ప్రక్రియను గ్రహించినను కొన్ని నూత్న లక్షణములను గూడా చేర్చి దానికి రూప సామగ్రిమును, వస్తు వైవిధ్యమును సమకూర్చిరి"[4] అంటూ దివాకర్ల వెంకటావధాని గారు కూడా పై అభిప్రాయాన్ని బలపరిచారు.

---

1. ఆంధ్ర శతక సాహిత్య వికాసం, పీఠిక, కొత్తపల్లి వీరభద్రరావు
2. ఆంధ్ర శతక సాహిత్య వికాసం, కోవూరి గోపాలకృష్ణారావు
3. శతక కవుల చరిత్రము, వంగూరి. సుబ్బారావు, పు. 58.
4. ఆంధ్ర శతక సాహిత్య వికాసం, పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు, శ్రీ వంగూరి సుబ్బారావుగారు రచించిన శతకవుల చరిత్రకు పీఠిక వ్రాస్తూ "తెలుగు కన్నడములకు గల సన్నిహిత సంబంధమును బట్టి కన్నడ శతక రచనలే తెలుగు శతక రచనలకు మార్గదర్శకాలు" అని శ్రీ నిడుదవోలు వెంకటరావు గారు పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు.

శ్రీ నిడుదవోలు వెంకటరావుగారి అభిప్రాయం కూడా సరియైనదిగానే తోస్తుంది. ఎందుకంటే "పంపని భారతమును భట్టారకుని రచనమునకు పోల్చి చూచినపుడు రెండు గ్రంథములను రచించినది ఒకరేనా! అన్నపోలిక కనిపించును" అని శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులు వారన్నారు.[1]

కన్నడ తెలుగులు సోదర భాషలేకాక ప్రాంతాలు కూడా ఒకే రాజుల ఏలుబడిలో పూర్వం ఉన్నవిషయం మనకుతెలిసిందే. అందుచేత కన్నడ దేశంలోని మత, భాషా సాహిత్య ప్రభావం తెలుగువారిపై పడటానికి అవకాశం ఉంది.

కన్నడంలో శైవమత వ్యాప్తి కొరకు క్రీ. శ. 1070లోనే నాగవర్మ అనే కవి "చంద్రచూడామణి" అనే శతకాన్ని రచించినట్లుఅట్లాగే 1120 ప్రాంతంలో, మౌక్తిక కవి "చంద్రనాథాష్టకము", శీలవంతయ్య "గురుస్తోత్రము" అనే గ్రంథాల్ని మకుటాత్మకంగా రచించినట్లు తెలుస్తుంది.[2]

కన్నడంలో శైవమత వ్యాప్తి కొరకు శతకాలు వ్రాయబడ్డాయి. తెలుగులో కూడా శైవమత వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని మల్లికార్జున పండితారాధ్యులు "శివతత్త్వసారం" వ్రాసి వుంటాడనటంలో సందేహంలేదు.

శ్రీమల్లికార్జున పండితారాధ్యులు కన్నడంలో కూడా పండితులే. కన్నడంలో గణసహస్రనామం, ఇష్టలింగస్తోత్రం, బసవగీతాలు, రచించినట్లు తెలుస్తుంది.[3]

---

1. అలంపురం ఆంధ్రసారస్వత పరిషత్ సప్తమ భాషాసభలో ప్రసంగించిన ఉపన్యాసము "సుజాత" పత్రికలో ప్రచురింపబడగా దానిని శ్రీ వాసిలి వెంకట లక్ష్మీ నరసింహరావు తన సిద్ధాంత గ్రంథమైన "నన్నయ కవిత్వం అక్షర రమ్యత"లో ఉదాహరించారు. పు. 128.
2. ఆంధ్ర శతక సాహిత్య వికాసం, డా॥ కె. గోపాలకృష్ణారావు, పు - 19
3. శతక కవుల చరిత్ర, శ్రీ వంగూరి సుబ్బారావు, పు - 6

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగులో ప్రథమ శతకం శివతత్త్వసారమని అందరూ అంగీకరించిన విషయమే. శివతత్త్వసారం వ్రాసిన మల్లికార్జున పండితారాధ్యుడు శైవమత ప్రభావితుడు, కన్నడంలో రచన చేయగలవాడు. కనుక మొదటి శతకమైన శివతత్త్వసారంలోనికి శతక లక్షణాలు అప్పటికే కన్నడంలో రచింపబడిన శతకాల నుండి రావటానికి అస్కారముంది. ఈ దృష్టితోనే నిడుదవోలు వెంకటరావుగారు తెలుగు శతకం మీద కన్నడ శతక ప్రభావముందని చెప్పి యుండవచ్చు. కనుక సంస్కృత ప్రాకృతాలతో పాటు కన్నడ శతకాల ప్రభావం తెలుగు శతకాల మీద ఉందని చెప్పవచ్చు.

తెలుగు కవుల కాలాన్ని గురించి రచనలను గురించి పండితులలోను, విమర్శకులలోను భిన్నాభిప్రాయాలున్నట్లే తెలుగులో మొదటి శతకం ఏది అనే విషయం మీద కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. పలువురు ఏది మొదటి శతకం అనే విషయంపై పలు చర్చలు చేసి విడిచారు. ఆ విషయాలన్ని ఇక్కడ పునరుక్తం చేయటం సబబుగాదనే ఉద్దేశ్యంతో పలువురికి ఆమోదయోగ్యం పొందిన అభిప్రాయాన్ని ఇక్కడ పొందుపరచడం జరుగుతుంది.

తెలుగులో మొదటి శతకం శివతత్త్వసారం కాగా ఆ శతక కర్త మల్లికార్జున పండితారాధ్యులు మొదటి శతక కర్త. అతడు 1160 – 1180 (క్రీ. శ.) మధ్య కాలంలో ఈ శతకాన్ని రచించినట్లు పలువురు అంగీకరించారు. శివతత్త్వసారంలో మకుటాది నియమాలు సరిగా పాటింపక పోయినా పాల్కురికి సోమన రచించిన "వృషాధిపశతకం" తోను (క్రీ. శ. 1144), యధావాక్కుల అన్నమయ్య రచించిన సర్వేశ్వర శతకంతోను (క్రీ. శ. 1164) శతక రచన పరిపూర్ణ లక్షణశోభితమై విలసిల్లింది. [1]

ఈ విధంగా తెలుగులో శైవశతకాలతో శతక రచన ప్రారంభమైనా, వైష్ణవశతకాలు, నీతిశతకాలు, శృంగార శతకాలు, హాస్య శతకాలు మొదలైన భేదాలతో శతక రచన శాఖోపశాఖలుగా విస్తరిల్లి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని కలిగి ఆంధ్రుల ఆదరణకు పాత్రమయ్యింది.

---

1. శతక కవుల చరిత్ర, వంగూరి సుబ్బారావు, పు. 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతక స్వరూపం : సంస్కృత, ప్రాకృత భాషల్లో క్రీస్తు పూర్వం నుండి ఈ ప్రక్రియవున్నా ఆలంకారికులు ఈ ప్రక్రియను గూర్చి ఇటీవలి వరకు ముచ్చటించినట్లు మనకు కనిపించదు.

మొట్టమొదటగా క్రీ. శ. 8వ శతాబ్దికి చెందిన భామహుడు ఈ ప్రక్రియను" అనిబద్ధ కావ్య ప్రక్రియగా భావించడం జరిగిందని, క్రీ. శ. 7వ శతాబ్ది వాడైన దండి" ఏకకవికృత ముక్తకసముదాయము కులకము" అని ఈ ప్రక్రియ స్వరూపాన్ని తెలియజేశాడని, కొందరు అలంకారికులు క్షుద్ర, అనిబద్ధ, సంఖ్యామూలక. ఉపకావ్య ప్రక్రియగా దీన్ని పరిగణించడం జరిగిందని కోవూరి గోపాలకృష్ణారావుగారు తమ శతక సాహిత్య వికాసంలో పేర్కొన్నారు. తెలుగులో మాత్రం 17వ శతాబ్ది వాడైన అప్పకవి తన లక్షణ గ్రంథమైన అప్పకవీయంలో శతకాన్ని చాటు ప్రబంధంగా పేర్కొన్నాడు.

కందుకూరి వీరశలింగం కవుల చరిత్ర వ్రాస్తూ శతక కవుల చరిత్రను స్పృశించక పోవటం విచారకరం. ఏది ఏమైనా ఇప్పటికి 800 సంవత్సరాల నుండి అవ్యాహతంగా వెలువడుతూ ఒక దేశీ ప్రక్రియగా శతకం వెలుగొందుతుంది.

"పూర్వాంధ్ర ప్రబంధకవుల దృష్టిలో శతకము పేరు పెట్టి పేర్కొనదగిన కృతి కాకపోయిననూ శతకవాఙ్మయము సంఖ్యలోనూ, కావ్య గుణములలోనూ, పద్య, ద్విపద వాఙ్మయమునకు ఏ విధమునను తీసిపోదు" అన్నమల్లంపల్లి సోమశేఖర శర్మగారి వాక్యం శతక సాహిత్య ఔన్నత్యాన్ని, విశిష్టతను మనకు తెలియజేస్తుంది.

1. శతక వాఙ్మయ సర్వస్వము వేదము వెంకట కృష్ణశర్మ, సమీక్ష, పు. 6.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాల పరిచయం :

సుబ్బదాసు రచనలలో విశిష్టస్థానాన్ని పొందాయి శతకాలు. ఇతడు తను రచించిన ఎనిమిది శతకాలను దుర్గిలోని వేణుగోపాలునివరంగా చెప్పాడు. అయితే ఇవి ఒక క్రమం లేకుండా సుబ్బదాసు ఇతర రచనలతోపాటు అక్కడక్కడా ముద్రింపబడటంవలన, ఆ ముద్రిణా ప్రతులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వలన సుబ్బదాసు శతకాలు పండిత లోకంలో ప్రాచుర్యం పొందలేక పోయాయి. ఇటీవల "శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవికృతులు" అనే పేరుతో సుబ్బదాసు ఎనిమిది శతకాలు ఒకే సంపుటంలోనికి కొనిరావటం జరిగింది. [1] ఈ సంపుటం ప్రచురించిన కోట వెంకయ్య, కోట రామయ్యలు అభినందనీయులు.

శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవికృతులు పేరుతో ముద్రించిన సుబ్బదాసు శతక సంపుటంలో పరిష్కర్తలు సుబ్బదాసు రచనలలో ముద్రించిన సుబ్బదాసు శతకాలను యథాతథంగా పరిష్కరింపక ఒకటి రెండు శతకాలలో తప్ప మిగిలిన శతకాలన్నింటిలోను కొన్ని పద్యాలను తొలగించి ముద్రించారు. సుబ్బదాసు తన శతకాల్లో ఇచ్చిన పద్య సంఖ్యను వీరు గమనించకుండా పద్యాలను తొలగించి ముద్రించారు. అందువలననో ఏమో వీరు ప్రచురించిన సుబ్బదాసు శతక సంపుటంలో పద్యాలకు వరుస సంఖ్య ఇవ్వలేదు. పరిష్కర్తలు తొలగించిన పద్యాలను ఒక్క గోపాలశతకంలోనివి మినహా మిగిలిన శతకాలలోనివి ఆయా శతకాలను పరిచయం చేసిన సందర్భంలో ఇవ్వటం జరిగింది.

సుబ్బదాసు తను రచించిన ఇతర రచనల కాలాలను తెలియజేయని విధంగానే తన శతకాలు కూడా ఎప్పుడు రచించింది వివరించలేదు. అందుచేత సుబ్బదాసు శతకాల పూర్వాపరాలు తెలుసుకోవటం కష్టమైంది. అట్లాగే సుబ్బదాసు శతకాలన్ని అతని యొక్క వివిధ రచనలలో ఉండటం చేత సుబ్బదాసు యొక్క శతకాల పరిచయాన్ని అతని శతకాలు మొత్తము ఒకే సంపుటంగా కొనిరాబడిన

---

1. శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవికృతులు, (సం) పులిచెర్ల సాంబశివరావు రాజ్యలక్ష్మి ప్రెస్, గుంటూరు, 1978 ఫిబ్రవరి 1.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవికృతులు' అనే గ్రంథంలో ఇచ్చిన క్రమాన్ని అనుసరించి చేయటం జరిగింది. సుబ్బదాసు శతకాలు అందులో ఈ క్రింది క్రమంలో ఉన్నాయి.

1. శ్రీ దుర్గి పురీశ శతకము
2. త్రిలోక వందిత శతకము
3. కేశవ శతకము
4. చిత్త శతకము
5. గోపాల శతకము
6. విచిత్ర శతకము
7. శ్రీ గోపాల శతకము
8. భక్తవశవర్తి శతకము

శతక కవులలో కొందరు తమ శతకాల్లో వారి సమీప ప్రాంతంలోవున్న దైవాల మీద శతకాలు వ్రాసేటపుడు ఆ దైవాలు ఉన్న దేవాలయాల ప్రాచీనత, వాటి నిర్మాణము తదితర విషయాలు ప్రస్తావించటం సహజం. కాని సుబ్బదాసు ఎక్కడా ప్రాదేశిక విషయాలు కాని, దేవాలయ నిర్మాణాధికాలుకాని కనీసం తన తల్లిదండ్రుల విషయం కాని, భార్య విషయం కాని ఈ శతకాలలో ప్రస్తావించ లేదు. తన గురువైన తాతాచార్యుని ప్రసక్తి మాత్రం పలుచోట్ల చేశాడు. అతడు శ్రీ దుర్గి గోపాలుని మీద తనకున్న భక్తి ప్రపత్తులతో రచనలు చేశాడు.

1. శ్రీ దుర్గి పురీశ శతకము :

శ్రీపతిపతిభక్తిజనుల
దాసుల దాసులకు నేనుదాసుడననుచున్
ఆసించి వారి కృపకును
దోసిలి యొగ్గుటయె మేలు దుర్గిపురీశా !

అంటూ దుర్గిగోపాలుని మీద దాస్యభావముతో, భక్తి ప్రపత్తులతో శతకాన్ని ఆరంభించాడు సుబ్బదాసు _ _

".... .... దుర్గిపురిశా"! అనేది ఈ శతకానికి మకుటం అందుచేత ఇది "శ్రీ దుర్గిపురీశ" శతకం అయింది. సుబ్బదాసు రచనాక్రమంలో ఇది మొదటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతకమే అయి వుండవచ్చు. ఎందుకంటే మకుటాన్ని బట్టి "దుర్గిపురీశ శతకం" అని వుండవలసి ఉండగా మొట్టమొదటి శతకంగనుక శ్రీ చేర్చి శ్రీ దుర్గి పురీశ శతకమని పేరిడి ఉండవచ్చు.

శైలిని బట్టి చూచినా ఇది మొదటి శతకమని చెప్పవచ్చు. సుబ్బదాసు దీనిలో వేమన, కవిచౌడప్ప పద్యాలను బోలిన పద్యాలు ఎక్కువగా రచించాడు. అట్లాగే సుమతి శతకంలోని పదబంధాలు ఎక్కువగా ఈ శతకంలో మనకు కనబడతాయి. శతక కవులు ప్రారంభంలో ఎక్కువగా కందాన్ని ఆశ్రయిస్తారని ప్రతీతి. పైకారణాల వలన సుబ్బదాసు రచించిన మొదటి శతకం శ్రీ దుర్గి పురీశ శతకం కావచ్చునని ఊహించటం జరిగింది.

సుబ్బదాసు ఈ శతకంలో తను ఎన్ని పద్యాలు చెప్పాడో వివరించలేదు. శతకం చివర కూడా శతకాన్ని ముగిస్తున్నట్లు సూచించే పద్యాలు లేవు. ఈ శతకంలో 106 కంద పద్యాలున్నాయి. బహుశా ఇతర శతకాలలో లాగా ఇతని ఈ శతకంలో కూడా 108 గాని అంతకన్న ఎక్కువగాని పద్యాలు ఉండి ఉండేవేమో తెలియదు. బహుశా కొన్ని పద్యాలు ముద్రాపకుల అలసత్వం వలన జారిపోయి ఉండవచ్చు. దుర్గి పురీశ శతకమున్న ఇతర పూర్వ ప్రతుల్లో కూడా 106 పద్యాలే ఉన్నాయి.

2. త్రిలోక వందిత శతకము :

చంపకోత్పలాలతో రచించిన శతకం యింది. యిందులోని పద్యాలన్ని నీతి, భక్తి, సమ్మిశ్రితాలు.

".... .... రమేశ, త్రిలోక వందితా!" అనేది మకుటం. మకుటాన్ని బట్టి ఈ శతకం త్రిలోక వందిత శతకం అయ్యింది.

సుబ్బదాసు శతకాలన్నిటిలో పద్యాలు శత సంఖ్యను దాటగా ఈ త్రిలోక వందిత శతకంలో 46 మాత్రమే ఉండటం గమనించదగింది. పూర్వం ప్రచురించిన ముద్రణలలో త్రిలోక వందిత శతకం పరిశీలించి చూసినా ఈ 46 పద్యాలే కనబడుతున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు తన శతకాల్లో కొన్నిట పద్య సంఖ్యను శతకాదినో శతకాంతానో తెలియజేశాడు. కొన్ని శతకాల్లో మాత్రం పద్య సంఖ్య ఇవ్వక పోయినా శతకాన్ని ముగించినట్లు ముగింపు సూచిక పద్యాలు ఇవ్వబడ్డాయి. కాని ఈ త్రిలోక వందిత శతకంలో ముగింపు సూచన కనిపించకపోవటంతోనూ, కేవలం 46 పద్యాలే ఉండటంతోనూ ఈ శతకంలో చాలా పద్యాలు లోపించి ఉంటాయని భావించటం జరిగింది.

3 కేశవ శతకము :

ఈ శతకం కూడా చంపకోత్పలాలతో చెప్పినదే. ఇది పూర్తిగా భక్తి శతకము. చంపకోత్పలాలతో శతకం చెప్పిన చంపకోత్పలాలతో కేశవుని పూజించి నట్లవుతుందనే భావనతో సుబ్బదాసు ఈ శతక రచనకు ఈ ఛందస్సుని ఎన్నుకొన్నాదేమో?

"…. …. …. …. కేశవా", అనేది ఈ శతకంలో మకుటం కనక ఇది కేశవ శతకమయింది.

"శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు" పేరుతో ప్రకటించిన శతక సంపుటంలోని కేశవ శతకంలో 103 పద్యాలుండగా 1948 లో సుబ్బదాసు ఇతర రచనలతో ముద్రింపబడిన కేశవ శతకంలో 108 పద్యాలున్నాయి. పరిష్కర్తలు పద్యాలు తొలగించడానికి కారణాలు తెలియరావు.

దండము। దండమయ్య మురదానవ సంహర। యప్రమేయ, భూ
మండలమందు నేను చిరుమామిళ్ళ సత్కులజుండ ; సుబ్బయా
ఖ్యుండను పాదసేవకుడ కోరికతో భవదంకితంబుగా
నండజవాహ పద్యములనర్పణజేసితి మీకు కేశవా।

అంటూ శతకాంతంలో ముగింపు సూచికంగా పై పద్యం చెప్పాడు కవి. ఇందులో శతక సంఖ్య చెప్పక పోయినా తాను చిరుమామిళ్ళ వంశస్తుడనని, దుర్గి గోపాలునికి తాను పాదసేవకుడై పద్యాల్ని అంకితంగా అర్పణ చేశానని చెప్పటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శతకంలో శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులలో ఇవ్వని పద్యాలను ఈ క్రింద ఇవ్వటం జరిగింది.

వాసవ వందితాయ యదువంశపయోనిధి చంద్రమాయకం
సాసుర భంజనాయ పరహాటకచేలధరాయ తేనమో
దాసమనోరథాయ ఫలదాయక బ్రహ్మపితాయదైత శౌ
రీ సతిసన్నుతాయ హరి శ్రీరమణీ రమణాయ కేశవా ।

కారుణికోత్తమాయ భవకంజభవామరసేవితాయ దై
త్యారి రమేశ్వరాయ జగదాధిప కౌస్తుభ భూషణాయ సం
సార వనానలాయ శౌర్యఖగేశ్వరవాహనాయ నిరా
కార నిరంజనాయ భువికంటక నిర్ధళితాయ కేశవా ।

తోయజలోచనాయ బుధతోజ జగత్పరిపాలనాయ కృ
ష్ణాయ త్రివిక్రమాయ శరణాగతరాణవర్తితాయ నారసిం
హాయ హయాననాయ నరకాసురకంస వినాశనాయ దే
హాయనమోనమో నమిత వైభవ శ్రీధరాయ కేశవా ।

క్లేశ హరాయ సర్వజన కీర్తన నామశరణ్యయో హృషీ
కేశ జనార్దనాయ పరమేశ యఘాఘని పతనాయ వా
తాశనతల్పలోక వినుతాయ భయాహరవందితాయ స
ర్వేశ పరాయ కమలేశ జగద్వినుతాయ కేశవా ।

ఈ శతకంలో 108 పద్యాలకు బదులు 107 పద్యాలే పూర్వం ముద్రించిన మూడవ ముద్రణ ప్రతిలో ఉన్నాయి. అందులో 88వ పద్యం లుప్తమయింది. మూడవ ముద్రణకన్న ముందు ముద్రించిన ప్రతులు లభిస్తే ఆ పద్యం దొరకవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4 చిత్త శతకము I

చెండుతనంబు ఏలని ? చెప్పిన నూకొనవేల? ఇకన్
మొండితనంబు మీదనగు మోసమెరుంగవు । ఆప్తులెవ్వరే ?
అండజవాహనుండు శరణాగత రక్షకుండంచునిప్పుడే
దండమటంచు దుర్గిపురిధాముని చేరి భజింపుచిత్తమా ।

అంటూ ప్రతిపద్యములోను తన మనస్సుని ఇతర విషయాల మీదికి పోక ఐహిక సుఖాలకి ఆశపడక ఆముష్మికమైన ఆ శ్రీహరిని భజింపుమని చెప్పుకోవటం ఇందులోని ప్రత్యేకత.

ఈ శతకంలో

"…. …. దుర్గిపురిధాముని చేరి భజింపు చిత్తమా ।"
అని కొన్ని పద్యాలలోను.

"…. …. దుర్గిపురి మాధవుజేరి భజింపు చిత్తమా ।" అని కొన్నిట,

"…. …. దుర్గిపురి వాసునిచేరి భజింపు చిత్తమా ।"
అని కొన్ని పద్యాలలోను,

మకుటాలున్నాయి. అందుచేత ఈ శతకం చిత్త శతకమయ్యింది.

ధర్మములెల్లమాని తమదాస్యసుధర్మమే జేతు నన్యథా
కర్మము జేయ నేనసుచు గట్టి ప్రతిజ్ఞను నిశ్చయంబు చే
నిర్మల భక్తి చేత కరుణింపుమటంచును సుబ్బదాసు నే
మర్మము లేక దుర్గిపురి మాధవుజేరి భజింపు చిత్తమా ।

అంటూ సుబ్బదాసు శతకాన్ని ముగించాడు. అయితే "శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు" పేరుతో వెలసిన సుబ్బదాసు శతక సంపుటంలో పరిష్కర్తలు ఈ శతకంలో 114 పద్యాలు మాత్రమే ఇచ్చారు. సుబ్బాదాసు ఇతర రచనలలోని ఈ శతకంలో 119 పద్యాలున్నాయి. పరిష్కర్తలు కొన్ని పద్యాలను తొలగించటానికి కారణమేమిటో తెలియదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శతకంలో కూడా సుబ్బదాసు పద్య సంఖ్యను ఇవ్వలేదు. పూర్వ ప్రతులను బట్టి ఇందులో 119 పద్యాలున్నాయని భావించడం జరిగింది. శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు పేరుతో నున్న గ్రంథంలో లుప్తమైన పద్యాలు ఈ క్రింద యివ్వటం జరిగింది.

ఇందిరదేవి బాయకను యెప్పుడు కూరిమితోను గొల్చుచుం
యెందోదలదు నుంచి యతిప్రేమను యెత్తుచు యెత్తుచున్ కుచ
ద్వందమునందు జేర్చుచు ముదంబున చుంబన జేయుచుండు గో
విందుని సుందరాంఘ్రి యరవిందములెప్పుడు చూడవచ్చు యా
నందముతోను దుర్గిపురనాథుని జేరి భజింపు చిత్తమా ।

తర్కవిచిత్రశాస్త్రముల దక్కదు మోక్షరమాసతి మధు
శ్శర్కరమెక్కినట్టి హరిసంస్తుతి జేయుము జేయ జీవస
న్మార్గుడు గుర్రంకి చిత్తశిఖరంబున పెల్గును ముక్తికాంత సం
పర్కము జేయ దుర్గిపురిపాలుని జేరి భజింపు చిత్తమా ।

శమముఖ్యసత్యమెల్ల మనసావని యందు నిగుడ్చగా వినో
దమున జెలంగియాడగ ముదంబున యింద్రియబర్హిసంఘమున్
విమల సుషుమ్నదేశ వినువీథిని చిత్తమెరుంగులొప్పనోం
ఓమను వర్షము గురియగా ప్రణవాంబుద మ్రోతమ్రోగ నా
దము వినుచుండి దుర్గిపురిధామునిజేరి భజింపు చిత్తమా ।

కారణుడైన యీశుడెహకారము ప్రకృతియె సకారమీ
పూరుష ప్రకృతింగలసి బుద్ధికి మధ్యను బిందురూపమై
చేరినవల్ల హంసయని జీవునకు యుదయించెనామమీ
తీరుననున్న దుర్గిపుర దేవునిజేరి భజింపు చిత్తమా ।

మూలముఖ త్రిబంధముల మూలము బాగగ్రహించి నేర్పుతో
గాలియుగంబు సూర్యశశికంతల బోవగనీక కుండలిన్
మేలుకొనంగజేసి శిఖిమీదను చంద్రరసామృతాబ్ధిలో
చెలంగుచునుండు దుర్గిపురి శ్రీహరిజేరి భజింపు చిత్తమా ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పద్యాలన్నీ చిత్ర శతకంలో ఒక్కచోట కాకుండా అక్కడొకటి అక్కడొకటి ఉన్నాయి.

5 గోపాల శతకము :

ఇది 108 సీస పద్యాలతో రచింపబడిన శతకం. ఇందులో మొదటి 40 పద్యాలు భక్తి రసాత్మకాలు, తరువాతి 37 పద్యాలు నీతి బోధకాలు, మిగిలిన పద్యాలు భక్తి, నీతి, తాత్విక విషయాలతో కూడినవి. దీనిలోని ఎత్తుగీతిలోని చివరి రెండు పాదాలు

....
....
శ్రీరమాదేవిలోల । కౌశేయ చేల ।
భక్తజనపాల । దుర్గిగోపాల శీల ।

అనే మకుటంతో ఉన్నాయి. అన్ని సీస పద్యాలలోని ఎత్తుగీతులలోనున్న చివరి రెండు పాదాలు పైవిధంగానే ఉన్నాయి. పై రెండు పాదాలు మకుటంగా ఉన్నా అంత పెద్దపేరు శతకానికి ఉంచటానికి వీలు కాదు గనుక యిందులోనే "గోపాల" శబ్దాన్ని తీసుకొని దీనికి గోపాల శతకమని పేరు ఉంచి వుండవచ్చు.

ఈ శతకం సుబ్బదాసు యితర రచనల్లో "వేదాంత సారప్రబోధిని" పేరుతోనున్న గ్రంథంలో ప్రచురింపబడింది. అందులో సుబ్బదాసు పేర్కొన్న 108 పద్యాలు ఉన్నాయి. శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు పేరుతో మున్న సుబ్బదాసు శతక సంపుటంలో 107 పద్యాలు మాత్రమే వున్నాయి. యిందులో అదనంగా సుబ్బదాసు తన గురువుని స్తుతించిన రెండు కంద పద్యాలు యివ్వబడ్డాయి. ఈ కంద పద్యాలు "వేదాంతసార ప్రబోధిని"లో పూర్వం ముద్రణ పొందిన గోపాల శతకంలోలేవు. అందులో 45వ పద్యంగా ఈ క్రిందిది యివ్వబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధన సంపత్తిగలవాడు నధికారి
యవని యంతయు నేలు నతడు
కామాది శత్రువర్గజితుండు శూరుండు
శత్రువిజయుడాతండుకాడు
పరమధర్మంబు చొప్పరసిన ధర్మండు
కులధార్మికుడు ధార్మికుండుగాడు
మహిలోపలను కర్మత్యాగియె త్యాగియా
ధరణిలో నిరతాన్న దాతగాడు

తన్నుతా దెలసినను యాతండే పెద్ద
దొడ్డగానున్న యేండ్లు పైబడ్డగాడు
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల ।
భక్తజనపాల । దుర్గి గోపాల శీల ।

వేదాంతసార ప్రబోధినిలోని ఈ పద్యంతో సుబ్బదాసు గోపాల శతకంలోని పద్యాలు 108 సుబ్బదాసు తన గోపాల శతకంలో

శ్రీశైల వంశాబ్ధిశీతకరుడు తాత
దేశికామణిచేత దెలుపబడిన
తిరుమంత్రి యుగమంత్ర చరమ సుశ్లోకాను
సంధానుడ తవదాస్యధార్మికుడను
సిరిమామిళాన్వయ శరధిచంద్రుడ సుబ్బ
యాఖ్యనొందిన యట్టి వాడననఘ
గణ యతి ప్రాస లక్షణ కావ్య శబ్ది సం
గతులను సమరసిఘంటు లెరుగ

భక్తిచే నూట ఎనిమిది పద్యములను
చెప్పినానయ్య నన్నేలు చిత్తగించి
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల ।
భక్తజనపాల । దుర్గిగోపాలశీల ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచ్చిన ఈ పద్యం వలన ఈ శతకంలో 108 పద్యాలున్నట్లు తెలుస్తుంది. ఇవిగాక ఈ పద్యంలో తాను శ్రీశైల వంశమనే సముద్రానికి చంద్రుని వంటి తన గురువు తాతాచార్యుల చేత తిరుమంత్రము యుగమంత్రము మొదలైన విశిష్టాద్వైత విషయాలనుగ్రహించానని, తాను సిరిమామిళ్ళ వంశమనే సముద్రానికి చంద్రునివంటి వాడనని, సుబ్బయ్య అనే పేరుగలవాడనని తనకు గణ, యతి, ప్రాస, లక్షణ, కావ్య, శబ్ద మొదలైన విషయాలు తెలియవని అమరనిఘంటువు కూడా తెలియవని, అయినా 108 పద్యాలు భక్తితో చెప్పాను నన్ను దయతో చూడమని, దుగ్గి గోపాలుని ప్రార్థించాడు.

6 విచిత్ర శతకము :

ఇది శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు అనే పేరుతో నున్న సుబ్బదాసు శతక సంపుటంలో 122 పద్యాలతో మాత్రమే ఉంది. ఛందం కందం. కాని యిది సుబ్బదాసు రచనలు ముద్రించిన పూర్వ గ్రంథంలో 179 పద్యాలు గలిగి "నిఖిల విచిత్ర శతకము" పేరుతోవుంది.

"…. …. మాకళత్రనిఖిలవిచిత్రా ।" అని కొన్ని పద్యాలకు
"…. …. మాకళత్రసకలవిచిత్రా ।" అని కొన్ని పద్యాలకు

మకుటం వుంది. అందుచేత పూర్వం నిఖిల విచిత్ర శతకం అని పేరుంచారు. కాని శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు పేరుతో నున్న గ్రంథంలో విచిత్ర శతకమని మాత్రమే పరిష్కర్తలు ఈ శతకానికి పేరుంచారు.

పూర్వ ముద్రణలో ఉండి ఈ ముద్రణలో లేని పద్యాలను ఇక్కడ యివ్వటం వీలు కాదు గనుక ఉదాహరణకి కొన్ని పద్యాలు మాత్రమే యిక్కడ యివ్వటం జరుగుతుంది.

సుఖమనగా యజ్ఞంబగు
అఖమనగా పాపమునకును అమరును పేరున్
అఖిలమునకు సకలమునకు
నిఖిలము గద మాకళత్ర నిఖిల విచిత్రా ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలిచదువులనగ శ్రుతులె
చిలువల రేడనగ నాదిశేషునకొప్పున్
పులుగనగపక్షి చంద్రుడు
నెల యనగా మాకళత్రి నిఖిల విచిత్రా ।

అంటూ ఇలాంటి 47 పద్యాలు వ్రాశాడు సుబ్బదాసు. ఈ పద్యాలన్నిటిలో ఆంధ్రనామ సంగ్రహంలోలాగా పదాలిచ్చి వాటికి అర్థాలిచ్చాడు కవి. ఈ 47 పద్యాలు శతకంలో చివర యివ్వటం జరిగింది అందుచేతనే కాబోలు ఈ 47 పద్యాలను వదలి ముద్రించారు శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులలో పరిష్కర్తలు.

సుబ్బదాసు ఇతర రచనలతో యిచ్చిన నిఖిల విచిత్రి శతకంలో 132 వ పద్యంగా

కుతుకంబిది వెలలేని
పతకంబు విచిత్రనామపద్యములనెడి
రతనముల గూర్చి జెప్పిన
శతకంబిది మాకళత్ర సకల విచిత్ర ।

పై పద్యం వలన 179 పద్యాలున్న ఈ శతకంలో మధ్యలోనే ముగింపు సూచన ఇవ్వబడింది. దీని తర్వాతనే పదాలకు అర్థాలిచ్చిన పద్యాలు 47 ఉన్నాయి 179 వ పద్యంగా

కృతి సూత్రింబున నీగుణ
రతనంబులు గూర్చినాను రసికోత్తమవా
గ్యత పేరాశతోత్తర
శతకంబిది మాకళత్రి సకల విచిత్రా ।

ఈ పద్యంలోని వాగ్యత పేరశతోత్తరశతకంబిది." అన్నదాన్నిబట్టి నిఖిల విచిత్ర శతకంలో యిది ఉత్తర భాగమేమోననిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. శ్రీగోపాల శతకం :

కందములు నూట యెనిమిది
పొందుగ మీనామ కృతిని బూనితిచెప్పన్
నందతనయ కైవల్యము
జెందగ మదిగోరి దుర్గి శ్రీగోపాలా ।

అంటూ శతకారంభంలోనే కవి యిందులో పద్య సంఖ్యను చెప్పడం జరిగింది. ఈ పద్ధతి సుబ్బదాసు ఇతర శతకాల్లో కనిపించదు.

"శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు" అనే గ్రంథంలో పరిష్కర్తలు కేవలం 100 పద్యాలను మాత్రమే ఇవ్వటం జరిగింది. కవి తాను 108 పద్యాలు చెప్పానని శతకాదిన చెప్పినావీరు వినిపించుకోలేదు.

"…. …. …. దుర్గి శ్రీ గోపాలా ।" అనేది మకుటం గనుక ఈ శతకం శ్రీ గోపాల శతకంగా పిలవబడుతుంది.

హరిసుబ్బయాఖ్యదాసుడ
వరతిరుమంత్రార్థ భాగ్యవంతుడ తాతా
గురు శిష్యుడ, గృహనామము
చిరుమామిళ్ళవారు దుర్గి శ్రీగోపాలా । అంటూ

శతకాంతమందు కవి తన పేరు, తన ఇంటి పేరు, తన గురువు పేరు ప్రస్తావించాడు. ఈ శతకం కూడా భక్తి శతకమే.

శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు పేరుతో నున్న గ్రంథంలో పరిష్కర్తలు పూర్వ ముద్రణలో నున్న ఈ శతకంలోని ఎనిమిది పద్యాలను వదలి వేశారు. వారు వదలివేసిన పద్యాలు ఈ క్రింద ఇవ్వటం జరిగింది.

దేవాదిదేవ ముల్లోకా వి
భవంబులు గల్గి యవనీస్థలిలో
గోవులగాచుక బ్రతికే
జీవనమే మేల దుర్గి శ్రీ గోపాలా ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అందెలుగజ్జలు పాద
ద్వందమునను సంఘటించి తల్లికి బహు యా
నందమున ఘల్లు ఘల్లన
చిందులు ద్రొక్కుదువు దుర్గి శ్రీ గోపాలా ।

ఇందిరనయన చకోర
ద్వంద సుధాకర మహాప్రదాన మునిగణ
నంద మీదాస్య రీతినె
జెందితి నేమరకు దుర్గి శ్రీ గోపాలా ।

హరిభక్తులతో వైరము
చెరుపు సుమా । కవితో నృపుతో చెలికానితో స
ద్గురునితో మునీశ్వరునితో
సిరిగల నరులతోటి దుర్గి శ్రీ గోపాలా ।

నీనామస్తుతితో సరి
గానోపవు దాన శౌచ క్రతు వ్రతగంగా
స్నాన ఉపాధ్యానము కా
శిని వసించుటలు దుర్గి శ్రీ గోపాలా ।

వేద వినుతాయ హరి దా
మోదర కృష్ణాయ దేవముని వినుతాయా
మేదిని సతిపతి నవతుల
శీదళ ధామాయ దుర్గి శ్రీ గోపాలా ।

భూరమణీమణీ రమణ
ధరారమణీ రమణ సత్యరమణీ రమణా ।
శ్రీ రమణీ మణిపతి ల
క్ష్మీ రమణీ రమణ దుర్గి శ్రీ గోపాలా ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలాదుర్జన యాచవ
బాలాక్ష్మపాల భక్తపాలన శీలా ।
పాలించవయ్య కాంచన
చేలా తడవేల దుర్గి శ్రీ గోపాలా ।

ఈ పద్యాలు శ్రీ గోపాల శతకంలో అక్కడక్కడా ఉన్నవి. వీటితో శ్రీ గోపాల శతకము 108 పద్యాలు కలిగి సంపూర్ణమైంది.

8. భక్తవశవర్తి శతకము :

ఇది 108 పద్యాలు గల శతకం. కవి యిందులో తేటగీతిని ఛందస్సుగా ఎన్నుకోవటం విశేషం. తాను చెప్పదలచుకొన్న తాత్త్విక విషయాలకు తేటగీతి ఒదిగినంతగా యితర ఛందాలు ఒదగవనే భావంతో కవి దీనిని ఎన్నుకొని ఉండవచ్చు. ఈ ఛందస్సులో మిగిలిన ఛందస్సుల కన్నా నియమాలు తక్కువ. అందు చేతనే ఇది భావప్రకటనికి సులువుగా ఉంటుంది. సుబ్బదాసు ఇందులో భగవంతుని అవతార వర్ణన, వాయు పంచకం, అగ్ని పంచకం, ఓంకార స్వరూపం మొదలైన తాత్విక విషయాలు చక్కగా వివరించాడు.

భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి । అనేది మకుటము. ఇది తేటగీతి నాల్గవ పాదం. కవి యిందులో ముక్తి పొందే మార్గాన్ని తెలుపుతూ చివరి పద్యం రచించాడా అనటానికి అధారంగా ఈ క్రింది పద్యం శతకాంతంలో ఇవ్వబడింది.

మనము చేసిన పనులెల్ల మనము చేయ
మనెడు మర్మంబునెరుగుటే మంచి యుక్తి
అదియె మోక్షంబు కైవల్యమదియెముక్తి
భక్తవశవర్తి దుర్గి గోపాల మూర్తి ।

వేదాంతసార ప్రబోధిని పేరుతో నున్న గ్రంథంలో ఈ శతకం 108 తేటగీతులతో ముద్రించబడి ఉండగా శ్రీ చిరుమామిళ్ళ సుబ్రహ్మణ్య కవి కృతులు పేరుతోనున్న గ్రంథంలో 99 తేటగీతులు మాత్రమే ఇవ్వటం జరిగింది. దీనిలో లేని తేటగీతులు క్రింద యివ్వటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూల జాలంధరోడ్యాణములను బంధ
త్రియము పాయుగకోరు స్తనములందు
యుండుట నెరింగి చక్కగానుంచవలయు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

చేయకుంటేమి కర్మము చేసితేమి ।
త్యాగిగాకను తామనోత్యాగి యైతే
చేయకుంటేమి కర్మము చేసితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

చదవకుంటేమి శాస్త్రముల్ చదివితేమి
తెలియజాలక సారంబు దెలుసుకొంటె
చదువకుంటేమి శాస్త్రముల్ చదివితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాల మూర్తి ।

విడవకుంటేమి మొలగుడ్డ విడచితేమి
భ్రిమలచే కట్టు బడియుండి భ్రమలమాని
విడువకుంటేమి మొలగుడ్డ విడచితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాల మూర్తి ।

చెప్పకుంటేమి తత్త్వముజెప్పితేమి
తన్నుతాదెలియలేకను తన్నుదెలిసి
జెప్పకుంటేమి తత్వముజెప్పితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

కలగకుంటేమి భాగ్యంబు గలిగితేమి
తృప్తిలేనట్టివానికి తృప్తుడైతే
కలగకుంటేమి భాగ్యంబు గలిగితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చావకుంటేమి భువిలోన చచ్చితేమి
తాతరించగ లేకున్న దాతరించి
చావకుంటేమి భువిలోన చచ్చితేమి
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

తూరిమితో గూడుకొని యహంకారపాన
ముక్కు గంధంబు పాయువు మూడు రెండు
పృధ్వి పంచకమనగను పేరువడశె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

తనువులో నున్న బుద్ధియు దాన వాయు
కనుట రూపంబు పాదముల్ గలశి యేను
అగ్ని పంచకమనుచును యనగ బడియె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి ।

ఈ పద్యాలతో సుబ్బదాసు భక్తవశవర్తి శతకము సంపూర్ణంగా లభించినట్లే ఇందులో సుబ్బదాసు గీతమాలికలు రచించటం విశేషం. ఇది పూర్తిగా తాత్త్విక శతకం.

ఇది సుబ్బదాసు శతకాలను గురించిన స్థూల పరిచయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలు – భక్తితత్త్వం :

"భజ్" ధాతువునుండి నిష్పన్నమైన శబ్దమే భక్తి. ఈ శబ్దాన్ని పలువురు పలురకాలుగా నిర్వచించారు.

"సాతస్మిన్ పరమప్రేమరూపా"[1] .... అని నారదభక్తి సూత్రాల్లో చెప్పబడింది. పరమప్రేమరూపమయింది భక్తి అని దీని భావం. ఈ ప్రేమ స్త్రీ పురుషులయందు కనిపించే ప్రేమగాదు. ఇందులోని పరమ శబ్దం వలన ఐహికేతర మైంది ప్రేమ. ఇది భగవంతునికి భక్తునికి మధ్య వున్న సంబంధం.

"అన్యాభిలాషితాశూన్యం జ్ఞానకర్మాద్యనావృతమ్
అనుకూల్యేన కృష్ణానుశీలనా భక్తిరుత్తమా"[2]

అంటూ నారద భక్తిసూత్రాల్లో భక్తిరసామృత సింధువు నుండి పై శ్లోకం ఉద్ధృతం చేయబడింది.

అన్యాభిలాషలేనిది, జ్ఞానకర్మాదులచే అచ్ఛాదితము కానిది పూర్తిగా అనుకూల భావనలతో శ్రీ కృష్ణుని అనుశీలనము చేయునది భక్తి.
అని శ్లోకానికి భావం యివ్వబడింది. కనుక ప్రతిఫలాపేక్షరహితంగా భగవంతుని చేరటానికి నిరంతరము చేసే కృషి భక్తి అని చెప్పవచ్చు.

ఈ భక్తితత్త్వాన్ని సుబ్బదాసు తన శతకాల్లో వివరించిన తీరు ఇక్కడ పరిశీలించడం జరుగుతుంది. సుబ్బదాసు రచనలన్నీ భక్తి, భావ శబలితాలే. శతకాలవిషయం వేరే చెప్పాల్సిన పనిలేదు. శతకాల్లో శ్రీ దుర్గిపురీశ శతకం నీతి శతకం అయినా దాని మకుటం శ్రీ దుర్గిగోపాలుని సంబుద్ధి. అట్లాగే భక్తవశవర్తి శతకం తాత్త్విక శతకమైనా అందులోని ముఖ్యవిషయం పరోక్షంగా భక్తే.

---

1. నారద భక్తి సూత్రములు, అనువాదము, దొడ్ల వెంకటరామిరెడ్డి, పు–10,
2. ,, ,, ,, పు–19.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తుడు భగవంతుని ఆరాధించే విధానం రెండు రకాలుగా ఉంటుంది. 1. సాకారపూజ, 2. నిరాకారపూజ. సాకారపూజని సగుణపూజ అని, నిరాకార పూజని నిర్గుణపూజ అని పిలవటం పరిపాటి. సాధకుల్లో ప్రారంభకులకు అలంబన మైనదే సాకారపూజ. సాధకులలో చివరి అంతస్తుకు చేరినవారు నిరాకార పూజ అంటే నిర్గుణపూజ చేస్తారు. సాకారపూజలో భాగమే ప్రతీకోపాసన అదే ప్రతిమో పాసన. సాధకుల్లో సాకారపూజకు చెందినవాడు సుబ్బదాసు. అందుకు శ్రీ గోపాల శతకంలోని ఈ క్రింది పద్యమే నిదర్శనం.

నిర్గుణరూపుగా నిన్ను ధ్యానించుట
దుఃఖకరంబతి దుర్లభంబు
భక్తులకొరకు సంభవమైన మీకథా
శ్రవణంబు కీర్తన స్మరణసేవ
దాస్యంబు సఖ్యమాత్మని వేదన వంద
నార్చనములు నివి నవవిధములు
భక్తిమార్గములు తప్పక నాచరించుచు
ఇతర దేవతలను నెంచబోక

చేసికర్మంబు మీకును జేర్చినట్టి
భక్తిశ్రేష్ఠంబు నిర్గుణభక్తికంటె
శ్రీరమాదేవిలోల। కౌశయచేల,
భక్తజనపాల। దుర్గిగోపాలశీల। శ్రీగోపాల - 95 వ.

ఇందులో సుబ్బదాసు నిర్గుణ భక్తి దుర్లభము, దుఃఖకరమని, ఏ ఇతర దేవతల స్మరింపక నవవిధ భక్తుల మిమ్మల్ని పూజించటం నిర్గుణ భక్తికంటే శ్రేష్ఠమైనదని భక్తజనపాలుడైన దుర్గి గోపాలునికి విన్నవించుకోవటం కనపడు తుంది. అట్లాగే భగవంతుని చేరటానికి అన్నిపద్ధతులకన్నా భక్తి పద్ధతే మేలంటూ ఈ క్రింది పద్యంలో వివరించిన తీరు గమనింపదగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రతములవలనను క్రతువులవలనను
దానంబువలనను తపమువలన
కర్మంబువలనను ధర్మంబువలనను
శాంతంబువలనను చదువువలన
జపములవలనను శౌచంబువలనను
ఆచారములను సదగ్నిక్రియల
యోగంబువలనను త్యాగంబువలనను
స్నానంబువలనను సంధ్యవలన

చిక్కబోదువే భక్తిని జిక్కినట్లు।
తామరసనేత్ర। భక్తబాంధవుడవీవు
శ్రీరమాదేవిలోల। కౌశేయచేల।
భక్తజనపాల। దుర్గిగోపాలశీల। గోపాల - 101 ప.

దుర్గి గోపాలుడు వ్రతముల వలన, క్రతువుల వలన, జపముల వలన, యోగంబుల వలన లభించడని, భక్తి ఒక్కటే అతడ్ని పొందటానికి సరియైనదని భగవంతుని చేరుకోటానికి భక్తి యొక్క అవశ్యకతను చక్కగా వివరించాడు.

భక్తి విషయంలో సుబ్బదాసుకున్న నిశ్చితాభిప్రాయం ఇది. అట్లాగే కవిత్వం విషయంలో కూడా సుబ్బదాసు అభిప్రాయాన్ని మనం కేశవ శతకంలోని ఈ క్రింది పద్యం వలన తెలిసికోవచ్చు.

సరసవచో చమత్కృతి నసాధ్యపుయుక్తులతో రచించినన్
హరికృతిలేని కావ్యములు అందముగా భువి మెచ్చబోదు శ్రీ
కరములుగావు జీవితము గల్గకయుండు శవంబుకున్మహా
భరణములెన్ని గల్గిన ప్రభాపరిపూర్ణతగల్గు? కేశవా। కేశవా-70 ప.

శవానికి ఎన్ని ఆభరణాలు పెట్టినా అవి సశోభితంగా ఉండదని, అట్లాగే కావ్యాలు వక్రోక్తులతో, అలంకారాలతో రమ్యంగా రచించినా, అందులో శ్రీహరికి సంబం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధించిన వస్తువులేకపోతే దానిని ఎవరూ మెచ్చరని అది ఎక్కువ కాలం నిలువదని సుబ్బదాసంటాడు. ఇది కవిత్వం విషయంలో సుబ్బదాసు తన అభిప్రాయాన్ని వెలువరించిన పద్ధతి.

సుబ్బదాసు తన శతకాల్లో భక్తిశతకాల్లోని ముఖ్యలక్షణాలైన భగవంతుని నామగుణ కీర్తనం, ఆర్తత్రాణ పరాయణత్వం, పశ్చాత్తాప ప్రకటనం, కపటభక్తి నిరసనం మొదలైన లక్షణాలు వివరించాడు

సుబ్బదాసు శతకాల్లో పెక్కుచోట్ల దుర్గి గోపాలుని నామగుణ కీర్తనం మనకు కనబడుతుంది. అన్నింటిని ఇక్కడ ఉదాహరించటానికి వీలుబడదు గనుక ఒకటి రెండు పద్యాలు ఇక్కడ ఉదహరించటం జరుగుతుంది. ఈ క్రింది పద్యం నామకీర్తనానికి చక్కని ఉదాహరణ.

కృష్ణ! హరే! మురారి! హరి! కృష్ణ! రమాపతి! కృష్ణ! కృష్ణ! శ్రీ
కృష్ణ! ముకుంద! ఛత్రధర! కృష్ణ! గదాధర కృష్ణ! రుక్మిణీ
కృష్ణ! జగత్పతీరమణ కృష్ణ! చరాచర వాస కృష్ణ! యో
కృష్ణ! యటంచు దుర్గిపుర కృష్ణుని జేరి, భజింపుచిత్తమా! చిత్త-2 ప.

దుర్గి గోపాలుని గుణ కీర్తనముల యొక్క గొప్పతనాన్ని సుబ్బదాసు వర్ణించిన తీరు గోపాల శతకంలోని ఈ క్రింది పద్యంలో విశేషంగా వుంది.

ఘనవిపద్గాఢాంధకారరరంబునకు సూర్య
కిరణముల్ మీగుణకీర్తనములు
కలుష సంచితకాలకాకోదరములకు
కేకులు మీ గుణకీర్తనములు
తాపత్రయామత్త దంతావళులకును
కేసరుల్ మీగుణకీర్తనములు
సకల పాపాటవీ సముదయంబులకగ్ని
కీలలు మీగుణకీర్తనములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధురములు పాపసంచితకుధరములకు
కీర్తనీయమే మీగుణ కీర్తనములు
శ్రీరమాదేవిలోల। కౌశేయచేల
భక్తజనపాల। దుర్గిగోపాలశీల గోపాల-104 ప

అపదలనే అంధకారాలకు సూర్యకిరణాలని, లోభాలనే కాలసర్పాలకు నెమళ్ళని, తాపత్రయమనే మదపుటేనుగులకు సింహాలని, పాపాలనే అడవికి అగ్నికీలలని గోపాలుని గుణ కీర్తనములను గొప్పగా వర్ణించాడు సుబ్బదాసు.

గోపాలకృష్ణుని గుణాలను వివరించే పద్యాలు కొల్లలు అందులో ఒ పద్యాన్ని ఇక్కడ ఉదాహరించడం జరుగుతుంది.

మొదట నరరూపకత్వమును, మూర్తినియంతట, వ్యాపకుండునై
పిదపను, వేషభాషలును పెంచి సుధాంబుధి పవ్వళించి స
ప్మదమున గొల్లడై ధరను మానవ వేషము దాల్చినట్టి యా
సదమలరూపు దుర్గిపురిసామినిచేరి భజింపుచిత్తమా। చిత్త - 46 ప

మొదటి రూపంలేదని తరువాత మూర్తినిపొంది, అంతటా వ్యాపించి పాలసముద్రం మీద పవళించి మానవ అవతారాలు ఎత్తావని దుర్గిగోపాలుని గుణాలను సుబ్బదాసు చక్కగా వర్ణించాడు.

భక్తి శతకాల్లో ఉండే మరో ముఖ్యలక్షణం అర్తత్రాణ పరాయణత్వం. ఇందులోకవి ఆర్తులకు భగవంతుడు చేసిన సహాయాన్ని వర్ణిస్తాడు. ఆపదలో వున్న భక్తులను ఆదుకోవటం భగవంతుని లక్షణం. అతడు గజేంద్రుని, ప్రహ్లాదుని, కుచేలుని, ద్రౌపదిని మొదలైనవారిని ఆపదలనుండి కాపాడి రక్షించాడు. ఈవిష యాన్నే సుబ్బదాసు దుర్గి గోపాలునికి గుర్తుచేస్తూ శబరీ, కుచేలుడు మొదలైనవారు వారివారి శక్తికొలది నీకు ఇచ్చుకున్నారు వారిని బ్రోచావు కాని నేను మాత్రం ఏమి ఇవ్వలేను అయినా నన్ను ఏలవలసిన బాధ్యత నీకుందని నిలదీస్తాడు ఈ క్రింది పద్యంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనములో నిల్పి మరి కుచేలుడు
పిడికెడటుకులొసంగెను ప్రేమతోడ
చప్పరించినపండ్లు శబరినీకర్పించె
సాదమొసగిరి విప్రసతులు నీకు
పాయకుండును మంచి పటములర్పణజేసె
గోరిగంధంబిచ్చె కుబ్జనీకు
మాలికుండను పుష్పమాలనొసంగియు
ముక్తికేగిరి వారు ముదముతోడ

ఏమి ఈయను శక్తినాకేమిలేదు
ఇపుడు నిర్హేతుకముగ నన్నేలపలయు
శ్రీరమాదేవిలోల। కౌశేయచేల
భక్తజనపాల। దుర్గిగోపాలశీల। గోపాల - 98 ప.

సుబ్బదాసు తన శతకాల్లో అనుతాప ప్రకటనకూడా చాలా చక్కగా చేశాడు. అతడు పశ్చాత్తప్తుడై వ్రాసిన పద్యాలు కడురమ్యంగా ఉంటాయి. తను తెలిసో, తెలియకో అనేక పాపాలు చేశానని, పాపాత్ముడనవి కనుక క్షమించి ముక్తి నొసగమని దుర్గిగోపాలుని వేడుకుంటూ చెప్పిన ఈ క్రింది పద్యం గమనింపగింది.

చంచలచిత్తుడన్ విషయసంగతుడన్ బహుపాతకంబులన్
మించినవాడ నేపరులమేలు సహించనివాడ కర్మముల్
త్రెంచెడి యుక్తినేరకను దీనుడనై మిము నాశ్రయించి ర
క్షించుమటంచు వేడితిని శ్రీహరికృష్ణ రమేశ కేశవా। కేశవ - 2 ప.

తానెంతో నికృష్టుడనని, పతితుడ్నని, పామరడ్నని, మతిలేనివాడ్నని దుష్టబుద్ధినని, యిలాంటి దుర్లక్షణాలతో ఉన్నానని నన్ను ఈ స్థితినుండి కాపాడి ఎల్లప్పుడూ రక్షించవలసిందనే తన ఆరాధ్య దైవమైన దుర్గి గోపాలునికి విన్న వించుకోవటం శ్రీ గోపాల శతకంలోని ఈ క్రింది పద్యంలో అందంగా చెప్పాడు సుబ్బదాసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతితుడను పామరుండను
మతిహీనుడ కల్మషుడను మత్తుడ జడుడన్
సతతంబు నన్ను బ్రోవవె
క్షితిసుత సంహార దుర్గిశ్రీ గోపాలా । శ్రీ గోపాల - 85 ప.

సుతులు, కళత్ర బాంధవులు అస్థిరమని తెలిసికోలేకపోయాను తెరచాటు నుండి అదే బొమ్మల్లాగా సంపదలు శాశ్వతంగాదని తెలిసికోలేకపోయాను ఈ సంసారమనేటటువంటి రొంపిలో పడ్డాను నీ కొంపన చేరు చున్నాను కనుక నన్ను రక్షించవలసింది అని కృష్ణుని వేడుకొనే, కేశవ శతకంలోని క్రింది పద్యం సుబ్బదాసు విరక్తి ప్రకటనానికి ఒక మచ్చుతునక.

కంపనుబిడ్డ వాయసముకై వడిక్షీణబలంబు గల్గియున్
రొంపినిబడ్డ గోవుగతి రూఢికినెక్కక భౌతికమ్ము నీ
కొంపనుజేరి కామమద కోపముల కడునాచ్చి నన్ను ర
క్షించుమటంచు వేడితిని శ్రీహరికృష్ణ రమేశ కేశవా । కేశవ-27ప.

నవవిధ భక్తుల్లో దాస్య భక్తి ఒకటి. ఈ భక్తిని ఆధారంగాజేసికొని సుబ్బదాసు రచించిన ఈ క్రింది పద్యం ఆతని భక్తిభావ శబలతకి నిదర్శనం.

కమలజాతల్లితో కలహంబునాకును
సిద్ధించనేమొ । మీసేవవలన
చానాచరించు మీదాస్యంబునేజేయ
బూనితి నాతోడబోరునిజము
తల్లితోబోరుము తగదంచు మీసేవ
వదల నీవునుభక్తవత్సలుండవు
గావున నాయందెగల్గు మిక్కిలిప్రేమ
శౌర్యనుపాదరింపంగబోవు
పక్షివాహన నీవునాపక్షమైన
శ్రీరమాదేవినన్నేమిచేయగలదు
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల ।
భక్తజనపాల । దుర్గిగోపాలశీల । గోపాల - ౯౬ ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మీదేవి నాకు తల్లి. ఆమె మీకు చేసే సేవ నేను చేస్తే ఆమెకు నామీద కోపం రావచ్చు. తల్లితో తగవు మంచిదికాదని నేను మీసేవ చేయటం మాత్రం మాను కోను. ఎందుకంటే నీవు భక్తవత్సలుడవుగనుక నన్నే ఆదరిస్తావు. నీవు నావక్షన ఉంటే తల్లి కోపం నన్నేమి చేయగలదు? అంటూ దుర్గి గోపాలునిమీది సేవా భావాన్ని రమ్యంగా వర్ణించాడు సుబ్బదాసు.

భక్తి శతక లక్షణాలలో కపటభక్తిని నిరసించటంకూడా ముఖ్యంగానే భావించారు భక్తి శతక కర్తలు. కొందరు స్వచ్ఛమైన హృదయాన్ని కళంకిత మొనర్చుకొని జప ధ్యానాదులు తీర్థయాత్రలు, పుణ్య కార్యాలు చేస్తుంటారని ఈ విధంగా మనసొకచోట ధ్యాస మరొకచోట వారికుంటుందని ఇది సరియైన భక్తి కాదని సుబ్బదాసు అభిప్రాయం.

కపటవేషధారణమొనర్చి మెడలో రుద్రాక్షమాలలు, తులసిమాలలు ధరించి శరీరమందు భస్మము, త్రిపుండ్రములు ధరించి నానావేషములు వేసి ఉదయం నుండి సాయంకాలం వరకు భక్తులై లోకులను మోసగించేవారుంటారు. అలాంటి దొంగభక్తులను సుబ్బదాసు ఈ క్రింది పద్యంలో చక్కగా విమర్శించాడు.

గంగాధరు గనకను దు
స్సంగుండై తిరుగువాడు శైవుండగునా?
దొంగ పసువు మెడగిట్టిన
దుంగవలెను లింగమున్న దుర్గిసరీశా! శ్రీదుర్గి-శి. ప.

మెడలో లింగకాయ ధరించినంతమాత్రాన అతడు శివభక్తుడు కాదని అది దొంగ పశువు మెడలో కట్టిన గుదిబండను తలపింపజేస్తుందని సుబ్బదాసు చేసే విమర్శ చాలా నిశితంగావుంది.

ఉపవాసాలవలన, తీర్థయాత్రల వలన, యజ్ఞయాగాది క్రతువుల వలన, భార్యాబిడ్డలను వదలి దిగంబరులై తిరిగినందువలన వారికి వచ్చేదేమియు లేదని చెప్తూ, దుర్గి గోపాలుని కీర్తనామృతము వలన సర్వమూ వనగూడునని ఈ క్రింది పద్యంలో చక్కగా తెలియజేస్తాడు సుబ్బదాసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశనంబులను మాని కృశియించి దేహముల్
ఉపవాసముల డస్సియుండువారు
గృహకృత్యములు మాని బహుప్రయాసల నొంది
తీర్థయాత్రికులకునై తిరుగువారు
కాముకులై పేరుసోమయాజులమంచు
మేకమాంసములు మెక్కువారు
సతిని బిడ్డలను పోషణ చేయుటలు మాని
దిసిమొలలై భువి దిరుగువారు

అతిమధురమగు మీకీర్తనామృతంబు
గ్రోలు వారిశతాంశము బోలగలరె
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల ।
భక్తజనపాల । దుర్గి గోపాలశీల । గోపాల-103 ప.

అంటూ దుర్గి గోపాలునియొక్క కీర్తనామృతానికి మించినటువంటిది మరి ఏదీ లేదని ఉపవాసాదులు చేసేవారు భగవంతుని కీర్తించేవారిలో శతాంశమునకు కూడా సరిరాదని సుబ్బదాసంటాడు.

సుబ్బదాసు తన శతకాలలో భక్తి శతక లక్షణాలను చక్కగా పొందుపరచి పండిత పామర రంజకంగా భక్తి తత్త్వాన్ని బోధించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలు - నీతిబోధ :

కావ్య ప్రయోజనాలు ఆనందమూ, ఉపదేశము అని ఆలంకారికులు అంగీక రించిన విషయమే. అయితే శతకాలు కావ్యాల క్రిందికి వస్తాయా ? అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. శతకాలు కావ్యాలుగా పరిగణింపబడినా, పడకపోయినా కావ్య ప్రయోజనాలయిన ఆనందము, ఉపదేశము శతకాలవలన కూడా కవులు సాధించారు. ఉదాహరణకు భక్తిశతకాలను తీసుకుంటే భక్తిశతకాల్లోని భక్తిభావం పాఠకునికి ఆనందాన్ని కలిగిస్తూనే పాఠకుడ్ని ఐహిక విషయాలకు జీవితాన్ని వెచ్చించక భగవంతునియందే లగ్నమైన మనస్సుకల్గి సన్మార్గాన పయనించమని ఉపదేశిస్తున్నాయి. ఈ విధంగా మనకు శతకాల్లో కూడా కావ్యాల్లో ఆశించిన ఫలితాలు కన్పిస్తున్నాయి.

భక్తిశతకాల్లోనే ఉపదేశం మనకున్నప్పుడు ఇక నీతిశతకాల్లో దాన్ని గురించి వెతకాల్సిన పనిలేదు. నీతిశతకాలు పూర్తిగా మానవునికి హితబోధ చేసి వారిని సక్రమ మార్గంలో నడిపించటానికి ఉద్దేశింపబడినవి.

అందుచేత ముందుగా నీతి అంటే ఏమిటో పరిశీలించి తదనంతరం సుబ్బదాసు శతకాలలోని నీతిబోధను వివరించడం జరుగుతుంది.

"సంఘ సమష్టికిని, తదంశమైన వ్యక్తికిని భిన్న భిన్న వ్యక్తులకును గల ప్రవర్తన సామరస్యము, అనుగుణ్యము నీతి యనబడును" [1] అని దువ్వూరి రామిరెడ్డిగారు నీతిని నిర్వచించారు.

పింగళి లక్ష్మీకాంతం గారు "దేశ కాల మత సంఘములకు లోబడి ప్రవర్తిల్లు సదాచార సూత్రము నీతి" [1] అని నీతిని నిర్వచించారు. అట్లాగే "నీయతే అనయా యితి నీతిః" [2] అని పాణినీయంలో నీతిని గురించి వివరణ

1. కవికోకిల గ్రంథావళి, సంపుటం-4, దువ్వూరి రామిరెడ్డి, పు-64

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంది. ఈ విధంగా పలువురు నీతిని గురించి నిర్వచించినా మానవసమాజాన్ని దేశ కాల పాత్రాదులకనుగుణంగా సక్రమ మార్గంలో నడిపించడానికి కావలసిన ముఖ్య సూత్రాలను నీతిగా మనం పేర్కొనవచ్చును.

నీతులు ఒక కాలాన్ని దేశాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్పినవైనా అవి విశ్వజనీనతను సాధించే అవకాశం లేకపోలేదు. అందుచేతనే శతక కవులు వేల సంవత్సరాలకు పూర్వం తమ శతకాల్లో చెప్పిన నీతులు ఇప్పటికీ మన సమాజంలో జీవించి ఉండటానికి కారణం.

అన్ని నీతి శతకాల్లో సామాన్యంగా కుటుంబ, సమాజ, ప్రభుత్వ పరమైన నీతులు చోటుచేసుకుంటాయి. ఈ మూడు విషయాలు మానవుని దైనందిన జీవితానికి సంబంధించినవే. సుమతి, భాస్కర, వేమన శతకాలు మంచి నీతి శతకాలు. వాటిలో పై విషయాలను గురించి ఆయా శతకకర్తలు చక్కని నీతి బోధ చేశారు.

సుబ్బదాసు విషయానికొస్తే సుబ్బదాసు రచించిన ఎనిమిది శతకాల్లో శ్రీ దుర్గిపురీశ శతకము ఒక్కటే నీతి శతకము. ఇతడు రచించిన గోపాల శతకంలో సుమారు 40 నీతి పద్యాలు ఉన్నాయి. మిగిలిన శతకాల్లో అక్కడక్కడా మనకు నీతి పద్యాలు కన్పిస్తాయి. నీతికి భక్తికి పోరాని సంబంధం ఉన్నందు వలననే భక్తి శతకాల్లో కూడా మనకు నీతి పద్యాలు కనిపిస్తున్నాయి.

సుబ్బదాసు తన శతకాల్లో చేసిన నీతిబోధ ఇక్కడ వివరించటం జరుగుతుంది.

కుటుంబనీతి :

కుటుంబంలో భార్య, పిల్లలు, తల్లిదండ్రులు, సోదరులు వుంటారు. వారి యెడల మనం ప్రవర్తించాల్సిన విధాన్ని తెలిపేదే కుటుంబనీతి.

---

1. సాహిత్య శిల్ప సమీక్ష, పింగళి లక్ష్మీకాంతం, పు - 85.
2. పాణినీయమ్, అధ్యాయం - 3, అనువాకం - 3, సూత్రం - 9.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రులను ఆదరించకుండా వారిని నిర్లక్ష్యం చేసే వారున్నారు. కని పెంచిన తల్లిదండ్రులకు వారు అన్నపానాదులు ఇవ్వరు. ఇలాంటి వారిని సుబ్బదాసు గర్హించిన తీరు గమనింపదగింది.

కుడిపింపబోక అన్నము
పడద్రోయుచు దుఃఖ వార్థి బాధలు గుడిపే
కొడుకును కొడుకనవలెనా?
దుడుకనవలెగాక వాని దుర్గిపురీశా। శ్రీదుర్గి - 5 ప.

అని తల్లిదండ్రులను జూడని తనయుడ్ని గర్హించాడు సుబ్బదాసు.

కలసి మెలసి ఉండవలసిన కుటుంబంలో కలతలు ఉండరాదని సోదరుని భార్య తల్లితో సమానమని పెద్దలు సూచించారు. అయితే వాలి, సుగ్రీవుని భార్యతో కాపురము చేశాడు. దానికి ఫలితం రాముని చేతిలో మరణించాడు. ఈ విషయాన్ని సుబ్బదాసు చాలా తీవ్రంగా రాజాజ్ఞలాగా ఈ క్రింది పద్యంలో వివరించిన తీరు గమనింపదగింది.

పాపంబు చెలచు। అట్టిది
యా పద్ధతి నడువరాదు। అనుజునిసతితో
కాపురముచేసి రాముని
తూపునబడి చచ్చె వాలి। దుర్గిపురీశా। శ్రీదుర్గి - 91 ప.

అంటూ సోదరుని భార్యతో అక్రమసంబంధం మంచిది కాదని కుటుంబనీతికి మంచి ఉదాహరణ యిచ్చాడు.

కుటుంబాన్ని మించి నీకు మరొకచోట సుఖం లభించదని, నీవు కుటుంబలోనే వుంటూ ఆముష్మిక విషయాలలో ఆసక్తి గలిగి వుండవచ్చని చెప్తూ కుటుంబంలో తల్లి, తండ్రి మనకు ఎలాంటివారో వారికి ఎలాంటి ప్రాధాన్యముందో తెలియజెప్పే ఈ క్రింది పద్యం వలన మనకు కుటుంబంలోని ప్రతి వ్యక్తి మీద గౌరవం ఏర్పడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సత్యంబు తనతల్లి, జనకుడే జ్ఞానంబు
ధర్మంబు తన యన్నదమ్ములరయ,
అంతఃకరణ తనకాప్తుండుగాదగు
శాంతంబు తనపత్ని, క్షమసుతుండు,
షడ్బాంధవులు వీరు జనులకందరికిని
ఎరుగక యటువంటి యిష్టసఖుల
దాసిన తనకును వచ్చునే మోక్షంబు
.... గోపాల - 46 ప

అంటూ కుటుంబం యొక్క ఔన్నత్యాన్ని చక్కగా వివరించాడు సుబ్బదాసు.

సామాజిక నీతి :

సమాజ నీతిలో ఎన్నో విషయాలు చేరతాయి. ఇందులో ముఖ్యంగా, ఇతర విషయాలు ఎన్ని ఉన్నా స్త్రీలు, ధనము ప్రముఖపాత్ర వహిస్తాయి. ఈ రెండు విషయాలను నీతిశతక కర్తలు ఎక్కువగా ప్రస్తావించటం మనకు కనబడుతుంది. ప్రస్తుతం స్త్రీల విషయంలో సుబ్బదాసు చేసిన నీతిబోధ వివరించి తదనంతరం ఆర్థిక విషయాలలో అతని నీతిబోధను పరిశీలించటం జరుగుతుంది.

వేశ్యను పొందిన విత్తంబు హరియించు
దాసిని పొందిన ధనము పరువు
హరియించు విధవతో మరుకేళి జేసిన
ధన మాన మాయువుల్ తగిలిపోను
పరసతితోను సంపర్కంబు చేసిన
ధన మాన మాయువుల్ తగిలిపోను
పుణ్యంబులన్నియు పొలసి సిద్ధంబుగా
దారిద్ర్యమును చిన్నతనపుచావు
ప్రాప్తమును జెందు నరుడు నీపగిది దెలిసి
నిలిచియుండిన వాడెపో నీతిశాలి
శ్రీరమాదేవిలోల కౌశేయచేల
భక్తజనపాల। దుర్గిగోపాలశీల। గోపాల - 64 ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విధంగా పరస్త్రీ సంగమం వలన కలిగే అనర్థాలను చక్కగా మనసుకు హత్తుకొనేటట్లు వివరించాడు సుబ్బదాసు.

పరస్త్రీ సంగమం విషయంలోనే వేరొకచోట మరికొంచెం తీవ్రంగాచెప్పటం కనబడుతుంది.

....
స్త్రీలఁజూచిన యపుడె చిత్తవైకల్యంబు
తగిలనయప్పుడె ధనము బాయు
పొలతులతోడ సంభోగంబు జేసిన
పాపంబు శీఘ్రమే ప్రాప్తమగును

నీగుణంబుచేతను నింతులెల్ల
నవని ప్రత్యక్షరాక్షసులనగవలెను
.... గోపాల - 63 ప.

ఈ పద్యంలో స్త్రీల విషయంలో సుబ్బదాసు చెప్పిన విషయం స్త్రీల యెడల సుబ్బదాసుకి సరియైన అభిప్రాయం లేదా అనిపిస్తుంది. ఈ విధంగా స్త్రీల విషయంలో సుబ్బదాసు శతకాలలో పద్యాలు మనకు కనిపించకపోయినా అక్కడక్కడా సందర్భోచితంగా కొన్ని పాదాలు స్త్రీల పరిసక్తితో ఉన్నాయి.

ఆర్థికవిషయాలకు సంబంధించి సుబ్బదాసు తన శతకాల్లో కొంచెం ఎక్కువగానే చక్కని నీతిబోధ చేశాడు.

ఉత్తము లుదార గుణులకు
విత్తము లేదాయెబ్రతుక వితరణచేయన్
ఉత్తమునెరుగని బిజినీ
తొత్తులకు ధనంబుగల్గె దుర్గిపురీశా । శ్రీదుర్గి - 38 ప.

శ్రీ దుర్గి పురీశ శతకంలోని ఈ పద్యంలో మంచివాళ్ళకు జీవించటానికి దాన ధర్మాలు చేయటానికి ధనముండదని మంచి అంటూ తెలియని పిసినారులకు ధనముంటుందని ధన విషయకంగా సుబ్బదాసు వివరించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధన సంపాదనకు మానవుడు పడరాని పాట్లుపడతాడని చెప్తూ అది ఏవిధంగా మానవునికి దుఃఖ హేతువో వివరించే పద్ధతి అనన్య సామాన్యం.

దుఃఖము ధనమార్జించుట
దుఃఖము ధనలక్షణంబు దొంగలభియమున్
దుఃఖము వ్యయమైపోయిన
దుఃఖంబే ధనమువల్ల దుర్గిపురీశా ।
శ్రీదుర్గి - 49 ప.

ధనం సంపాదించటం, నిల్వ వుంచటం, ఖర్చు పెట్టటం దుఃఖ హేతువేనని సుబ్బదాసన్నాడు.

అట్లాగే దుర్మార్గుడు ఇతరులకు పైసాకూడా ఇచ్చి సాయంచేయడని, కాని తన్ని తీసికొని పోతుంటే మాట్లాడకుండా ఉంటాడని ఈ క్రింది పద్యంలో చక్కగా చెప్పాడు సుబ్బదాసు.

నీచుడు నిచ్చునె కరమును
జాచిన లేశంబు వానిసమ్మతితోడన్
చూచి సహించును తన్నుచు
దోచుకపోయెడి దినాన దుర్గిపురీశా
శ్రీదుర్గి - 78ప.

ఈ విధంగా సుబ్బదాసు ధన విషయకంగా నీతిబోధ చేశాడు.

రాజనీతి :

రాజరికపు వ్యవస్థలో రచన జరిగివుంటే ఆ రచన మీద రాజరికపు వ్యవస్థయొక్క నీలి నీడలు పడటం సహజం. అయితే సుబ్బదాసు జీవించిన కాలమున రాజరికపు వ్యవస్థలేదు. అది ఆంగ్లేయులు భారతదేశాన్ని పరిపాలించే కాలం. కనుక ప్రభుత్వ పరమైన విషయాలు రాజనీతి భాగంలో చోటుచేసుకున్నాయి. ఈ భాగంలో రాజులుగాని, పాలకులు గాని ప్రవర్తించేతీరు వివరించబడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర రాజనీతి చేతను
పరిపాలన లేక ధరణిపతిగాడు విశా
చరుడనవలె యముడనవలె
దొరయనగా నేల వాని దుర్గిపురీశా। శ్రీదుర్గి - 13 ప.

ఈ పద్యంలో రాజు శబ్దానికి దొర శబ్దం ప్రయోగించటం గమనింపదగింది. ఆంగ్లేయ పాలకులను దొరలని పిలవటం పరిపాటి పాలకులెవరైనా ప్రజలను రాజనీతితో పాలించాలనీ లేకపోతే వారు ప్రభువులు కారని యములవుతారని అలాంటివారిని దొరలనగూడదని సుబ్బదాసు అంటాడు.

సృష్టిపరిపాలకుండై
కష్టములీడేర్పనట్టి కష్టుడురాజా?
భ్రష్టునవలె నష్టనవలె
దుష్టుండనవలెను వాని దుర్గిపురీశా। శ్రీదుర్గి - 33 ప.

పాలకుడై ప్రజల కష్టాలు తొలగించలేని వాడు రాజుకాడని, అలాంటివాడ్ని భ్రష్టుడనవచ్చునని సుబ్బదాసంటాడు.

ఈ విధంగా రాజనీతిని అనగా ప్రభుత్వనీతిని వివరించాడు సుబ్బదాసు.

కుటుంబ, సమాజ, రాజనీతులే కాక సుబ్బదాసు శతకాలలో కొన్ని సామాన్యమైన నీతులు కనిపిస్తున్నాయి. అందులో అతిథులకు సంబంధించినవి కొన్ని ఉన్నాయి. "అభ్యాగతః స్వయం విష్ణుః" అని ఆర్యోక్తి. మన సమాజంలో అనాది నుండి అతిథికి గౌరవం ఉంది. కాని నేడది మృగ్యం. ఈ విషయాన్ని ఈ క్రింది పద్యంలో సుబ్బదాసు చక్కగా వివరించాడు.

మట్టుగ అన్నము తిని తన
పొట్టకు ఉన్నట్టి పొట్ట పొట్టనవలెనా
పెట్టక అర్థికిని కుడిచి
తొట్టనవలె వానిపొట్ట దుర్గిపురీశా। శ్రీ దుర్గి - 9 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంటికి అతిధి వచ్చినపుడు, అతిధికి పెట్టకుండా సుష్టుగా అన్నం తినేవానిపొట్టను పొట్టనగూడదని దానిని కుడితి తొట్టి అనాలని సుబ్బదాసు అంటాడు. ఇందులో ఉపమానం అచ్చమైన దేశీయం. అట్లాగే క్రింది పద్యంలోని మానవ ప్రవృత్తి వర్ణన కూడా గమనింపదగింది.

సంగర కౌతూహలునకు
అంగజశరవేదనునకు అమితభయునకున్
బంగారముగల వానికి
దొంగలకును నిద్రరాదు దుర్గిపురీశా । శ్రీదుర్గి – 88 ప.

యుద్ధం చేయాలనే ఉత్సాహం ఉన్నవానికి, మన్మధ బాధ అనుభవించేవానికి, అమిత భయం గలవానికి, బంగారం గలవానికి నిద్రరాదని మానవ ప్రవృత్తిని చక్కగా వివరించాడు.

సింగంబువైరి మద మా
తంగమునకు సకలవైరి ధనహీనుడు జా
రాంగనకు వైరి నాథుడు
దొంగకు చంద్రుండువైరి దుర్గిపురీశా, శ్రీదుర్గి – 58 ప.

ఈ విధంగా నీతిబోధ విషయంలో పండిత పామర రంజకంగావుంది సుబ్బదాసు రచన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలు - తాత్త్విక విషయాలు :

సుబ్బదాసు శతకాల విషయం వంగూరివారి శతక కవుల చరిత్రలోగాని, మరి ఏ ఇతర విమర్శ గ్రంథాలలో గాని ప్రస్తావింపబడలేదు. కాని డా॥ కోవూరి గోపాలకృష్ణారావుగారి సిద్ధాంత గ్రంథమైన "ఆంధ్ర శతక సాహిత్య వికాసం"లో సుబ్బదాసు రచించిన భక్తవశవర్తి శతకం మాత్రం తాత్త్విక శతకాల వర్గంలో చేర్చబడి స్థూలంగా వివరింపబడింది. సుబ్బదాసు రచించిన తాత్త్విక శతకం భక్తవశవర్తి శతకమే అయినప్పటికీ మిగిలిన శతకాలలో కూడా తాత్త్విక విషయాలను వివరించిన ఘట్టాలున్నాయి. సుబ్బదాసు శతకాలలోని తాత్త్విక విషయాలను ఇక్కడ వివరించడం జరుగుతుంది.

తత్త్వం అనగా "తస్యభావః తత్త్వమ్" అని. తస్య అంటే అతడు, అది. భావమనగా స్వరూపం. అతనియొక్క అనగా భగవంతుని యొక్క స్వరూపాన్ని తెలిసికొనటమే తత్త్వం. అదేవిధంగా తన్ను తాను తెలిసికోవటంకూడా తత్త్వమే.

బ్రహ్మాది స్తంబ పర్యంతం సృష్టి, స్థితి, లయమునకు కారణమైన సకల గుణమయమై సర్వశక్తియుతమగు వస్తువు పరబ్రహ్మ అనవచ్చు. ఆ బ్రహ్మ యొక్క స్వరూప గుణవిభూతులు తత్త్వం అనబడును. ఆ తత్త్వమును తెలుపుచూ అతని ఉపాసనను బోధించునట్టి ఉపనిషత్తులు మున్నగునవి వేదాంతము. అందు చేతనే తాత్త్వికశతకాలను వేదాంత శతకాలని పిలువటంకూడా పరిపాటి. సుబ్బదాసు భక్తవశవర్తి శతకంలో తత్త్వం అనే పదానికి ఇచ్చిన అర్థం ఇక్కడ గమనించదగింది.

> త్వం పదము జీవుడీశుడు తత్పదంబు
> ఐక్యమీరెంటికి జేయుచే యసిపదంబు
> తత్త్వమను వాక్యమునకు తాత్పర్యమిదియె
> భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 84 ప.

త్వం - నీవు, తత్ - ఆ పరమాత్మ, అసి - అవుచున్నావు. నీవు మాయారహితుడవైనచో ఆ పరమాత్మవు. అని జీవేశ్వరు లిద్దరికి అభేదాన్ని చెప్పి తత్త్వమంటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏమిటో సుబ్బదాసు ఇక్కడ చక్కగా వివరించాడు. ఇది అద్వైత భావన. ఈ భావననే ఈ క్రింది పద్యంలో మరింత చక్కగా వివరించాడు.

బింబమునకును తత్ప్రతి బింబమునకు
భేదమునులేదు కుంభము భిన్నమైన
జీవుడే దేవుడగు నశించిన మనంబు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 98 ప,

మనస్సు, శరీరము నశించినట్లయితే ప్రతిబింబమైన జీవుడు బింబమైన దేవుడు ఒకటౌతారని సుబ్బదాసు జీవాత్మకు, పరమాత్మకు అద్వైత భావాన్ని తెలియజేశాడు.

తాత్త్విక శతకాలలో ఉండే లక్షణాలన్నీ సుబ్బదాసుని ఈ భక్తవశవర్తి శతకంలో ఉన్నాయి. తాత్త్విక శతకాలలో ముఖ్యంగా వైరాగ్య బోధనము, కపటభక్తి నిరసనము, సద్గురుబోధ, జ్ఞానిలక్షణాలు, పిండోత్పత్తి క్రమము, ఆత్మ స్వరూప నిర్ణయము, తత్త్వ బోధనము మొదలైనవి సామాన్య లక్షణాలు. ఈ లక్షణాలన్నీ భక్తవశవర్తి శతకంలో మనకు కనిపిస్తాయి. మిగిలిన శతకాలలో అక్కడక్కడా తాత్త్విక విషయాలను స్పృశించడం మాత్రం జరిగింది.

తాత్త్విక శతకాలలో ఒకలక్షణం తత్త్వబోధన. చాలా మంది తాత్త్విక శతక కర్తల తత్త్వబోధన విషయంలో పద్య రచన అన్వయ క్లిష్టత కలిగి యుండటం సహజం. కాని సుబ్బదాసు, తాత్త్విక విషయాలను పాఠకునికి సుబోధ కంగా ఉండేటట్లు రచించాడు. తాత్త్విక విషయాలలో ఒకటైన ఓంకార తత్త్వాన్ని సుబ్బదాసు ఈ క్రింది పద్యంలో వివరించిన తీరే అందుకు నిదర్శనం.

కలసికొని యా యకారముకారమందు
ఆ యుకారమకారమునందు గలసి
ఘనముగా నుండి యాను ఓంకారమదియె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 18 ప.

ఇందులో అకార, ఉకార, మకారముల యొక్క కలయిక ఓంకారము. ఈ విషయమే 'గీత' కూడా ప్రవచించింది.[1] అకారమనగా పరమాత్మ, మకార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనగా జీవుడు, ఉకారమనగా జీవునకు భగవంతునికి ఉన్న సంబంధమును బోధించునది. ఈ మూటి కలయికయే ఓంకారము. దానినే నాదబిందు కళాత్మక భగవచ్ఛక్తి అంటాము. ఈ విషయాన్నే సుబ్బదాసు

నాదమైన అకారంబు మోదముగను
బిందుపైన ఉకారంబు పొందుగాను
కళమకారంబు ఈ మూడుకలసికొన్న
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 14 ప.

ఇందులోమూడు కలసికోవటమంటే ఓంకారము. అది నాదబిందు కళాత్మక భగవచ్ఛక్తి. ఇక్కడ ఆ భగవచ్ఛక్తి భక్తులకు వశుడైనటువంటి దుర్గి గోపాలుడే. ఈ విధంగా దుర్గి గోపాలుని ఔన్నత్యాన్ని సుబ్బదాసు కీర్తించాడు,

జీవునకు పరమాత్మకు మధ్యన ఉండి జీవుడు పరమాత్మను చేరుటకు పురుషకారము చేయునది లక్ష్మి. అంటే పరమాత్మ తండ్రి లాంటివాడు జీవుడు బిడ్డ లాంటివాడు. బిడ్డచేసే తప్పులన్నింటిని సర్ది చెప్పి తండ్రికి బిడ్డమీద కోపములేనట్లు చేసే తల్లిలాంటిది లక్ష్మి. ఇది విశిష్టాద్వైతులు చేసే సమన్వయం. దీనిని ఈ క్రింది తేటగీతిలో చక్కగా వివరించాడు సుబ్బదాసు.

కారణంబగు విష్ణు వకారమయ్యె
కర్తయగు మాయలక్ష్మి యుకారమయ్యె
కర్మడగు ప్రత్యగాత్మ మకారమయ్యె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 15 ప.

తాత్త్వికశతకాలలోని మరొక ముఖ్య లక్షణం పంచభూతాత్మకమైన ప్రకృతిని విపులంగా వర్ణించటం. సుబ్బదాసు ఈ విషయాల్ని ఎంతో సుబోధకంగా ఉండేటట్లు వివరించిన తీరు గమనింపదగింది. భక్తవశవర్తి శతకంలోని కొన్ని పద్యాలు ఉపనిషత్తులకు అనువాదాలుగా కనిపిస్తున్నాయి. [2] ఈ క్రింది ఉపనిషత్ శ్లోకాన్ని సుబ్బదాసు ఈ క్రింది పద్యాలుగా అనువదించారు.

---

1. అక్షరాణామ్ అకారోస్మి .... భగవద్గీత - అధ్యాయం 10 శ్లో 33.
2. తైత్తిరీయోపనిషత్తు, ఆనందవల్లి, మొదటి అనువాకం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తస్మాద్వా ఏ తస్మాదాత్మన ఆకాశః సభూతః
ఆకాశాద్వాయుః వాయోరగ్నిః
అగ్నేరాపః అద్భ్యః పృథివీ
పృథివ్యా ఓషధయః ఓషధీభ్యోన్నమ్ అన్నాత్ పురుషః"

ఈ శ్లోకాన్ని

పరముచే నంబర మిక నంబరము వలన
గాలిని శిఖి శిఖింగలిగె జలము
జలమువల్లను సర్వంసహ సంభవించె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి । భక్త - 18 ప.

భూమివల్లను ఓషధుల్ పుట్టుచుండు
ఓషధుల వల్ల అన్నంబునుద్భవించె
అన్నమున బుట్టు సకల దేహంబులెల్ల
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి భక్త - 32 ప.

అని ఈ రెండు తేటగీతుల్లో శ్లోక భావాన్ని చక్కగా వివరించాడు సుబ్బదాసు. ఇది పంచభూతాత్మకమైన సృష్టి ఏర్పడిన విధానాన్ని చక్కగా బోధపరుస్తుంది,

పంచవింశతి తత్త్వాన్ని సుబ్బదాసు వివరిస్తూ గోపాల శతకంలో వ్రాసిన పద్యం గమనింపదగింది.

అది దేహంబైన హరిమాయ యందున
నోంకారమాదిని నుద్భవించె
ఓంకారమున బుట్టి యొప్పు నాకాశంబు
నాకాశమున వాయువవతరించె
వాయువుచేనుద్భవంబయ్యె నాయగ్ని
అగ్నియందున బుట్టె నంబువు నను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంబువులనుబుట్టె అవని యా యవనిచే
కర్మేంద్రియంబులుగలిగె మరల
జలము వల్లనె జనియించె విషయంబు
లవనిచే పంచేద్రియంబులు బుట్టె
వాయువుచే ప్రాణవాయుపంచకమయ్యె
నాకాశమునబుట్టె నంతరేంద్రి
యంబులేనును స్థూలకాయంబునయ్యె
పంచవింశతి తత్త్వమాపైన నీవె
శ్రీరమా దేవిలోల । కౌశేయ చేల ।
భక్తజనపాల । దుర్గి గోపాలశీల । గోపాల - 78 ప.

ఇందులో సుబ్బదాసు భావం కుంటుబడుతుందనో ఏమో నాలుగు పాదాలుండ వలసిన సీసాన్ని పెంచి ఆరు పాదాలలో చెప్పి ఎత్తుగీతితో ముగిస్తాడు.

అట్లాగే పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, ఆకాశముల విసరణ. వాయు పంచభూతాల కలయిక వలన మానవ శరీరం ఏర్పడిన పద్ధతి, గోపాల శతకంలో సుబ్బదాసు వివరించిన విధము కమనీయంగావుంది.

మాంసాస్థిరోమముల్ మరితోలునరములు
అవి ధాత్రిచే నుదయించెనండ్రి
శుక్లంబు మెదడును చొంగ నెత్తురు మూత్ర
మును పను జలముచేతను జనించె
ఆకలి దప్పిక నాలస్యమును నిద్రి
కాంతి యనలముచే గలిగెను
చలనంబు కంప ప్రసారణ ధావన
కుంచనములు వాయుగుణములేను
క్రోధమును కామమును మోహగుణములేను
నభమువల్లను వేగమె ప్రభవమొందె
శ్రీరమాదేవి లోల । కౌశేయ చేల ।
భక్తజనపాల । దుర్గి గోపాల శీల । గోపాల - 79 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పద్యంలో సుబ్బదాసు పంచభూత జనితమైన తత్త్వాన్ని సుబోధకంగా వివరించాడు. ఇందులో ఎత్తుగీతిలోని మొదటి పాదంలో క్రోధము కామము మోహము లేను అని మూడు గుణాలు మాత్రమే చెప్పాడు. మిగిలిన లజ్జాభయాలు ఎక్కడ చెప్పబడలేదు. ఇది ప్రామాదికమై యుండనోపు. భావం కోసం పాదాల్ని పెంచైనా పద్యాలు వ్రాసే సుబ్బదాసు ఆ విషయాల్ని పేర్కొనక పోవటం వింతిగావుంది. ఈ సీస పద్యంలోని విషయమే సుబ్బదాసు భక్తవశవర్తి శతకంలో నాలుగు తేటగీతుల్లో వ్రాశాడు.

పంచభూతాలకున్న గుణాలను వివరించే సందర్భంలో సుబ్బదాసు వ్రాసిన తేటగీతి ప్రశంసార్హమైంది.

> భూమికైదు గుణంబు లప్పునకు నాల్గు
> వాయువునకు రెండగ్నికి బరగు మూడు
> అంబరమునకొక్క గుణము గలుగు
> భక్తవశవర్తి దుర్గి గోపాల మూర్తి। భక్త - 19 ప.

ఈ పద్యం వలన భూమికి - రూపము, రసము, స్పర్శము, శబ్దము, గంధము అయిదు గుణాలు. నీటికి - గంధము తప్ప మిగిలిన నాలుగు గుణాలున్నాయి. అగ్నికి - రసము, గంధము తప్ప మిగిలిన మూడు గుణాలున్నాయి. గాలికి - స్పర్శము, శబ్దము మాత్రమే గుణాలు. ఆకాశానికి - శబ్దమొక్కటే గుణము. ఈ విధంగా పై పద్యంలో ఇంతటి భావాన్ని నిక్షిప్తం చేసి చెప్పటం సుబ్బదాసు విశిష్టతకు తార్కాణం.

తాత్త్విక శతక కర్తలు తాత్త్విక శతకాల్లో "జ్ఞాని" లక్షణాలను వివరించటం పరిపాటి. ఈ వివరణ సుబ్బదాసు విషయంలో ప్రత్యేకించి పేర్కొనదగింది

> కన్నులున్నను తన మోముగానలేక
> దర్పణముచేత గన్న విధంబుగాను
> తన్నుదా దెలియవలెను దర్పణమున
> భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 62 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనని తాను తెలిసికోవటమే జ్ఞానమని కన్నులున్నా మనముఖము మనము చూచుకోలేనట్లుగా జ్ఞానమనే దర్పణం లేకుండా మనని మనం తెలుసుకోలేమంటాడు సుబ్బదాసు. జ్ఞానమనేది మనసు వల్లనే కలుగుతుందని పూతలో పిందె పుట్టి పూత రాలిన విధంగా మనసు వల్లనే జ్ఞానం పుట్టి మనసు తొలగి పోతుందని ఈ క్రింది పద్యంలో సుబ్బదాసు చక్కగా వివరించాడు.

పూతలో పిందె యుదయించి పొలయుపూత
పగిది మానసమున జ్ఞానఫలము బుట్టి
మనము నీరసమగు బుద్ధిమంతులకును
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి । భక్త-38 ప.

జీవుడు జ్ఞాని కావాలంటే సద్గురు బోధ యొక్క అవశ్యకతని సుబ్బదాసు ఈ క్రింది పద్యాల్లో వివరించిన తీరు గమనింపదగింది.

పుట్టినది వ్రణమది యేడుపొరలుగల్గి
బెజ్జములు నారుమూడు నభేద్యమిదియు
దేశికులచేత దీనిభేదించవలయు
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి । భక్త - 79 ప.

కామమనెడి పిశాచమా భూమియందు
పూనియున్నది అందరి బొరువిడచి
దండిగురుడైన భూతవైద్యుండురాని
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి । భక్త-80 ప.

ఈ పద్యాల్లో, సప్తధాతువులు, నవరంధ్రాలతోగూడి, కామపిశాచముచే ఆవరింపబడిన ఈ జీవునికి భూతవైద్యుడనే గురువవసరమంటాడు సుబ్బదాసు.

అలాగే గురువుకు నాలుగు విధాల శుశ్రూష చేసి జ్ఞాన ఫలాన్ని పొందాలంటాడు సుబ్బదాసు ఈ క్రింది పద్యంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశికుని జేరి తత్త్వోపదేశమొంద
నాల్గువిధముల శుశ్రూష నడుపవలయు
ఆత్మసుస్థాన సద్భావ అంగములను
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి భక్త-38 ప.

అంటే జీవుడు ఆత్మశుద్ధి, ఆసనశుద్ధి, భావశుద్ధి, అంగశుద్ధి అను నాలుగు విధాల శుద్ధిగా గురు శుశ్రూష చేయాలి. శుశ్రూష వలన జ్ఞాని కావాలి. జ్ఞానము వలన శరీర, ఇంద్రియ మనస్సులకు అధిష్ఠాతయై వీనిని నడిపే వీనికంటే భిన్నమైన జ్ఞానానందమయ మయిన ఆత్మ అనబడే వస్తువును అతడు తెలిసికోవాలి. ఇది జ్ఞాని లక్షణం.

తాత్త్వికశతకాల్లో షట్చక్రాలను వివరించే పద్ధతిగూడావుంది. వీనినిగూడా సుబ్బదాసు తన భక్తవశవర్తి శతకంలో రమ్యంగా వివరించాడు.

చర్మము, మాంసము, రక్తము, క్రొవ్వు, ఎముకలు, మజ్జ శుక్లము ఇవి సప్త ధాతువులు. ఈ ఏడు కొండలను దాటి వెళ్ళి కుండలీ రూపమునున్న పైకొండకు వెళితే అక్కడ పరమాత్మ స్వరూపం ఉందంటూ, ఆ విషయాన్ని చక్కగా ఈ క్రింది పద్యంలో సుబ్బదాసు పొందుపరిచిన విధానం గమనింపదగింది.

సూటిగను కొండలేడును దాటిపోగ
కుండలీరూపమను పైడికొండగలదు
కొండపైనుండెడి తియ్యనిపండు అదియె
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి। భక్త-39 ప.

అట్లాగే స్వాధిష్ఠానము, అనాహతము, మణిపూరకము, విశుద్ధము, ఆజ్ఞాచక్రము, సహస్రారము అనునవి షట్చక్రాలు – ఈ షట్చక్రాలను దాటిపోతే కుండలినీ శక్తి వున్నదంటూ ఈ క్రింది తేటగీతిలో నీటుగా వర్ణిస్తాడు సుబ్బదాసు.

మేడయున్నది యది యారుమెట్లమీద
మేడమీదను తనకేది యీడుగాని
వస్తువున్నది చూచెడి వారికవియె
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి భక్త-40 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ అష్టచక్రాలను దాటిపోయి కుండలినీ శక్తిని చేరితే ఆ పరమాత్మ స్వరూపం అవగతమవుతుందని సుబ్బదాసు వివరిస్తాడు.

తాత్త్వికశతకాలలోని మరియొక లక్షణం వైరాగ్య బోధన. సుబ్బదాసు ఈ విషయంలోకూడా చక్కని రచన చేశాడు.

జీవుడు మాయాప్రపంచంలోపడి కొట్టుకొంటున్నాడని సతులు, సుతులు మాయ అని మానవజన్మ కడు రోతతో కూడిందని శరీరము, మాంసము, ఎముకలు, శోణితము మొదలైన వాటితో కూడి రోత కలిగిస్తుందని వర్ణించి, జీవునిలో వైరాగ్య భావాన్ని కల్పించి తద్వారా పరమాత్మని చేరుకొనే మార్గాలనువారు సూచించారు.

ఈ పద్ధతిలోనే మానవజన్మ యొక్క హైన్యాన్ని గుర్తుచేస్తూ సుబ్బదాసు చెప్పిన ఈ క్రింది పద్యం గమనింపదగింది.

చెప్పరానట్టి ద్వారాన జననమొంది
చెప్పుకుందురు ఎగ్గును సిగ్గులేక
గొప్పవారమటంచు కులుకుచుందురి
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి। భక్త-51 ప.

మానవుడు హీనంగా బుట్టికూడా అది మరచిపోయి తను ఎంతో గొప్పవాడ్నని విర్రవీగిటం వింతగా వుంటుందని ఈ పద్యంలో సుబ్బదాసు చెప్పిన పద్ధతి మనోహరంగా వుంది.

స్త్రీ సంగమం విషయంలో కూడా వైరాగ్య భావాన్ని సుబ్బదాసు వెలిబుచ్చిన తీరు నిజంగా వైరాగ్య భావాన్నే కలిగిస్తుంది.

రోగములకాస్పదము సిగ్గు రోత మాత్ర
మాంసశోణిత శల్య సంబంధమైన
అంగములు గల్గుస్త్రీలతో సంగమేల
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి। భక్త-54 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లాగే స్త్రీ సంగమం అనేది ఇతరులతో చెప్పలేనిది ఇతరులుచూచేటపుడు చేయ కూడనిది, యిది మంచిపని అయితే బహిరంగంగా చేసేవాళ్ళమె. కాని ఇది తప్పు పని కనుక చాటుగా చేస్తున్నాం. కనుక ఇలాంటి తప్పు పనులు చేయకుండా ఉండటమే గొప్ప అంటాడు సుబ్బదాసు.

తాత్త్విక శతక కర్తలు ఆత్మస్వరూప నిర్ణయంలో కూడా శ్రద్ధవహించారు. ఆత్మ స్వరూపాన్ని వివరిస్తూ సుబ్బదాసు చెప్పిన పద్యాలు అతని యొక్క పాండి త్యానికి నిదర్శనాలు.

కన్నులకుజూడ నెవరికి గానబడదు
నోటనిట్టిదటంచును నుడువరాదు
భావమును చేయుటకును నేర్పాటుగాదు
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి। భక్త-89 ప.

అట్లాగే ఆత్మకు హెచ్చుతగ్గులు, పెరుగుట, విరుగుట లేవని అది కానిదేదియులేదని అది ఏదీకాదని, గాలిచేగాని అగ్నిచేగాని నశించిపోదని చెప్తూ ఈ క్రింది పద్యాన్ని సుబ్బదాసు రచించాడు.

ఏదియును గానిదదిలేని దేదిలేదు
తరుగు విరుగెగ్గు తగ్గుల సరణి లేదు
గాలిచే దూల దగ్నిని కాలిపోదు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి భక్త-96 ప.

తాత్త్విక శతక లక్షణాలన్నీ తన ఈ భక్తవశవర్తి శతకంలో కూడా సుబ్బదాసు ఎంతో నైపుణ్యంగా వివరించాడు. అతడు ఈ శతకంలో వ్రాసిన ఈ క్రింది చివరి పద్యం ఎంతో రమ్యంగా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనము చేసిన పనులెల్ల మనము చేయ
మనెడు మర్మంబు నెరుగుటె మంచి యుక్తి
అదియె మోక్షంబు కైవల్యమదియె ముక్తి
భక్తవశవర్తి దుర్గిగోపాలమూర్తి। భక్త - 99 ప

మనసు ఐహికమైనటువంటి ఎన్నో విషయాలకై ప్రాకులాడుతుందని అది చెప్పినట్లు మనం చేస్తే మనకెప్పటికి కైవల్యం లభించదని మనము ఐహిక విషయాలకి దూరంగా ఉండి మనసు చెప్పినట్లు కాక మనం చెప్పినట్లుగా మనస్సుని భగవంతుని వైపు కేంద్రీకరింపచేస్తే ముక్తి తప్పకుండా కలుగుతుందని సుబ్బదాసు వివరించాడు

సుబ్బదాసు పరిణత మనస్కుడైన తరువాత వ్రాసిన శతకం భక్తవశవర్తి శతకం అయివుంటుంది. అందుచేతనే తాత్త్వికవిషయాలను ఆణిముత్యాల్లాంటి తేటగీతులలో ఎంతో చక్కగా సుబోధకంగా మనకందించ గలిగాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు – ఛందో విశేషాలు :

వేదాంగాలారింటిలో ఛందస్సొకటి. శిక్షావ్యాకరణ ఛందోనిరుక్త జ్యోతిష కల్పాల్లో వేదసుస్థితికి కారణం ఛందస్సనటంలో సందేహంలేదు. వేదపురుషుని నడక కుంటుపడకుండా చేసింది ఛందస్సనవచ్చు.

వేదానికి జ్యోతిష్యం కండోయి, కల్పము చేదోయి, వ్యాకరణం ముఖము, శిక్ష నాసిక, నిరుక్తం శ్రోత్రి యుగళం అయితే ఛందస్సు పాదముల జంట.

ఉక్తి నాచ్ఛాందించి దానిన లయాన్వితమొనర్చి ఉద్దిష్ట భావాన్ని అభివ్యక్తం చేసేది ఛందస్సని చెప్పవచ్చు. "ఛందాంసి ఛాదనాత్" [1] అను నిరుక్తకారు వచనం ఇందుకు ఉపబలకం.

భావానుకూలమైన లయ ఉక్తినాచ్ఛాదించటంచేత శ్రోతకాహ్లాదం కలుగుతుంది. లయచే ఆవరింపబడిన ఉక్తి శ్రోత చిత్తానికి ఆహ్లాదం కలుగజేయటమే ఛందస్సు యొక్క పరమ ప్రయోజనం. కవి మనసులోని భావం ఛందో బద్ధమై వెడలునప్పటి లయ విన్యాసం ఎలా వుంటుందో సహృదయుని మనస్సులో పహితం అట్టి లయ విన్యాసం ముద్రితమైనపుడు మాత్రమే కవికృతమైన ఛందో వాక్య కృతార్థమవుతుంది.

సంగీతంలో పరిచయం గలిగిన పండితులు ఆనందించినంతగా సామాన్య పండితులు రామరాజ భూషణుని "వసుచరిత్ర" చదివి ఆనందించలేక పోవటానికి కారణం కవి వెలువరించిన లయవిన్యాసం వీరందుకోలేక పోవటమే. కనుకనే సాహిత్యలలో ఛందస్సు ఇంతటి ప్రాధాన్యం కలిగివుంది.

ఛందస్సు ప్రాధాన్యం ఇంతటిది గనుకనే ప్రాచీనులయిన సంస్కృత కవులు స్రగ్ధరాది ఛందస్సులలో శతకాలు వ్రాశారు. సంస్కృత, ప్రాకృత శతక

---

1. నిరుక్తము – 8–3–11, (ఉధృతము) నన్నయ కవిత్వము – అక్షరరమ్యత శ్రీ వాసిలి వెంకట లక్ష్మీ నరసింహారావు – పుట 253.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణాలను పురస్కరించుకొని వెలువడిన తెలుగు శతకాలు ఆ ఛందస్సును అరువు తెచ్చుకోలేదు. తెలుగులో మొదటి శతకం మార్గదేశీ లక్షణ సమన్వితమైన కందంలో అందంగా వ్రాయబడింది. తరువాత వెలువడిన శతకాలలో వృత్తాలైన చంపకోత్పలాలు, మత్తేభ శార్దూలాలు, ఆటవెలది, తేటగీతి, సీసం మొదలైన దేశి ఛందస్సులను ఉపయోగించి రచనలు చేశారు తెలుగు శతక కవులు. తెలుగులో శతక కవులు స్వీకరించే మకుటమే వారి ఛందస్సును నిర్దేశించింది.

సుబ్బదాసు తాను రచించిన ఎనిమిది శతకాలలో శ్రీ దుగ్గిపురీశ శతకం, శ్రీ గోపాల శతకం, విచిత్ర శతకం, కందంలో రచించి, త్రిలోకవందిత శతకం, కేశవ శతకం, చిత్తశతకం చంపకోత్పలాల్లో రచించాడు. గోపాల శతకం సీస పద్యాలతోను, భక్తవశవర్తి శతకం తేటగీతులతోను రచించటం జరిగింది

సుబ్బదాసు శతకాలను మనం పరిశీలించినట్లయితే అతడు ఛందస్సు కోసం తన భావాన్ని కుదించటంగాని, మరికొన్ని వ్యర్థపదాలు కలిపి అదనంగా పద్యం వ్రాయడం కాని కనిపించదు. భావం నాలుగు పాదాలకు మించినట్లయితే అయిదవ పాదం వ్రాయటానికి వెనుదీయడు. అంతేకాని మిగిలిన భావానికి మరి కొన్ని వ్యర్థపదాలు కలిపి వేరొక పద్యాన్ని మాత్రం వ్రాయటం కనిపించదు. అందువలననే కేశవ శతకంలోను, త్రిలోకవందిత శతకంలోను అయిదు పాదాలతో కూడిన వృత్తాలు మనకు కనిపిస్తాయి. కేశవ శతకంలోని ఈ క్రింది పద్యం ఐదు పాదాలతో వ్రాసిన ఉత్పలమాలకు ఉదాహరణ.

అంతధరాతలంబు, తనదైన ప్రభుత్వము, మేరు భూధరం
బంత ధనంబుగల్గినను, నాశకు నిల్కడలేదు, వెంట కా
సంతయు రాదు, తాను మునుసల్పిన పుణ్యము దుష్కృతంబులున్
చెంతను నిల్చిపోవు నికజేయగ నేలదురాశ ? నన్ను మీ
చెంతకు జేర్చుకోగదవె శ్రీహరికృష్ణరమేశ కేశవా । కేశవ 67 ప.

అదేవిధంగా గోపాల శతకంలో

"ఆదిదేవుండైన హరిమాయ యందున
నోంకారమాదిని నుద్భవించె
.... గోపాల 78 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

అనే పద్యాన్ని పన్నెండు పాదాలతో రచించి చివర ఎత్తుగీతితో ముగించాడు. అట్లాగే భక్తవశవర్తి శతకంలో పన్నెండు పాదాలతో ఒక తేటగీతిని వ్రాయటం జరిగింది. పై రెండు పద్యాలు తాత్త్విక విషయాన్ని బోధించేవి. అందుచేతనే కవి క్రమం పోతుందని భావించాడో ఏమో పాదాలు పెంచి వ్రాశాడు.

సుబ్బదాసు శతకాలలో ముఖ్యమైన భక్తిశతకాలు త్రిలోకవందిత శతకం, కేశవ శతకం, చిత్త శతకం. ఈ శతకాల్లో కవి చంపకోత్పలాలు రచించాడు. ఆ శతకాలను చంపకోత్పలాల్లో రచించడం వలన అతడు దుర్గి గోపాలునికి భక్తి పూర్వకంగా చంపకోత్పలాలు సమర్పించినట్లే అయింది. అట్లాగే రచనలలో ప్రసాదగుణము కానిరావటానికి చంపకోత్పలాలు దోహదకారులు. భక్తిరసాన్ని పలుపురకందించటానికి సరియైన కావ్య గుణం ప్రసాదగుణమే. ఆ గుణమే సుబ్బదాసుని పై మూడు శతకాల్లో వెల్లివిరిసింది.

ఇక కందం విషయానికొస్తే అందంగా నడిపించటంలో దిట్టలైన సుమతీ శతక కర్త, కవి చౌడప్ప మొదలైన కవులకు ఏవిధంగానూ తీసిపోని విధంగా సుబ్బదాసు కందాన్ని నడిపించాడు. అందుకు ఉదాహరణలు కొల్లలు. శ్రీ గోపాల శతకంలోని క్రింది పద్యాన్ని పరిశీలిస్తే సుబ్బదాసు కంద పద్యరచనలో ఎంత నేర్పరో మనకర్థమౌతుంది.

అలముకొన నిన్నుబిల్చిరి
అలివేణులు తాళలేక యావిరహాగ్నిన్
కలువల దొరకాకలకును [1]
చిలుకల పలుకులకు దుర్గి శ్రీ గోపాలా । శ్రీగోపాల-13 ప.

చాలామంది కవులు కందపద్య రచనలో మొదటి రెండు పాదాల్ని తరువాత రెండు పాదాల్ని కలిపి వ్రాయటం కనబడుతుంది. కాని సుబ్బదాసు కందాన్ని కూడా ఏ

1. సుబ్బదాసు శతకాలలో చాలా పద్యాలు యతి, గణ భంగాలతో కన్పిస్తున్నాయి ఇవి అతడి అన్ని ప్రతుల్లోను ఉండటంచేత వానిని యథాతథంగానే ఉదాహరించటం జరిగింది.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాదానికి ఆపాదాం అర్థవంతంగా విరిచి వ్రాస్తాడు. అంతేకాదు పై పద్యంలో భావం పైనుండి క్రమంగా చదివితే ఎంత అర్థవంతంగా ఉంటుందో క్రింది నుండి పైకి చదివినా అంత రమ్యంగానే ఉంటుంది.

"దుర్గిశ్రీగోపాల। చిలుకల పలుకులకు, కలువల దొరకాకలకు, ఆ విరహాగ్నిన్ తాళలేక అలివేణులు నిన్నుబిల్చిరి అలముకొన" ఇలా పై పద్యాన్ని క్రిందినుంచి చదివితే అదే భావం మనకు చక్కగా స్ఫురిస్తుంది.

తాను గణ, యతి, ప్రాసలు రానివాడ్నని చెప్పినా, ఇతడు శ్రీ దుర్గిపురీశ శతకంలో బిందుపూర్వక గకారము (ంగ) ప్రాసగా వుంచి పద్యాన్ని నడిపించిన తీరు గమనించదగింది.

సింగంబు వైరి మద మా
తంగమునకు సకలవైరి ధనహీనుడు జా
రాంగనకు వైరినాథుడు
దొంగకు చంద్రుండు వైరి దుర్గిపురీశా।

ఈ విధంగా సుబ్బదాసు బిందు పూర్వకమయిన గకారము ప్రాసాక్షరంగా వుంచి కందానికి ఒక తూగు తెచ్చాడు. ఈ పద్యంలో నాలుగు పాదాలు ఏ పాదానికి ఆ పాదం విరిచినట్లు లేకపోయినా ఇలాంటి పద్యాలను సుబ్బదాసు శతకంలో వ్రేళ్ళ మీద లెక్కించవచ్చు.

సుబ్బదాసు చంపకోత్పలాలు, కందం ఎంత రసవత్తరంగా నడిపిస్తాడో దానికి దీటుగానే సీసాన్ని గూడ నడిపిస్తాడు. సుబ్బదాసు సీసాలన్నీ సమసీసాలే. ఒక్క గోపాల శతకంలోనే సీసపద్య రచన చేశాడు. ఈ శతకంలో సమసీసాలు కాక నాలుగైదు అక్కిలివడి సీసాలు, రెండు మూడు ప్రాస సీసాలు కనిపిస్తాయి.

అక్కిలివడి సీసాన్ని [1] చక్కగా రచిలవాడనటానికి ఈ క్రింది పద్యమే ఉదాహరణ.

---

1. ప్రతి పాదంలో ఏ భాగానికా భాగమే యతిని పాటిస్తే అక్కిలివడి సీసమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కమలజుతల్లితో కలహంబునాకును
సిద్ధించునేమొ। మీ సేవవలన
తానాచరించు మీ దాస్యంబు నేజేయ
బూనితి నాతోడ బోరునిజము
తల్లితోబోరుట తగదంచు మీసేవ
వదల నీవును భక్తవత్సలుడవు
గావున నాయందెగల్గు మిక్కిలి ప్రేమ
భార్యను నాదరింపగబోవు

పక్షివాహన నీవు నాపక్షమైన
శ్రీరమాదేవి నన్నేమి చేయగలదు?
శ్రీరమాదేవిలోల! కౌశేయ చేల
భక్తజనపాల। దుర్గి గోపాల శీల। గోపాల - 96 ప.

ఈ శతకంలోని మరికొన్ని అక్కలివడి సీసాలు

"తనతల్లిగా పరదారల జూచుచు
పరులద్రవ్యము రాళ్ళపగిదిగాను
...." గోపాల - 51

"వేశ్యను పొందిన విత్తంబుహరించు
దాసిని పొందిన ధనము పదువు
హరియించు ...." గోపాల - 64

సుబ్బదాసు ప్రాస సీసాలుగూడ[1] చక్కగా రచించాడు. ఈ క్రింది పద్యంలో "న్య" ప్రాసాక్షరం. అయితే ప్రాసకు ముందక్షరం కూడా "అ" అన్ని పాదాల్లో వుంచి సీసానికి రమ్యతను చేకూర్చాడు.

---

1. నాలుగు పాదాల్లోను, ఎత్తుగీతి చేసి పాదాల్లోను ప్రాసను పాటిస్తే ప్రాస సీస మవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్య దైవములను అర్చించబోవునే ?
నిన్ను బూజించెడు నిర్మలుండు
అన్యదర్శనముల యాపేక్షనొందునే ?
నీమూర్తిపై చూపు నిలుపు నరుడు
అన్యకథల్ విన హర్షించబోవునే ?
నీ చరిత్రము విననేర్చు నరుడు
అన్యమంత్రములకాస తాజెందునే ?
నీ మంత్రము మది నిల్పునరుడు

అన్యశరణంబు పొందునే? యాశబొడమి
నీపదంబుల చాటున నిలుచు జనుడు
శ్రీరమాదేవిలోల । కౌశేయ చేల
భక్తజనపాల । దుర్గిగోపాల శీల । గోపాల-38 ప.

సుబ్బదాసు సీస పద్యరచనలోని మరొక విశేషం సీస పాదం మొదటి భాగం మార్చి రెండవ భాగం నాలుగు పాదాలలోను ఒకటిగా ఉండేటట్లు రచించటం.

విత్తమొకనికిచ్చె వితరణ గుణచింత
ఒకనికిచ్చెను రెండునొకనికీక
విద్యయొకనికిచ్చె వినయ సంపన్నత్వ
మొకనికిచ్చెను రెండునొకనికీక
సుగుణమొకనికిచ్చె మిగులుగా నాయువు
నొకనికిచ్చెను రెండునొకనికీక
సుకము సాహస బుద్ధి యొకనికిచ్చెను ద
యొకనికిచ్చెను రెండు నొకనికీక

సంతునొకనికిచ్చెను సాదమొకని
కిచ్చె రెండును ఒకనికినీక బ్రహ్మ
శ్రీరమాదేవిలోల । కౌశేయ చేల
భక్తజనపాల । దుర్గిగోపాల శీల । గోపాల-67 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ శతకంలోని ఇలాంటి మరికొన్ని పద్యాలు.

"దుర్మార్గమొనరించు దుష్ట మానవుబట్టి
కొట్టుచుండగగాని గుణమురాదు" గోపాల-68 ప.

ఇందులో ప్రతి పాదం రెండవ భాగం "కొట్టుచుండగ గాని గుణమురాదు" అని వుంటుంది. అట్లాగే

మేదినిలోపల మేడిపూవుల జాతి
గనుపడదదియైన గనగవచ్చు
.... గోపాల - 72 ప.

ఈ విధంగా నాలుగు పాదాలలోను రెండవ భాగం "గనుపడదదియైన గనగవచ్చు" అని వుంటుంది. సుబ్బదాసు సీస పద్య రచనలో ప్రాముఖ కవుల సరసకు చేరతాడనేది అతని సీసపద్య రచన జూచినవారెవరికైనా అర్థమవుతుంది.

సుబ్బదాసు తన శతకాల్లో యితర ఛందాలతో పాటు తేటగీతిని కూడా ఉపయోగించాడు. తాత్త్విక శతకమైన భక్తవశవర్తి శతకాన్ని తేటగీతుల్లో రచించాడు. ఇతని తేటగీతులన్నీ తేటగీతులే. సామాన్య పాఠకునికి తాత్త్విక విషయాలు అర్థమయ్యేట్లు చెప్పాలంటే పద్య పాదాల్లో ప్రాస నిల్పేపద్ధతి ప్రతిబంధకంగా వుంటుందని కాబోలు సుబ్బదాసు ఈ శతకంలో తేటగీతులు వాడాడు. వేమన శతకంలోలాగా మూడుపాదాలు విషయం చెప్పి నాలుగవ పాదం మకుటం ఉంచాడు సుబ్బదాసు.

సుబ్బదాసు తేటగీతుల్లో చాలా వరకు ఏ పాదానికి ఆ పాదం విడివిడిగా చెప్పినవి ఉన్నా ఒకటి రెండు వృత్తగీతులు కూడా ఉన్నాయి. అందుకు ఈ క్రింది పద్యం ఒక ఉదాహరణ.

అన్నమయకోశమాది యగునట్టి పంచ
కోశముల మీద భర్మాచలేశుడాత్మ
రామమున్నది లోకాభిరామ మదియె
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 42 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలాంటిదే

అరయగును దుఃఖజన్మ కర్మాభిమాన
ములు నవిద్యయు నజ్ఞానము లోకమాయ
యనగ సప్తావరణములై యతిశయిల్లు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 60 ప.

ప్రాస విషయంలో సుబ్బదాసు శతకాల్లో చతురక్షర, త్ర్యక్షర ప్రాసలతో కూడిన పద్యాలు కొన్ని ఉన్నాయి. 'ష' కార ప్రాసతో కూడిన పద్యాలు నాలుగైదు పద్యాలు కనిపిస్తున్నాయి. చతురక్షర ప్రాసకు ఈ క్రింది పద్యం ఒక ఉదాహరణ

ఇంటికి కీడు చేరినను హీన గుణాతిశయంబు దా
కంటికి కీడు నా యెదురుగా జనుదెంచెడి పేడు చక్కగా
పంటికి కీడు రాళ్ళెడబాయని కూడు తమోగుణంబు అ
న్నింటికి కీడు దుర్గిపురినేత రమేశ త్రిలోకవందితా। త్రిలోక-14 ప.

ఉత్పలమాలలో నాలుగక్షరాలు ప్రాసాక్షరాలుగా నిలప ం సుబ్బదాసులోని ఒక విశేషం. అట్లాగే త్ర్యక్షర ప్రాసకు ఈ క్రింది పద్యం ఒక ఉదాహరణ.

భయమును బాసి యాగిటిని భంగమునొందగజేసి యీషణ
త్రయమును రోసి యేడిటిని దాటి యుగంబొకటంచు వాసనా
త్రయమును మాని యెన్మిదిటి దండనజేసి గురుప్రబోధచే
జయమును నొంది దుర్గిపురి సామిని జేరి భజింపుచిత్తమా। చిత్త-73 ప.

ఇందులో "యమును" అనే మూడక్షరాలు నాలుగు పాదాల్లోను ప్రాస స్థానాల్లో నిలుపబడ్డాయి.

"ష" కార ప్రాసతో కూడిన పద్యాలు కొన్ని సుబ్బదాసు శతకాలలో కనిపిస్తున్నాయి. వీటిని వ్రేళ్ళమీద లెక్కించవచ్చు. ఉదాహరణకి శ్రీ గోపాల శతకంలోని ఈ పద్యం గమనింపదగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్షింప నీకె చెల్లును
అక్షీణ కృపాబ్ధివగుచు ఆశ్రితజనులన్
పక్షీంద్రవాహన జనుల
శిక్షింపగ నీకె చెల్లు దుర్గి శ్రీగోపాలా । శ్రీగోపాల-21ప.

అట్లాగే

"వృక్షంబు లేక తిరిగెడు
పక్షివలెం ... . శ్రీగోపాల-68 ప.

"అక్షీణ కరుణా సాగర
పక్షీశ్వర .... విచిత్ర-89 ప.

ఈ పద్యాలు "క్ష" కార ప్రాసకు మరికొన్ని ఉదాహరణలు.

సుబ్బదాసు పద్యాలలో యతి, గణ భంగాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి సుబ్బదాసు సహజ పాండిత్యుడగుట వలన ఛందో నియమాలకి అత్యంత ప్రాధాన్యమివ్వక రచించినందువలన కాని ముద్రాపకుల లోపం వలన కాని ఇవి జరిగి యుండవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలు – ఆలంకారిక రచన

అలంకారికులు అలంకారాలను రెండు విధాలుగా చెప్పారు. ఒకటి శబ్దాలంకారాలు రెండు అర్థాలంకారాలు. సుబ్బదాసు శతకాలలోని శబ్దాలంకారాలను ముందు పరిశీలించి, అనంతరం అర్థాలంకారాలను పరిశీలించటం జరుగుతుంది.

శబ్దాలంకారాలు :

శబ్దాన్ని ఆశ్రయించుకొని యుండేవి శబ్దాలంకారాలు. కవి తన రచనలో చేసిన శబ్దాల యొక్క ఏర్పాటు క్రమాన్ని బట్టి ఈ అలంకారా లేర్పడుతాయి. ఏ శబ్దం కవి ఏర్పరచిన క్రమాన్ని తప్పినా అలంకారం లోపిస్తుంది. శబ్దాలంకారాలు సహజంగా సజాతీయ వర్ణాల ఆవృత్తివలన చెవులకింపుగా ఉండి పాఠకునిలో రసాస్వాదనను కలిగిస్తాయి.

శబ్దాలంకారాలు ముఖ్యంగా మూడు రకాలు. 1. అనుప్రాసాలంకారం, 2. యమకం, 3. ముక్తపదగ్రస్తం. అనుప్రాసాలంకారమే ఛేకానుప్రాసం, వృత్త్యనుప్రాసం, లాటానుప్రాసం అను భేదాలతో ఉంది. ఇవిగాక ప్రాసాక్షరాల్ని, ఇతర అక్షరాల్ని పద్య పాదాలలో అందంగా ఆవృత్తిచేస్తూ పద్యానికి శోభ కలిగించటం కూడా ఉంది. అలాంటిదే అంత్యానుప్రాసం.

సుబ్బదాసు శతకాలలో మనకు ఛేకానుప్రాసం, వృత్త్యనుప్రాసం, అంత్యానుప్రాసం, యమకం మాత్రమే కన్పిస్తున్నాయి.

ఛేకానుప్రాసాలంకారము :

అవ్యవహితములగు వ్యంజనముల జంటలు వ్యవధానము లేకుండగా ఆవృత్తమైనచో ఛేకానుప్రాస మనబడును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కానివి కావుకావు తన కర్మవశంబులు పోవుపోవు రా
నివి రావురావు జితరాక్షస లేనివి లేవులేవు మీ
ధ్యానమె లావులావు హరిదాసుడ నన్నిక ద్రోవుద్రోవు మీ
దీనునికావు దుర్గిపురి దేవ రమేశ త్రిలోకవందితా। త్రిలోక-38 ప.

ఈ పద్యంలో కావు కావు, రావు రావు, లేవు లేవు, లావు లావు, ద్రోవు ద్రోవు ఈ జంటలు ఆవృత్తి కావటంచేత ఇది ఛేకానుప్రాస మయింది.

వృత్త్యను ప్రాసాలంకారము :

సుబ్బదాసు శతకాలలో వృత్త్యనుప్రాసాలకు కొదవ లేదు. "ఒకే అక్షరం పెక్కుమార్లు ఆవృత్తి అయితే వృత్త్యను ప్రాసమవుతుంది." [1] ఒక అక్షరమే కాకుండా అంతకు మించిన అక్షరాల ఆవృత్తి కూడా వృత్త్యను ప్రాసంగా పేర్కొన బడింది. [2]

సుబ్బదాసు త్రిలోక వందిత శతకంలోని ప్రతి పద్యం ఇంచుమించుగా వృత్త్యను ప్రాస లక్షణానికి లోబడి వుంది. మిగిలిన శతకాల్లో కూడా వృత్త్యాను ప్రాసాలు ఎక్కువే. త్రిలోక వందిత శతకంలోని ఈ క్రింది పద్యం సుబ్బదాసు వృత్త్యాను ప్రాసాన్ని తీర్చి దిద్దటంలో నేర్పరి అని రుజువు చేస్తుంది.

అలికులవేణి లక్ష్మికమలాలయ యిందిర కీరవాణి కో
మల యుగపాణి భూతిగలమానిని పై భవశ్రేణి, మా, రమా
యలికులవేణి సారసభవామరప్రాణి యనుంగుతల్లి మా
వలచినరాణి దుర్గిపురి వాస రమేశ త్రిలోక వందితా। త్రిలోక ప. 34

1. "ఒక్క వర్ణంబు కడదాక నుద్ధరింప
పరగు జృంభణ వృత్త్యను ప్రాసమయ్యె" - కావ్యాలంకారసంగ్రహం 475
2. "ఏక ద్వి ప్రభృతీనాంతు వ్యంజనానామ్ యథాభవేత్
పునరుక్తి రసానామ వృత్త్యనుప్రాస ఇష్యతే" - ఆంధ్రప్రతాపరుద్రీయం
(ఉధృతం) ద్వి. భా. పు-94.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందులో సుబ్బదాసు "లి" "ణి" ఈ రెండు అక్షరాల్ని విడివిడిగా పలుమారులు ఆవృత్తిజేసి ఈ పద్యానికి వింతశోభ కూర్చాడు. ఇలాంటి రచన సుబ్బదాసుకు నల్లేరుపై బండి నడక.

అదే విధంగా "ంచి" అనే బిందుపూర్వక అక్షరాన్ని పలుమారులు ఆవృత్తి చేసి రచించిన చిత్తశతకంలోని ఈ క్రింది పద్యం గమనింపదగింది.

ముంచిన మోహజాలమున మూలను సిగ్గుబడించి యడ్డమే
తెంచిన నత్తమామలను తీవ్రముగా నటుద్రోచి. తన్ను కా
మించి వరించి వేగమె సమీపమునకున్ జనుదెంచి వేణుపూ
రించిన కృష్ణ దుర్గిపురి శ్రీహరిజేరి భజింపు చిత్తమా। చిత్త-12 ప.

ఇందులో "ంచి" ఆవృత్తిచేసి ప్రాస స్థానంలో ఉంచినందువలన పద్యానికి వింతతూగు వచ్చింది. ఇది సుబ్బదాసు వృత్త్యనుప్రాస రచనకు మరొక చక్కని ఉదాహరణ.

అట్లాగే శ్రీ గోపాల శతకంలో సుబ్బదాసు "ంగ" బిందుపూర్వక గకారాన్ని ఆవృత్తిజేసి రచించిన వృత్త్యనుప్రాసం రమణీయంగా వుంది.

అంగజ జనక విహంగ తు
రంగ కలుషభంగ లక్ష్మీరమణీ హృదాబ్జా
భృంగ సదయాంతరంగ
శృంగార విలాస దుర్గి శ్రీ గోపాలా। శ్రీగోపాల-31 ప.

ఈ విధంగా సుబ్బదాసు రచించిన వృత్త్యనుప్రాసా లెన్నో కవిజన మనోభిరామంగా ఉన్నాయి.

యమకము :

సుబ్బదాసు శతకాల్లో ఉన్న యమకాలను వ్రేళ్ళమీద లెక్కించవచ్చు. ఉన్న రెండు మూడైనా మనోహరమైనవే. సుబ్బదాసులోని విశేషం అలంకారాన్ని అలంకరించినట్లుండదు. అది సహజ శోభతో అలరారుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమానమైన వర్ణముల జంటగాని సముదాయముగాని అర్థభేదంతో ఆవృత్తి మైన యమకమగును. సుబ్బదాసు యమకాలంకారం రచించటంలో కూడా దిట్ట అని చెప్పటానికి తార్కాణమే ఈ క్రింది పద్యం

శ్రీకరములు బుధసంతో
షాకరములు భీకరములు సురలకు నెల్లన్
ఏ కరములో ఆ కరములు
నీ కరములె మాకళత్ర నిఖిల విచిత్రా। విచిత్ర - 18 ప.

ఇందులో మొదటి పాదములోని శ్రీకరములు పదానికర్థం సంపదనిచ్చేవి అని, అట్లాగే సంతోషకరములు అంటే సంతోషాన్ని ఇచ్చేవి అని, భీకరములు అంటే భయాన్ని కలిగించేవి అని, ఈ విధంగా 'కరములు' అనే నాలుగక్షరాలు అర్థ భేదంతో ఆవృత్తిగావటం జరిగింది. అందుచేత ఇది యమకమయింది. ఇదే విధంగా విచిత్ర శతకంలోని ఈ క్రింది పద్యం యమకానికి చక్కని ఉదాహరణ.

ఏరంగమందు పొంగరు
లారంగను నారగింతు నాకలిగొని నీ
పారంగము శ్రీరంగము
నీరంగమె మాకళత్ర నిఖిల విచిత్రా। విచిత్ర-31 ప.

ఈ పద్యంలో రంగ" శబ్దము అర్థభేదంతో ఆవృత్తి అయింది. విచిత్ర శతకంలోని 28 వ పద్యంలో 'చరములు' 9 వ పద్యంలో 'పదములు' అర్థభేదంతో ఆవృత్తి పొందాయి. అందుచేత ఆ పద్యాలు కూడాయమకానికి ఉదాహరణలుగా నిలిచాయి.

అంత్యానుప్రాసాలంకారము :

అంత్యానుప్రాసాలు వేయటంలో పోతన ఎంత ప్రసిద్ధుడో సుబ్బదాసు కూడా అంతటి నేర్పరి. సుబ్బదాసు శతకాల్లో గోపాల శతకం సీస పద్య రచనతో కూడిన శతకం. ఇందులోని మూడు పంతులు పద్యాలు అంత్యానుప్రాసంతోనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచింపబడ్డాయి. సీసపద్యం పాదం రెండు భాగాల చివర, ఎత్తుగీతిలోను, అంత్యాను ప్రాసంగా సంయుక్త అక్షరాన్ని వేసి, చించటంలో సుబ్బదాసు ప్రసిద్ధుడు. గోపాల శతకంలోని ఈ క్రింది పద్యమే దానికి తార్కాణం.

అదిని నీనాభియందు తామర మొల్వ
భువనముల్ నిర్మించ బుట్టెనల్వ
నీ మహాద్భుతములు నిగమాంతములు దల్వ
మోక్షార్థులై మునుల్ మొనసి కొల్వ
నమరులు నీ భృత్యులై ముందరను నిల్వ
శరణొంద ఆ నిశాచరుల గెల్వ
దుర్యోధనుడు పల్వ దుశ్శాసనుడు తుల్వ
చేరి యా ద్రౌపది చీరలొల్వ

నభయమీయవే కృష్ణా। యటంను విల్వ
చీరె మొల బాయకుండ జేసితివి నిల్వ
శ్రీరమా దేవిలోల। కౌశేయ చేల
భక్తజనపాల। దుర్గి గోపాల శీల। గోపాల - 6 ప.

ఇందులో "ల్వ" అనే సంయుక్తాక్షరాన్ని అన్ని పాదాల చివర వేసి సీస పద్యానికి వింత అందాన్ని చేకూర్చాడు సుబ్బదాసు.

అంత్యాను ప్రాసంగా నాలుగు సీస పాదాల చివర "ఏమి?" అనే ప్రశ్నార్థకంతో రచించటమే కాక ఎత్తుగీతియలో కూడా ఆదే శబ్దం ఉపయోగించి సీసానికి చక్కని తూగు తెచ్చాడు సుబ్బదాసు, అదీ గోపాల శతకంలోని పద్యమే.

ఉపరంబు ముల్లోక సదయమై దేవకి
యుదరంబున నొదిగి యుండుటేమి?
శతపత్రభవుడు నీసుతుడయ్యు వసుదేవ
సుతుడవై చరియించు చుండుటేమి?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సచరాచరంబులు సాకెడివాడపై
బిడ్డడంచు యశోద బెంచుటేమి?
భువనంబులన్నియు పోషింపగాగల్గి
గోగణంబుల గాచుకొనుటయేమి?

లోకపాలకుడను పేరు నీకు గల్గి
గోపనామంబు ధరియించుకొను టదేమి।
శ్రీరమాదేవిలోల। కౌశేయ చేల
భక్తజనపాల। దుర్గి గోపాల శీల। గోపాల - 15 ప.

సుబ్బదాసు సీస రచనలోని మరొక విశేషం, సీస పాదం మొదటి భాగాన్ని రెండుగా విరిచి రెండు ప్రాసాక్షరాలు వేసి పాదం రెండవ భాగం చివర అన్ని పాదాల్లోను సమంగా ఉండేటట్లు ప్రాసనుంచటం.

"దేవతలను బట్టి దితిజేశ్వరుడు పెట్టి
పనులు చేయించగా భయము బుట్టి" గోపాల - 11 ప.

ఈ క్రింది సీస పద్యం, అంత్యప్రాసను మరొక పద్ధతిలో వేయటానికి ఉదాహరణంగా పేర్కొనవచ్చు.

సకలమూర్తులుదాల్చు సామర్థ్యమును గల్గి
బాలక్రీడల రూపు బడయుటరుదె?
క్ష్మాతలంబెత్తిన సామర్థ్యమును గల్గి
గోవర్ధనము దాల్చుకొనుట యరుదె?
....
గోపాల - 14 ప.

ఇందులో సీస పద్యం మొదటి భాగం చివర "గల్గి" వేసి రెండవ భాగం చివర "అరుదె" ఉంచటం జరిగింది. ఈ పద్ధతినే సుబ్బదాసు నాలుగు పాదాలలోను అనుసరించి సీస పద్యాన్ని చక్కగా రచించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రసప్రసంగం లేనిపట్ల కూడా అనుప్రాసం ఛందమును శృతిరంజకము గావించి చరితార్థమే యగును. నన్నయగారి అక్షర రమ్యత చాలవరకు ఈ అనుప్రాసము నాశ్రయించి యున్నది" [1] అనే పాటిబండ్ల మాధవశర్మగారి అభిప్రాయాన్ననుసరించి సుబ్బదాసు తన శతక రచనలో అక్షర రమ్యతను ప్రాసాలంకారాల వలన సాధించాడని చెప్పవచ్చు.

ఇది సుబ్బదాసు శబ్దాలంకారాల్లో ఉన్న ప్రత్యేకత.

అర్థాలంకారాలు :

అర్థాన్ని ఆశ్రయించి యుండేవి అర్థాలంకారాలు. శబ్దాలంకారాల్లోలాగా ఇందులో కొన్ని శబ్దాలను మార్చి వాటికి బదులు అదే అర్థం గలిగిన వేరే శబ్దాల నుపయోగించినా అలంకార స్వరూపం మారదు.

"అలంకారములు పరిమిత పదజాలముతో అపరిమిత భావచ్ఛాయలను ప్రకటించుట కేర్పడిన భావప్రకటన సాధనములు. వాని రమణీయతకు కారణము భావగాఢత్వము, శబలత్వము, తన్మూలమున రసత్వమును" [2] అని అర్థాలంకారాల విషయంలో దువ్వూరి రామిరెడ్డిగారు చెప్పిన విషయం ఎంతో సముచితంగా యుంది.

చాలా మంది పండితులు అలంకారాలు బాహ్యసౌందర్య హేతువులని భావించటం కద్దు. అయితే కావ్యానికి అంతః సౌందర్యాన్నిచ్చే గుణాలు కావ్యానికి ఎంత ముఖ్యమో బాహ్య సౌందర్యాన్నిచ్చే అలంకారాలూ అంతే ముఖ్యం. అలంకారాలు శరీరంకంటే భిన్నాలని వాటిని తీసివేస్తే అసలు కవితా శరీరమే దెబ్బ తింటుందని చెప్పవచ్చు.

అలంకారాలు కవి చెప్పదలచుకొన్న భావాన్ని స్ఫుటంగా, సూటిగా పాఠకుని హృదయంలోకి ప్రవేశపెట్టటానికి తోడ్పడతాయి. కొంతసేపు తర్కించి,

---

1. ఛందఃశిల్పము - పాటిబండ్ల మాధవశర్మ, పుట 187.
2. కవికోకిల గ్రంథావళి - 4 వ సంపుటం, దువ్వూరి రామిరెడ్డి, పుట 146.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విమర్శించి, వివరిస్తేగాని బోధపడని విషయాలు సహితం అలంకారాల వలన వెంటనే సుబోధకమవుతాయి.

అర్థాలంకారాలలో ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష మొదలైనవి నూరు దాకా ఉన్నా సుబ్బదాసు శతకాలలో మాత్రం ఉపమ, అర్థాంతరన్యాస, క్రమాలంకారాలు మాత్రమే కనబడుతున్నాయి. వాటిని ఇక్కడ పరిశీలించటం జరుగుతుంది.

ఉపమాలంకారము :

ఉపమేయ ఉపమానాలకు సాదృశ్యం మనోహరంగాచెప్పిన ఉపమాలంకార మవుతుంది. సుబ్బదాసు తన శతకాల్లో ఉపమాలంకారాని కిచ్చిన ప్రాముఖ్యత మరే ఇతర అర్థాలంకారానికి ఇవ్వలేదనటం అతిశయోక్తి కాదు. సుబ్బదాసు ప్రసిద్ధ కవులుపయోగించే ఉపమానాలు కాక ప్రజల దైనందిన జీవితంలో వాడుకొనే ఉపమానాలను ఆదరించాడు. ఉదాహరణకు ఈ క్రింది పద్యమే తార్కాణం.

> నెమ్మనము నొవ్వకుండను
> సొమ్మును రాదీయవలయు సుగుణుని వద్దన్
> తమ్మిపువులోని మధువును
> తుమ్మెద త్రాగ్రోలినట్లు దుర్గిపురీశా !

తుమ్మెద తామరపువ్వుల మీద వ్రాలి అందులోని మధువును గ్రోలుట సహజం. అయితే తుమ్మెద వ్రాలినపుడు ఆ తమ్మిపూవు తన అందాన్ని కోల్పోదు. అట్లాగే మంచివాని యొక్క మనసు నొప్పించకుండా అతని దగ్గర నుండి సొమ్ము రాబట్టాలని చెప్తూ సుబ్బదాసు చక్కని ఉపమానాన్ని చెప్పాడు.

మానవుడు కాలమనే సర్పం చేత క్రమంగా మ్రింగబడుతున్నాడు. ఈ విషయం తెలిసికోలేక కూడబెట్టటానికి పడరాని పాట్లు పడుతున్నాడు. ఇది పురుగుల కేగబోయిన కప్ప పాము నోట్లో చిక్కినట్లుంది అంటూ చిత్తశతకంలో చెప్పిన ఈ క్రింది పద్యం ఉపమాలంకారానికి చక్కని ఉదాహరణ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుగులకేగబోయి తనపొడగానక పామునోట దు
ష్కరముగ నుండు కప్పవలె, కాలభుజంగము మ్రింగుచుండుటే
యెరుగక సంచితార్థములకేగగ నేటికిః శ్రీహరీ। హరీ
శరణని మ్రొక్కి దుర్గిపురి సామినిజేరి భజింపు చిత్తమా। చిత్త-71 ప.

ఐహిక విషయాలతో పొద్దుబుచ్చక హరినామ స్మరణచేసి భగవంతుని చేరాలని చక్కని ఉపమానంతో తన మనస్సుకు చెప్పుకోవటం రమ్యంగావుంది. ఇక్కడ జీవుడు - కాలాన్ని ఉపమేయాలుగా జేసి, కప్పని- పాముని ఉపమానంగా చేయటం చక్కని దృష్టాంతం.

కాపురముండే ఇంట్లో రాత్రివేళ ఏ వస్తువు ఎక్కడుందో తెలుసుకోలేక దీపం వెలిగించి పనులు పూర్తి చేసుకొని నిద్రపోయినట్లుగా పాపమనే చీకటి తొలగని ఈ శరీరంలో జ్ఞానమనెడి దీపం వెలిగించి దుర్గి గోపాలుని చేరుకోమని చెప్పే చిత్తశతకంలోని ఈ క్రింది పద్యంకూడా ఉపమాలంకారానికి ఒక మంచి ఉదాహరణ.

కాపురమున్నయింట పొడగానక మాపటివేళ మానవు
ల్దీపముబెట్టి కార్యములు దీరిచి నిద్దుర జెందినట్టుగా
పాపమటన్న చీకటెడబాయని యీ గృహమందు జ్ఞానమన్
దీపము బెట్టి దుర్గిపురి దేవుని జేరి భజింపు చిత్తమా। చిత్త-74 ప.

మబ్బులు వస్తూ, పోతూ ఉన్నట్లే తనువులుకూడా వస్తూపోతూ ఉంటాయి. కాని ఆత్మ ఒక్కటే శాశ్వతమైనది. దానికి సృష్టి, స్థితి, లయలులేవు. ఈ భావాన్ని ఒక చిన్న కందపద్యంలో సుబ్బదాసు రచించటం ఉపమాలంకారాలని ప్రయోగించటంలో అతడు ఎంతటి దిట్టో మనకు తెలుస్తుంది.

మినుఘనమై చనునట్టుగ
తను తనువై చనుచునుండు తను తనకేమిన్
జననస్థితి విలయంబులు
జనియింపవు మాకళత్ర। సకల విచిత్రా। విచిత్ర-104 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అల్పాక్షరాలతో అనల్పార్థాన్ని చిన్న ఉపమానం ద్వారా సాధించాడనటానికి ఇదొక మచ్చుతునక. ఇలాంటి చక్కని ఉపమాలంకారాలు మనకు సుబ్బదాసు శతకాలలో ఎన్నో కనిపిస్తాయి.

అర్థాంతరన్యాసాలంకారం.

అర్థాంతరన్యాసాలంకారాన్ని సుబ్బదాసు చాలాచక్కగా చెప్పాడు. ఒక సామాన్యవిషయం చెప్పి దాన్ని విశేషవిషయంచేత సమర్థించినా, లేక ఒక విశేష విషయంచెప్పి దాన్ని సామాన్య విషయంచేత సమర్థించినా అది అర్థాంతరన్యాసాలంకారమవుతుంది.

(ఉక్తిరర్థాంతరన్యాసః స్యాత్సామాన్య విశేషయోః - చంద్రాలోకము)

సుబ్బదాసు సామాన్య విషయంచెప్పి దాన్ని విశేష విషయంచేత సమర్థిస్తాడు. అయితే ఆ విషయాలు భారతరామాయణగాథల్లోనివి. అందరికీ తెలిసినవే. అయినా సుబ్బదాసు దాన్ని వివరించే పద్ధతి మాత్రం అనన్య సామాన్యం.

పాపంబు చెఱచు; అట్టిది
యా పద్ధతి నడువరాదు। అనుజుని సతితో
కాపురముజేసి రాముని
తూపునబడి చచ్చె వాలి దుర్గి పురీశా। శ్రీదుర్గి-91 ప.

పాపం వలన చెడు కలుగుతుంది. ఆ పద్ధతి ఎవరూ అనుసరించరాదు - ఇది సామాన్య విషయం. సోదరుని భార్యతో కాపురం చేయటం పాపం. ఇది కూడా సామాన్య విషయంగానే పరిగిణించబడుతుంది. ఈ సామాన్య విషయాన్ని రాముని తూపున బడి వాలి చావటం అనే విశేష విషయంతో సమర్థించి ఒక చక్కని అర్థాంతరన్యాసాన్ని మనకందించాడు సుబ్బదాసు.

అట్లాగే శ్రీ దుర్గిపురీశ శతకంలోని ఈ క్రింది పద్యం గమనించదగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మర్యాదా హీనునికడ
కార్యులు జేరినను హాని అబ్బును; ద్రోణా
చార్యులు భీష్ముడు నాదిగ
దుర్యోధనుగలసి చెడిరి దుర్గిపురీశా । శ్రీదుర్గి-85 ప.

మర్యాదాహీనుని కడకు అర్యులు చేరితే హాని కలుగుతుంది - సామాన్య విషయం. ద్రోణాచార్యులు, భీష్ముడు మొదలైనవారు దుర్యోధనునితో ఉండి చెడినవాళ్ళయ్యారు- ఇది విశేష విషయం.

అర్థాంతరన్యాసాలంకారానికి కేశవ శతకంలోని ఈ క్రింది పద్యం చక్కని ఉదాహరణ.

సమయమువచ్చుదాక దనశౌర్యము జూపగరాదు హీనశౌ
ర్యముగల వారికైనను యథార్థమదెట్లనగాను హీన
త్వముగల మూషికంబునకవారిత శౌర్యముగల్గునట్టి స
ర్పము నొక మాటునందొదుగు పట్టుటకై మదిగోరి కేశవా । కేశవ-81 ప.

అతి బలవంతుడైన బలహీనుని మీద సమయానుకూలంగా తన శౌర్యం చూపాలి - అనేది సామాన్య విషయం. హీనసత్వము కల్గిన ఎలుకను పట్టటానికి బలవంతమైన సర్పము చాటున దాగి యుంటుంది. - ఇది విశేష విషయం. ఇక్కడ సామాన్య విషయం విశేష విషయంచేత సమర్థింపబడింది. ఇది సుబ్బదాసు అర్థాంతరన్యాసానికి మరొక చక్కని ఉదాహరణ.

క్రమాలంకారం :

ఒక క్రమం చెప్పి క్రమికొసమన్వయం చేస్తే క్రమాలంకారమవుతుంది. గోపాల శతకంలో వ్రాసిన ఈ క్రమాలంకారం గమనింపదగింది.

ధర్మంబుచే వచ్చు ధనము చాలునటంచు
సంతుష్టినొందని జనవిభుండు
ఎంతయిచ్చిన చాలదింక కావలెనంచు
భ్రమబాయకుండెడు బ్రాహ్మణుండు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లజ్జచే తిరుగక లాలించు మాటల
నాడకుండెడు గణికాంగనయును
పురుషులగని లజ్జబొందక తిరిగెడు
అమిత భాషలను కులాంగనయును

ధరణీపతిగాడు, భూసురుడు, వేశ్య
కాదు కులసతి చెడిపోయికాదు జగతి
శ్రీరమాదేవిలోల। కౌశయ చేల।
భక్తజనపాల। దుర్గి గోపాలశీల। గోపాల - 65 ప.

ధర్మపద్ధతిలో వచ్చే ధనంతో తృప్తి పొందని రాజు రాజుగాడని, ఎంత ఇచ్చినా తృప్తి పొందని బ్రాహ్మణుడు బ్రాహ్మణుడు గాడని, పురుషులను వశపరచుకోటానికి తీయని మాటలు చెప్పని వేశ్య వేశ్య కాదని, పురుషులను గని సిగ్గుతో మెలగని కులస్త్రీ కులస్త్రీ గాదని సుబ్బదాసు పై పద్యంలో చెప్పిన క్రమానికి ఎత్తుగీతియలో సమన్వయం ఉంది. కనుక ఇది క్రమాలంకారమైంది.

ఈ విధంగా సహజ కవి అయిన సుబ్బదాసు ఉద్దండ కవులకు తీసిపోని విధంగా ఔచితీసహితంగా అలంకారిక రచన చేశాడు. పైన ఉదాహరించిన పద్యాలు కేవలం మచ్చుతునకలే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలు - భాషా సౌందర్యం

సుబ్బదాసు శతకాలలోని భాషా సౌందర్యానికి కారణభూతమైంది అతడు వాడిన పదజాలం. సుబ్బదాసు తన శతక రచనలో సంస్కృత సమాస భూయిష్ఠ రచనను పరిహరించి సామాన్య పాఠకుని కూడా రంజింప జేయడానికి దేశ్య పదాలతో రచన కొనసాగించాడు. తత్సమ, తద్భవ, దేశ్య పదాలలో తత్సమ, తద్భవ పదాలకు ప్రాధాన్యమివ్వక జీవద్భాషయైన సమకాలికమైన భాషలోని దేశ్య పదాలనే తన శతకాల్లో వాడాడు. అందుకు కారణం తను భక్తుడై ఆ భక్తిని పది మందికి ప్రబోధించాలనే తలంపు కానోపు. దీనికి తోడు సుబ్బదాసు తన శతక రచనలో తెలుగునాటనున్న ప్రసిద్ధమైన నానుడులు, పలుకుబడులు ఉపయోగించాడు. ఈ అధ్యాయంలో ముందుగా తన రచనలో సుబ్బదాసు తెలుగు పదజాలాన్ని వాడిన తీరు పరిశీలించి అనంతరం నానుడులు, పలుకుబడులు పరిశీలించడం జరుగుతుంది.

సుబ్బదాసు శతకాల్లో శ్రీ దుర్గిపురీశ శతకంలోని చాలా పద్యాలు అచ్చ తెలుగు పదాలతో వ్రాసినటువంటివి. అందుకు ఉదాహరణ ఈ క్రింది పద్యం.

నెమ్మనము నొవ్వకుండను
సొమ్మును రాదీయవలయు సుగుణుని వద్దన్
తమ్మిపువులోని మధువును
తుమ్మెద త్రాగోలినట్లు దుర్గిపురీశా ! శ్రీదుర్గి – 56 ప.

ఈ పద్యంలో సుగుణుని, మధువు, దుర్గిపురీశ ఈ మూడు పదాలు మినహాయించి మిగిలిన పదాలన్నీ అచ్చతెలుగు పదాలే. త్రిలోకవందిత శతకంలో ఆంధ్ర నామ సంగ్రహంలో లాగ శబ్దానికి అర్థం యిచ్చే క్రింది పద్యం గమనించదగింది.

కలుగని యన్నబొక్క శునకంబని పల్కుటకుక్క అంగి పే
రలవడగాను చొక్క శివమని వచించుట నక్క యంకుసం
బులు యనగాను ముక్కు యదుభూషణ పార్శ్వము పక్క వేరు
వేల్పులకిక మ్రొక్క దుర్గియదు పుత్ర రమేశ త్రిలోక వందితా ।
త్రిలోక – 35 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలాంటి పద్యాలు సుబ్బదాసు విచిత్ర శతకంలో సుమారు 40 కంద పద్యాలున్నాయి. అందుకు ఈ క్రింది పద్యం ఒక ఉదాహరణ.

కొమ్మలు శాఖలు మగువలు
తమ్ములు యనగాను యనుజ తామరసంబుల్
కొమ్మలు లేఖలు కేకులు
నెమ్మలుగిద మా కళత్ర నిఖిల విచిత్రా।

ఈ పద్యంలో సుబ్బదాసు ఒక పదమిచ్చి దానికి నానార్థాలు కూడా ఇవ్వటం గమనించదగినది.

సుబ్బదాసు తేటతెలుగు పదాలతో వ్రాసిన పద్యాలు ప్రతి శతకంలోనూ ఉన్నప్పటికి వాటన్నిటిని ఉదాహరించటం కుదరదు కనుక ఇక్కడ కేశవ శతకం లోని పద్యం ఒకటి ఉదాహరించడం జరిగింది.

కాయముపండి కండ్లపొరగప్పకమున్నె బలంబు దేహమున్
బాయకమున్నె దంతములు పాడునదప్పకమున్నె బాంధవుల్
రోయకమున్నె లంపటమురొప్పు ఘటింపకమున్నె తెల్సిపో
జేయకమున్నె మీభజనజేయుట మేలుగదయ్య కేశవా। కేశవ41 ప.

వార్ధక్యం వచ్చి కండ్లు కనిపించకపోయిన తరువాత, శక్తి ఉడిగి పోయిన తరువాత, పండ్లు ఊడిపోయిన తరువాత, మతిస్థిమితం లేకుండా పోయిన తరువాత అందరూ అసహ్యంచుకొనేటపుడు మిమ్ములను పూజించటం కష్టం అందుకని ముందుగానే, అంటే వార్ధక్యం రాక ముందే మిమ్మల్ని పూజించాలని దుర్గి గోపాలునికి విన్నవించుకొంటాడు సుబ్బదాసు. ఏ ఇతర కవి కూడా పై భావాన్ని ఇంత కన్నా తేట తెలుగు పదాలతో వ్రాయలేదేమో! అట్లాగే మిగిలిన శతకాల్లో చక్కని తేట తెలుగు పదజాలంతో రచించబడిన ఎన్నో పద్యాలు సుబ్బదాసు భాషా సౌందర్య పోషకాలు.

సుబ్బదాసు తేట తెలుగు పదాలతో రచన చేసినా అక్కడక్కడా కొన్ని పద్యాలు సంస్కృత పద భూయిష్టమైనవి కనిపిస్తాయి. ఇవి సుబ్బదాసుకు ఉన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృత భాషా పాండిత్యాన్ని తెలియజేస్తూ అతని రచనకు వింత సొయగాన్ని అందించాయి. ఉదాహరణకు గోపాల శతకంలోని ఈ క్రింది పద్యం గమనింప దగింది.

వనజాలయాసంగ । వైనతేయకురంగ
పరమమునీంద్ర హృత్పద్మభృంగ ।
భవభయ గణభంగ పదపద్మనతలింగ ।
హరణదైతేయ భీకరనృసింగ ।
నీల మేఘాంగ సన్నిభ । పదోద్భవ గంగ ।
అమిత వైభవ కరుణాంతరంగ ।
ఫణిరాట్చకాశింగ । పాలనమాతంగ ।
మాధవ । పాప తమఃపతంగ ।

వనజసన్నుత ధ్వజ విహంగ
దితిసుత ప్రాణనాశన ధృత రథాంగ
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల ।
భక్తజనపాల దుర్గిగోపాల శీల । గోపాల - 8 ప.

కొన్ని శతకాల్లో షష్ట్యంతాలు లాగా చివర కొన్ని పద్యాలు వ్రాస్తాడు సుబ్బదాసు. ఆ పద్యాల్లో కొన్నిచోట్ల రచన సంస్కృత పద భూయిష్టంగా కనబడుతుంది శ్రీ గోపాల శతకంలోని ఈ క్రింది పద్యం అందుకొక ఉదహరణ.

మాధవ సురేంద్ర వందిత
భూధర ధర సర్వదేవ పూజితదుర్గాం
బోధిశయన గరుడధ్వజ
శ్రీధర శ్రీపాల దుర్గి శ్రీ గోపాలా । శ్రీ గోపాల-98 ప.

ఈ విధంగా సుబ్బదాసు శతకాల్లో సంస్కృత పద సమేతమైన పద్యాలు కొన్ని, తేటతెలుగు పదాలతో నిండిన పద్యాలు ఎన్నో కలసి అతని భాషా సౌందర్యాన్ని వేలార్చాయి. సుబ్బదాసు భాషా సౌందర్య పోషకాలైన నానుడులు ముందు పరిశీలించి అనంతరం పలుకుబడులను పరిశీలించటం జరుగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాలలోని నానుడులు - పలుకుబళ్ళు :

ఏ భాషకైనా సౌందర్య పోషకాలు ఆ భాష మాట్లాడే ప్రజలలోని నానుడులు - పలుకుబళ్ళు. భాషని సజీవ స్రవంతిలాగా ప్రవహింపచేస్తూ, భాషకి అందచందాల్ని కలిగిస్తూ, ఆ భాష మాట్లాడే జాతీయుల యొక్క ప్రత్యేకతని నిలబెట్టేవే ఈ నానుడులు పలుకుబళ్ళు.

ఈ నానుడులకు సామెతలనే పదాన్ని పర్యాయ పదంగా వాడుతున్నారు. వీనినే సుద్దులు, జనశ్రుతులు, లోకోక్తులు అని భిన్న నామాలతో వ్యవరిస్తున్నారు. సుబ్బదాసు శతకాలలో ఈ నానుడులు సందర్భోచితంగా, చక్కగా రచించటం జరిగింది. ఉదాహరణకు కేశవ శతకంలోని ఈ క్రింది పద్యం గమనించదగింది.

ఏ నరుడైననేమి ? నిను హెచ్చిన భక్తిని పూజచేయుచున్
మానక నీపదద్వయ సమంచిత దాస్యము జేసినన్ దయాం
భోనిధి। పాప పుంజములు పొందునె మానవుడీ ధరిత్రిలో
నేనుగునెక్కి కుక్కలకు నేల భయంబును బొంద ? కేశవా।

ఇక్కడ భక్తి అనే ఏనుగు నెక్కిన వానికి పాపమనే కుక్కలతో భయము లేదంటూ సుబ్బదాసు ఉపయోగించిన నానుడి ఎంతో సందర్భోచితంగా ఉంది.

కాకకు చల్లదనంబును
ఆకలికిని రుచియు పచియు అల్పునకును సు
శ్లోకార్థ రచన కుక్కల
తోకలు చక్కంగ రావు దుర్గిపురీశా। శ్రీదుర్గి - 26 ప.

దుర్గిపురీశ శతకంలోని ఈ పద్యంలో ఎంత సరిజేసినా కుక్కతోక వంకర పోదో, అట్లాగే అగ్నికి చల్లదనము, ఆకలికి రుచి, అల్పునకు పాండిత్యము అబ్బదని సుబ్బదాసు పేర్కొన్న విధం కమనీయంగా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజంలో చిన్నా పెద్దా అనేది ఉంటుంది. ఉదాహరణకు ఎద్దుకు బరువైన గోతాన్ని ఎత్తితే కొంతదూరమైనా మోయగలదు. అదే కుక్క కెత్తితే కూలబడు తుంది. కనుక అల్పురు అల్పుదేనని, అల్పుడు అధికుడు గావటం కష్టమని ఈ క్రింది పద్యంలో వివరిస్తాడు.

తక్కువ లెక్కువ లేటికి
కుక్కబలిసి మోయగలదె గోనెయు మిగులన్
డొక్కైకన ఎద్దుకెత్తిన
త్రొక్కి నడచు కొంతసేపు దుర్గిపురీశా। శ్రీదుర్గి-72 ప.

ఇట్లాంటిదే గోపాల శతకంలోని మరొక్క ఉదాహరణ. దుష్టుడు ఉన్నతమైన స్థానంలో ఉన్నా తన నైజ గుణాన్ని మానలేడంటూ ఈ క్రింది పద్యంలో ఆ భావాన్ని తెలియజేస్తాడు.

"గోవుల పొదుగులను గోమారిక్షీరముల్
గ్రోలునా నెత్తురు గ్రోలుగాక గోపాల - 40 ప.

గోమారి గోవుల పొదుగులో వుంటుంది. అది పొదుగులోని పాలను త్రాగక రక్తాన్ని పీలుస్తుంది. అట్లాగే దుష్టుడు ఉన్నత స్థాయిలో వున్నా చెడే చేస్తాడు.

పాత్రమ్మెరిగి దానము
క్షేత్రమెరిగి విత్తనంబు క్షితినిడవలయున్
ఆత్రంబులేక పుణ్యుల
స్తోత్రంబును జేయవలయు దుర్గిపురీశా। శ్రీదుర్గి - 48 ప.

మనము సారవంతమైన భూమిలో విత్తితే ఎంతో ఫలితమొస్తుంది. అట్లాగే దానం కూడా సరియైన వానికిస్తే అది సద్వినియోగమౌతుంది. అట్లాగే మంచివారిని మాత్రమే స్తుతించాలని సుబ్బదాసు అంటాడు.

ఆత్మ అనేది మన శరీరంలో ఉండగా అది ఎక్కడో ఉందని ఉన్నఊరు వదలి చాలామంది అడవులవెంట తిరుగుతారని అది భుజం మీద మేకను పెట్టుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెర్రిగొల్లడు భూములన్నీ పెదకునట్లు ఉంటుందని సుబ్బదాసు ఎంతో సందర్భోచితంగా ఈ క్రింది పద్యంలో నానుడి ఉపయోగించటం గమనించదగింది.

ఘటములో నున్న యాత్మను కానలేక
భుజముపై నున్న గానక భూములందు
పెర్రిగొల్లడు మేకను పెదకినట్లు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త-48 ప.

"ముత్యముతో గంపెడు తులమాగగలపేరాళ్ళు" శ్రీదుర్గి-25 ప.

"కన్నులు లేనివాడు భువికానని వానిని గూడి యేగినట్లు" చిత్త-62 ప.

మొదలైన నానుడులు సుబ్బదాసు రచనకు సౌందర్యాన్ని కూర్చాయి.

సామెతలు ఏవిధంగా ఒక జాతికి సంబంధించిన సాంప్రదాయాన్ని తెలియజేస్తాయో అదేవిధంగా పలుకుబడులు కూడా. పలుకుబడులు విడివిడిగా పొడి మాటలులాగా మనకు కనిపించినా అవి సమ్మేళనం చెంది ఒక సూక్ష్మ భావాన్ని అందిస్తూ భాషకు ప్రవాహ శీలాన్ని ప్రసాదిస్తాయి.

సుబ్బదాసు శతకాలలోని పలుకుబడులు అతనికి భాషా సౌందర్యాన్ని ఏవిధంగా ఇనుమడింపచేసి పెట్టాయో ఇక్కడ పరిశీలించటం జరుగుతుంది.

1. దొంగ పశువు మెడగట్టిన దుంగ. శ్రీదుర్గి - 3 ప.

పశువుల కాపరి పశువును మేతకు తోలుకొని పోయినపుడు అది తప్పించుకొని పోయి వేరే రైతు పొలంలో పడకుండా దాని మెడలో "గుదిబండ" అంటే కాళ్ళకు అడ్డంపడి పరుగెత్తకుండా చేసేటట్లు కొంచెం పొడవున్న కొయ్యను కడతారు. ఇది దొంగ గొడ్డుకు సూచన. అట్లాగే దొంగ భక్తుడు శివుని పూజించకుండా భక్తుడిలాగా మెడలో ఒక లింగకాయ కట్టుకుంటాడని కపటభక్తుని నిరసిస్తాడు సుబ్బదాసు.

2 "తూపవబడి చచ్చు" శ్రీదుర్గి - 91 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాపంబు చెలమ। అట్టిది
యీ పద్ధతి నడువరాదు అనుజునిసతితో
కాపురము చేసి రాముని
తూపున బడి చచ్చె వాలి దుర్గిపురీశా। శ్రీదుర్గి - 91 ప.

ఇందులో సుబ్బదాసు పౌరాణిక విషయాన్ని చెప్పి అనుజునిసతితో కాపురము చేసిన వాలి రాముని బాణముతో చనిపోయాడని అట్లాగే అనుచితమైన పద్ధతిలో నడవ రాదని చెప్పే సందర్భంలో ప్రయోగించిన ఈ పదం ఎంతో రమ్యంగా ఉంది.

3. "తుప్పున ఉమియంగ వలయు" శ్రీదుర్గి - 19 ప.

ఏదైనా తప్పుపని చేసినపుడు పల్లెటూళ్ళలో ప్రజలు ఆ తప్పుపని చేసిన వాడితో యితరులు వింటే తుప్పున ముఖాన ఊస్తారు అంటారు. సుబ్బదాసు ఈ పలుకుబడిని వాడి దానికి శాశ్వతత్వాన్ని కలిగించాడు.

4. "దున్నక పండెడి యెద్దు" త్రిలోక - 8 ప.

సుబ్బదాసు వ్యవసాయదారుడు. అందుచేతనే ఆ వ్యవసాయ రంగంలోని ఈ పదాలను చక్కగా వినియోగించుకొన్నాడు తన రచనలో. దుర్గి గోపాలుని ప్రార్థన చేయని మొద్దు దున్నక పండెడి ఎద్దులాంటి వాడని తన భావాన్ని వ్యక్తం చేశాడు.

5. "కందెన ప్రియంబున వేయనిబండి" త్రిలోక - 7 ప.

కందెన లేకపోతే బండి కదలని విషయం వ్యవసాయదారులకు అనుభవైక వేద్యము. సుబ్బదాసు హాలికుడే కనుక అనుభవ పూర్వకమైన విషయాన్ని ఇక్కడ పలుకుబడిగా ఉపయోగించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. పాలముంచినను నీటను ముంచిన — కేశవ - 12 ప.

ఎక్కడిదింక నేపరుల నెంచనటంచు ప్రతిజ్ఞ జేసితిన్
నిక్కము పాలముంచినను నీటను ముంచిన నీదెకీర్తి యే
దిక్కునబోక తావకము దివ్యపదాబ్జయుగంబు మాటునం
జిక్కితి నేమిచేసెదవో శ్రీహరికృష్ణ రమేశ కేశవా।

ఇతరులెవ్వరిని పూజింపను, నీ పాదపద్మాలనే నమ్ముకున్నాను నీట ముంచినా, పాలముంచినా నీదే బాధ్యత అని ఆ దుర్గి గోపాలునికి సుబ్బదాసు విన్నవించుకోవటం మనోహరంగా వుంది.

7. బంగారువాన - కొంగుపసిండి — చిత్త - 36 ప.

ఈ రెండు పలుకుబడులను సుబ్బదాసు ఈ క్రింది పద్యంలో సందర్భోచితంగా ప్రయోగించాడు.

బంగారువాన। కల్పకము భక్తులకెల్ల మహాపదబ్ధిమా
తంగము, మాయచీకటిపతంగము కల్మషహస్తి కోటికిన్
సింగము, శ్రీరమాధవుని సేవనొసర్చెడు వారికెల్లనున్
కొంగుపసిండి దుర్గిపురి గోపుని జేరి భజింపు చిత్తమా।

ఇలాంటి పలుకుబడులే

మదయుతమగుదున్న	శ్రీదుర్గి 6 ప.
చీకుడుతుక్కు	శ్రీదుర్గి 21 ప.
బానిస తొత్తు	శ్రీదుర్గి 37 ప.
మాటలు సాకినరీతి	శ్రీదుర్గి 90 ప.
నీటనుగట్టిన మూట	త్రిలోక 11 ప.
పందులు వసించెడి గూళ్ళ	త్రిలోక 2 ప.
మూలను సిగ్గులుడించి	చిత్త 12 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముసి ముసి నవ్వు	చిత్త 18 ప.
కన్నుల కర్వు దీర	చిత్త 39 ప.
సయ్యాటలునాడ	చిత్త 77 ప.

సుబ్బదాసు శతకాలలో ఇవి ప్రత్యేకతను సంతరించుకొని అతని రచనా సౌందర్యానికి మూలమైనాయి.

సుబ్బదాసు శతక రచనలలో నానుడులు, పలుకుబడులు కాక కొన్ని ప్రత్యేక పదాలు కనిపిస్తున్నాయి.

ధర్జా, శ్రీదుర్గి 82 ప, గఠీయసి, త్రిలోక 4 ప, సెగ్రి, గోపాల 69 ప, సవారి, చిత్త 100 ప, ఇందు అన్య దేశ్యాలు రెండు మూడు వున్నా అవి ప్రత్యేకంగా ఆనాటి ప్రజా భాషలో ఉపయోగింపబడేటటువంటివి. ఇవి కూడా సుబ్బదాసు భాషా సౌందర్యానికి పోషకాలైనాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసుపై ఇతర కవుల ప్రభావం

చరిత్రను పరిశీలిస్తే అందులో గతంలో జరిగిన విషయాల ప్రభావం వర్తమానం మీద పడటం కనిపిస్తుంది. సాహిత్యం విషయానికొస్తే పూర్వ కవుల ప్రభావం తరువాతి కవుల మీద కనిపిస్తుంది. కవి ఎంతటి ప్రతిభావంతుడైనా వ్యుత్పత్త్యభ్యాసాలు లేనిదే చక్కని కవితను వెలయించలేడు. అందుచేతనే పూర్వ కవుల ప్రభావం తరువాతి కవుల మీద కనిపించటం సామాన్యం. ఇది మన భక్త కవి సుబ్బదాసుకు కూడా వర్తిస్తుంది.

సుబ్బదాసు సహజ పాండిత్యుడుగా భావింపబడుతున్నా అతని మీద సంస్కృత సాహిత్య ప్రభావం కనబడుతుంది. భగవద్గీత, భర్తృహరి సుభాషితాలు, కారికలు, మొదలైన వాటితోపాటు సంస్కృత సాహిత్యంలోని ప్రసిద్ధమైన భక్తి శ్లోకాలు, సూక్తులు మొదలైన వాటి ప్రభావం సుబ్బదాసు రచనలో మనకు కనిపిస్తుంది.

తెలుగు సాహిత్య విషయానికొస్తే పోతన భాగవతం, సుమతీ శతకం వేమన శతకం, కవి చౌడప్ప శతకం. దాశరథి శతకం తదితర రచనల ప్రభావం సుబ్బదాసు రచనల్లో మనకు గోచరిస్తుంది.

సుబ్బదాసు పూర్వకవుల్ని అనుకరించేపట్టుల వారి రచనలను యథాతథంగా అనువదించిన పట్టులకంటె స్వతంత్ర రచనలు చేసిన సందర్భాలే మనకు ఎక్కువగా కపినిస్తాయి. భక్తిరసాత్మకాలయిన పూర్వ రచనలను అతడు పలుమార్లు చదివి ఉండటం వలన ఆయా రచనలలోని పదజాలం, వాక్యాలు, పద్యభాగాలు సుబ్బదాసు రచనల్లో అక్కడక్కడా చోటుచేసుకున్నాయి.

సుబ్బదాసు పూర్వకవుల రచనల్ని అనుకరించినా స్వతంత్రానువాదం చేసినా ఆ రచనలలో సుబ్బదాసు శతకాల మీద ఇతర కవుల ప్రభావాన్ని స్థూలంగా వివరించడం జరిగింది. అందులో ప్రాధాన్య వివక్షననుసరించి ముందు సంస్కృత కవుల ప్రభావం వివరించి అనంతరం సుబ్బదాసు మీద తెలుగు కవుల ప్రభావం వివరించడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు శతకాల మీద సంస్కృత సాహిత్య ప్రభావం :

భక్తకవి అయిన సుబ్బదాసు భగవద్గీతను చక్కగా ఆకళింపజేసుకొన్నట్లు మనకు కనిపిస్తుంది. భగవద్గీతలోని కొన్ని శ్లోకాలకు అతడు చేసిన అనువాదమే దానికి తార్కాణం,

శ్లో॥ అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః ॥ [1]

ఈ శ్లోకాన్ని సుబ్బదాసు తాత్త్వికశతకమైన భక్తవశవర్తి శతకంలో కొద్ది మార్పులతో అనువదించిన తీరు గమనించదగింది.

భూమివల్లను ఓషధుల్ బుట్టుచుండు
నోషధులవల్ల అన్నంబు నుద్భవించె
అన్నమునబుట్టు సకల దేహంబులెల్ల
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 32 ప.

అట్లాగే

శ్లో॥ అచ్ఛేద్యోఽ యమదాహ్యోఽ శోష్య ఏవచ
నిత్యస్సర్వగతస్స్థాణురచలో యం సనాతనః [2]

అనే భగవద్గీత శ్లోకాన్ని భక్తవశవర్తి శతకంలో ఆత్మస్వరూప నిర్ణయం విషయంలో అనువదించినతీరు గమనింపదగింది.

ఏదియును గాని దదిలేనిదేదిలేదు
తడుగు పిడుగెగ్గుతగ్గుల సరణిలేదు
గాలిచే దూలదగ్నిని కాలిపోదు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 98 ప.

1. భగవద్గీత - తృతీయాధ్యాయము, కర్మయోగము - శ్లో 14.
2. భగవద్గీత - ద్వితీయాధ్యాయము, సాంఖ్యయోగము - శ్లో 24.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు భగవద్గీతలోని మరియొక శ్లోకాన్ని వివరించిన తీరు అనన్య సామాన్యం.

శ్లో॥ అవ్యక్తో యమచిన్త్యో యమ వికార్యో యముచ్యతే
తస్మాదేవం విదిత్వైనం నానుశోచితు మర్హసి ॥ [1]

పై భగవద్గీత శ్లోక భావాన్ని భక్తవశవర్తి శతకంలో

కన్నులకు జూడనెవరికి కానిపడదు
నోటనిట్టిదటంచును నుడువరాదు
భావమును చేయ టకు నేర్పాటుగాదు
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి, భక్తి - 80 ప.

అంటూ రమ్యంగా అనువదించాడు. సుబ్బదాసుకు భగవద్గీతతోపాటు నాదముని కారికలతో పరిచయమున్నట్లు మనకు తెలుస్తుంది ఒకవేళ నాదముని కారికలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఆ నాదముని కారికల అనువాదాలనైనా సుబ్బదాసు చదివి ఉండాలి. అందుచేతనే ఆ కారికలకు అనువాదమా అన్నట్లుగా సుబ్బదాసు చిత్తశతకంలో మనకు ఒక పద్యం దర్శనమిస్తుంది.

శ్లో॥ దేహేంద్రియ మనః ప్రాణ బుద్ధిభ్యస్తు విలక్షణః
జ్ఞానానంద మయస్యాత్మా శేషభూతః సదాహరేః

అన్న నాదముని కారికను దీసికొని అందులోని భావాన్ని క్రింది పద్యంలో నిక్షిప్తం చేశాడు సుబ్బదాసు.

నేనననేల తన్నుగననేరగ లేకను తానుదేహమో ?
మానమొ ? యింద్రియంబులో ? సమారుతవర్గమొ ? యిందునేవ్వనే
గాననుచుండు వాని పొడగాంచుచు నుందునదైన మేటి
విజ్ఞానము గల్గి దుర్గిపురిసామిని జేరి భజింపుచిత్తమా ! చిత్త-9 ప.

---

1. భగవద్గీత - ద్వితీయాధ్యాయము, సాంఖ్యయోగము, శ్లో 25.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ ఉత్పలమాలలను దుర్గి గోపాలునికి సమర్పించాడు సుబ్బదాసు.

ఇవిగాక సుబ్బదాసు సంస్కృత భాషలోని ప్రసిద్ధమైన భక్తి శ్లోకాల్ని, సూక్తుల్ని తన శతకాల్లో అనువదించడం అక్కడక్కడా కనబడుతుంది.

శ్లో॥ కస్తూరీతిలకమ్ లలాటఫలకే। వక్షస్థలే కౌస్తుభమ్।
నాసాగ్రేనవమౌక్తికమ్। కరతలేవేణుమ్। కరేకంకణమ్।
సర్వాంగే హరిచందనంచకలయమ్। కంఠేశ ముక్తావళీమ్।
గోపస్త్రీ పరివేష్ఠితో విజయతే గోపాలచూడామణీమ్।

అనే ప్రసిద్ధ శ్లోకాన్ని

మొలను హిరణ్యచేలమును ముత్యము ముక్కున కౌస్తుభంబుర
స్థలమున దేహమందుహరిచందనమున్, శిఖిపింఛజూటుడై
హలకులిశాది రేఖలును అంఘ్రుల ఫాలమునందు కస్తురీ
తిలకము గల్గు దుర్గిపురిసామిని జేరి భజింపు చిత్తమా। నత్త-15 ప.

పై శ్లోకాన్ని అనువదిస్తూనే అదనంగా "హలకులిశాది రేఖలును అంఘ్రుల" అని అదనంగా జేర్చి చంపకమాలను పూర్తిచేశాడు సుబ్బదాసు. మూలంలోని వక్షస్థలే కౌస్తుభమ్, కరతలేవేణుమ్, కరేకంకణమ్ అనే పదాల్ని వదలివేశాడు.

సంస్కృత సాహిత్యంలోని భక్తి శ్లోకాలతో పాటు భర్తృహరి సుభాషితాలను కూడా సుబ్బదాసు ఒకటి రెండు అనువదించాడు.

శ్లో॥ విద్యానామ నరస్య రూపమధికం ప్రచ్ఛన్నగుప్తధనం
విద్యాభోగకరి యశస్సుఖకరీ, విద్యాగురూణామగురుః
విద్యాబన్ధుజనో విదేశగమనే విద్యాపరాదేవతా
విద్యారాజసు పూజ్యతే నహిధనం విద్యావిహీనః పశుః [1]

ప్రసిద్ధమైన పై శ్లోకంలోని 'ప్రచ్ఛన్న గుప్త ధనం, విద్యారాజసుపూజ్యతే'- అనే వాక్యాలను తీసికొని ఈ క్రింది సీస పద్యాన్ని రచించాడు సుబ్బదాసు.

1. భర్తృహరి సుభాషితములు, విద్వత్పద్ధతి, శ్లోకం 16

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూలంలోవున్న ఒకటి రెండు పదాలను ఆధారంగా జేసుకొని విస్తరించి స్వతంత్రింగా రచన చేయటం సుబ్బదాసులో మనకు కనిపిస్తుంది. దానికి లార్కాణమే ఈ క్రింది సీస పద్యం.

విద్యాధనము తన్ను విడనాడిపోవదు
　　　　పరులజూడను కనుపడగయుండు
భాగస్థులైనను పంచుకొన్నను బోదు
　　　　రాజ, చోరులు గానరాకయుండు
నీళ్ళనునానదు నిప్పున కాలదు
　　　　భారంబులేనిది పారిపోదు
పాపపుణ్యంబులేర్పాటు గావించును
　　　　భూమిలోపల సర్వపూజితంబు

　　ఏ విధంబున చూచిన నెక్కువైన
　　విద్యసంపాదనంబుగావింపవలయు
　　శ్రీరమాదేవిలోల । కౌశేయ చేల ।
　　భక్తజనపాల । దుర్గి గోపాలశీల ।　　　　గోపాల-74 ప

అట్లాగే భర్తృహరి సుభాషితాల్లోని మూర్ఖ పద్ధతి నాలుగవ శ్లోకంలోని "నతు ప్రతినివిష్ట మూర్ఖజన చిత్త మారాధయేత్" ఈ పాద భావాన్ని "తెల్లని కాకులును లేవు తెలియక సుమతీ" అన్న సుమతీ శతక పద్య పాదంలోని విషయాన్ని తీసి కొని, మరికొంత తాను కల్పించి సీస పద్యాన్ని వ్రాశాడు. ఇందులో

"ఎల్లదేశంబుల తెల్లని కాకులు
　　　　కనపడ వవియైన గనగవచ్చు"　　　　గోపాల-72 ప,

అని సుమతీ శతకాన్ని అనుసరించి చెప్పి, ఎత్తుగీతియలో

　　"స్త్రీల మానసవృత్తి విచిత్రములును
　　తెలియబడ వెవ్వరికిని విచిత్రమరయ"　　అంటూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూలంలోని 'మూర్ఖ జనుల మనసు రంజింప లేము' అనే భావంగల పై శ్లోక పాదం మార్చి వ్రాశాడు. అట్లాగే భిన్న శ్లోకాల్లోని, పద్యాల్లోని పదబంధాల్ని, పాదాల్ని కలిపి ఒక పద్యంలో వ్రాయటం కనబడుతుంది. అదే విధంగా

అర్థాతురాణామ్ న గురు న బంధుః
కామాతురాణామ్ న భయమ్ న లజ్జ
నిద్రాతురాణామ్ న సుఖమ్ న శయ్యా
క్షుధాతురాణామ్ న రుచి న పక్వః

అన్న పై నీతి శ్లోకాన్ని ప్రపంచీకరించి సీస పద్యంగా మలచాడు సుబ్బదాసు.

అర్థాతురుండైనయట్టి మానవునకు
గురుబంధుజనములు ధరణిలేరు
కామాతురత్వంబు గలిగినవానికి
భయలజ్జలునులేవు భావమందు
నీతిచేతను విద్యనేర్చెడివానికి
శోధింపగా నిద్రాసుఖములేదు
మిక్కిలి క్షుధ గొని మెక్కెడివానికి
రుచిపక్వములులేవు రూఢిగాను

మొప్పెతనమున చరియించు మూర్ఖునకును
పిన్నపెద్దలు లేరయా పృథివియందు
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల
భక్తజనపాల । దుర్గిగోపాలశీల । గోపాల-48 ప.

ఈ సీసంలో సుబ్బదాసు "నిద్రాతురాణాం నసుఖం న శయ్యా" అనే పాదాన్ని మార్చి నీతితో విద్య నేర్చుకో దలచినవాడు నిద్ర విషయం పట్టించుకోడని చక్కని భావాన్ని పొందుపరచాడు. దీనికితోడు అదనంగా ఎత్తు గీతియలో మూర్ఖత్వంతో తిరిగేవాడు పిన్న పెద్దలు అనే భావం లేకుండా ఉంటాడని చెప్తూ రసవత్తరంగా సీసాన్ని ముగించాడు అట్లాగే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తమమ్ స్వార్జితమ్ విత్తమ్
మధ్యమమ్ పిత్రార్జితమ్ – అనే ప్రసిద్ధ శ్లోకంలోని రెండు పాదాలను తీసుకొని ఈ క్రింది సీసాన్ని ప్రపంచీకరించి రచించాడు సుబ్బదాసు.

తాను సంపాదించిన ధనమనుభవించిన
　　　　వుత్తముండనదగు నుర్విలోన
తండ్రిసంపాదించు ధనమనుభవించిన
　　　　మధ్యముండనదగు మహినివాని
భ్రాతలు భువిని సంపాదించు విత్తంబు
　　　　అనుభవించిన వాని నధముడండ్రు
భార్యమూలకముగా బడసిన విత్తంబు
　　　　ననుభవించినను సర్వాధముండు

ఇట్టి భావంబుదెలిసినయట్టి ఘనులు
ప్రథమయుక్తిని సాధింప ప్రజ్ఞ యదియె
శ్రీరమాదేవిలోల । కౌశేయచేల
భక్తజనపాల । దుర్గిగోపాలశీల　　　　గోపాల-57 ప.

ఈ సీస పద్యంలోని శ్లోకార్థం మొదటి రెండు పాదాలలోనే ముగిసింది. మిగిలిన సీస పద్య రెండు పాదాలు, ఎత్తుగీతి, స్వతంత్ర రచన.

సంస్కృతంలోని అర్యోక్తుల్ని పద్యాలలో ఇమిడ్చి వ్రాయటం సుబ్బదాసులోని మరొక విశిష్టత. "పాపీచిరాయుః" అనే ఆర్యోక్తిని ఆధారంగా జేసికొని

అతిదురాత్ముడే భువి చిరాయువుగా సుఖియించు భూమిలో
హితమతితోడ దీనులను నేలెడువాడు గతించు సద్గుణో
న్నతమగు సుందరీమణికి నాథుడ సహ్యుడై ప్రాప్తమౌ ప్రభా
సితునకసహ్యరూపవతిజేరు పురాకృతమయ్య కేశవా ।　　　　కేశవ-86 ప.

అంటూ చంపకమాల రచించాడు సుబ్బదాసు. ఇందులో 'అతిదురాత్ముడే భువి చిరాయువుగా సుఖియించు' అనేది సంస్కృత ఆర్యోక్తికి అనువాదం. మిగిలిన పద్యమంతా సుబ్బదాసు స్వకపోల కల్పన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విధంగా సుబ్బదాసు సంస్కృత సాహిత్యంలోని తనకు నచ్చిన శ్లోకాల్ని, శ్లోకభాగాల్ని, సూక్తుల్ని కొన్నిచోట్ల స్వేచ్ఛగాను, కొన్నిచోట్ల ప్రపంచీకరించి రసవత్తరంగా అనువదించాడు.

సుబ్బదాసుపై తెలుగు కవుల ప్రభావం :

సుబ్బదాసు మీద సంస్కృత కవుల ప్రభావంతోపాటు పలువురు తెలుగు కవుల ప్రభావం కూడా వుంది. తమ ప్రభావాన్ని సుబ్బదాసు మీద నెరపిన కవుల్లో ముఖ్యుడు భక్తకవి పోతన. భాగవతంలోని పద్యాలను బోలిన పద్యాలు మనకు సుబ్బదాసు శతకాల్లో కనిపిస్తాయి. పోతన గాక సుబ్బదాసుపై తమ ప్రభావాన్ని నెరపిన కవులు సుమతీ, వేమన, కవిచౌడప్ప, దాశరథి, కృష్ణ శతక కర్తలు. ఇక్కడ ముందుగా సుబ్బదాసు మీద పోతన భాగవత ప్రభావం పరిశీలించి అనంతరం శతక కవుల ప్రభావం పరిశీలించడం జరుగుతుంది

పోతన ప్రభావం :

పరిశీలించి చూస్తే సాహిత్యంలోనే కాకుండా నిజజీవితంలో కూడా పోతనకు సుబ్బదాసుకు ఎన్నో సామ్యాలున్నాయి. పోతన సహజ పండితుడు. సుబ్బదాసు సహజ పండితుడే. పోతన భాగవతం విష్ణుకథా విలసితం. సుబ్బదాసు రచనలూ విష్ణుకథా మయాలే. పోతన ఒంటిమిట్ట రఘురామునికి భాగవతం అంకితం చేస్తే సుబ్బదాసు దుర్గి వేణుగోపాలునికి తన రచనలను అంకితమిచ్చాడు. పోతన శ్రీరాముని దయవలన కవిత లల్లితే, సుబ్బదాసు దుర్గి వేణుగోపాలుని వరప్రసాద లబ్ధ కవితా ధురీణుడు. పోతన విషయంలో మహిమలున్నట్లే, సుబ్బదాసు విషయంలోనూ మహిమలున్నాయి. మీదు మిక్కిలి ఇద్దరూ హాలికులే. ఇద్దరూ తమ కవిత్వంలో అనుప్రాసాలంకారాలకి ప్రాధాన్యత నిచ్చినవారే. అందుచేతనే పోతన భాగవత ప్రభావం సుబ్బదాసు రచనల మీద మనకు కనిపిస్తుంది.

రామగుణాభిరామ। దినరాజ కులాంబుధిసోమ। తోయద
శ్యామ। దశానన ప్రబలసైన్య విరామ। సురారిగోత్ర సు
త్రామ। సుబాహు బాహుబలదర్పతమః పటుతీవ్రధామ। ని
ష్కామ కుభృల్లలామ। కరకంఠసతీనుతనామ। రాఘవా।

శ్రీ మహాభాగవతము, ద్వి. స్కం. 286 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని శ్రీరాముని రూప గుణ వర్ణన పోతన శ్రీ మహాభాగవతంలో చేస్తే సుబ్బదాసు.

పాపవినాశనామ । సురపాలన భక్తచకోర సోమ । ఉ
ద్దీపిత దుష్టకామ । హరిదేవ నిశాచరభామ । సర్వలో
కాపరిమేయ రూపమహిమాధిక సత్వగుణాభిరామ ల
క్ష్మీపతి శౌర్యసీమ ననుచేకొను కృష్ణ రమేశ కేశవా । కేశవ-14 ప.

అంటూ పోతన బాణిలోనే దుర్గి గోపాలుని నుతించాడు. ఈ ఒక్క పద్యంతోనే తృప్తి పడక త్రిలోక వందిత శతకంలో మరొక పద్యం రచించాడు.

రామ కులాబ్ధిసోమ । మధురాక్షస హంత రవీందునేత్ర శ్రీ
రామ । వరాభిరామ । అమరారివిరామ । సురారి భీమ । ధీ
సోమ । నుతాబ్ధిసోమ । పరశోభిత సుందరసీమ । యంబుద
శ్యామ । శరీర దుర్గిపురిసామి రమేశ త్రిలోక వందితా । త్రిలోక-24 ప.

పోతన భాగవతంలోని రసవద్ఘట్టాల్లో శ్రీకృష్ణుని బాల్య వర్ణన ఒకటి.

ముద్దుల కొమరుని ప్రేతం
రద్దులకై తల్లి రోల రజ్జున గట్టం
బద్దులకు మిన్నుముట్టిన
మద్దుల వడి గూల్చె జనసమాజము వగడన్ ।

శ్రీ మహాభాగవతము ద్వి. స్కం. 177 ప.

యదు భామలు శ్రీ కృష్ణుని ఆగడాలు సహింపలేక యశోదతో మొరపెట్టుకొంటే బాల కృష్ణుని రోటికి కట్టింది తల్లి. కృష్ణుడు ఆ రోటిని ఈడ్చగా మద్ది చెట్లకు పట్టి మద్దులు కూలినాయి. ఈ విషయాన్ని పై కందంలో పోతన అందంగా రచించాడు. ఇదే విషయాన్ని సుబ్బదాసు ప్రపంచీకరించి ఈ క్రింది ఉత్పలమాల రచించాడు.

పాలును వెన్న మెక్కుచును బానలు భిన్నము చేయ నంద గో
పాలుని భార్యపట్టుకొని పాశంబులన్నుదరంబు చుట్టి యా
రోలను గట్టగానే బహురోషముతోడను ఈడ్చి మద్దులన్
గూలిచినట్టి దుర్గిపురి గోపని చేరి భజింపు చిత్తమా । చిత్త. 9 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లాగే "కన్నులు లేనివాడు మఱికానని వానికి దోవ జూపగా"
శ్రీ మహాభాగవతము అష్టమ. స్కంధం. 722 ప.

అని పోతరాజంటే "కన్నులు లేనివాడు భువికానని వానిని కూడి యేగినట్లు" అని సుబ్బదాసంటాడు. (చిత్త 62 ప.)

సుబ్బదాసు పోతన పద్యాలనే కాకుండా కర్తృత్వము తెలియని ప్రముఖ మైన కొన్ని భక్తి పద్యాలను అనుకరించి రచనలు చేశాడు.

చేతవెన్నముద్ద చెంగల్వపూదండ
బంగరు మొలతాడు పట్టు దట్టి
సందెతాయతులను సిరిమొవ్వగజ్జలు
చిన్నికృష్ణా నిన్ను చేరికొలుతు ।

అనే పద్యాన్ని అనుకరిస్తూ సుబ్బదాసు ఆట వెలదిని పెంచి ఉత్పలమాలగా ఈ క్రింది పద్యం వ్రాశాడు.

నందుని యింటిలో పెరుగునాడు మహాత్మక పిన్నవాడపై
సందిటి తాయెతుల్ మెరయ చక్కని కంఠమునందు హారమున్
అందెలు మ్రోయ పాదములనాడుచు తల్లికి ముద్దుచేయు మీ
సుందర దివ్య విగ్రహము చూపవె కృష్ణరమేశ కేశవా । కేశవ-10 ప.

అట్లాగే దసరా పండుగ వచ్చిందంటే పల్లెటూళ్ళలోని బళ్ళలో ఏ పిల్లవాని నోట విన్నా ఒకటే పద్యం. ఆ పద్యమే ఈ క్రింది పద్యం.

ధరసింహాసనమై నభంబు గొడుగై తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయములెల్ల వందిగణమై బ్రహ్మాండమాకారమై
సిరిభార్యామణియై విరించి కొడుకై శ్రీగంగసత్పుత్రియై
వరసన్నీ ఘన రాజసంబు నిజమై వర్ధిల్లు నారాయణా ।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్తృత్వం తెలియనిది ఈ పద్యం. ఎదుటి వ్యక్తిని పొగడటానికి ఈ పద్యాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. ఈ పద్యాన్ని ఆధారంగా జేసికొని సుబ్బదాసు తన శతకాల్లో రెండు మూడు పద్యాలు రచించాడు.

గొడుగునభంబు, ఆసనముకుంభిని : భృత్యులు దేవతల్ : మటిన్
పడతి కులాంగనామణి, ప్రపంచము రూపము : గాలి ప్రాణమున్
కొడుకు విధాత : గంగయ కూతురు ; వందిగణంబు వేదముల్
దృఢముగ నీవు దుర్గిపురి దేవుని చేరి భజింపు చిత్తమా। చిత్త-49 ప.

ఇందులో ప్రపంచము రూపము, గాలి ప్రాణమున్ అనే విషయాన్ని అదనంగా చేర్చాడు కవి. ఇదే భావంతో కేశవ శతకంలో ఈ క్రింది పద్యం కనబడుతుంది.

నీకు ధరిత్రి యాసనము నీగొడుగాకస మిందుభాస్కరుల్
నీకును నేత్రముల్ జలధి నీకు నివాసము లక్ష్మి భార్య మం
దాకిని కూర్మికూతురు పితామహుడాత్మజుడయ్య ఇంక నీ
లోకములన్నీ సహజరూపము కృష్ణ రమేశ కేశవా। కేశవ - 45 ప.

ఈ పద్యంలో ఇందు భాస్కరుల్ నీకును నేత్రముల్, జలధి నీకు నివాసములాంటి రెండు మూడు వాక్యాలు అదనంగా జేర్చి ఉత్పలమాల రచించాడు.

సుబ్బదాసు శతక కవులను అనుసరించిన పద్ధతి విశిష్టమైనది. కొన్ని శతకాల లోని పద బంధాల్ని తన శతకాలలో యధాతథంగా వాడుకోవటం కనబడుతుంది. ఇది సుబ్బదాసు ధార వలన వచ్చినటువంటిది. ముఖ్యంగా కవి చౌడప్ప శతకం లోని పద్యాలను పోలిన పద్యాలు సుబ్బదాసు మక్కికి మక్కిగా అనుసరించాడు. ముందుగా సుమతీ శతకంలోని పదబంధాల్ని, పద్యాల్ని సుబ్బదాసు అనుసరించిన తీరు పరిశీలించడం జరుగుతుంది.

సుమతి శతకము :

ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషుని గొల్వగూడదది యెట్లన్నన్
సప్పంబు పడగనీడను
గప్ప వసించునట్లు గదరా సుమతీ। సుమతి - 19 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనే సుమతి శతకంలోని పద్యం యొక్క మొదటి రెండు పాదాల్లోని పదజాలాన్ని తీసికొని మిగిలిన రెండు పాదాలు మార్చి సుబ్బదాసు ఈ క్రింది పద్యాన్ని రచించాడు.

ఎప్పుడు పెద్దలమీదను
తప్పులు నెన్నంగ మదిని దలచెడి వానిన్
త్రిప్పాచు గ్రామము మధ్యను
యొప్పున ఉమియంగ వలయు దుర్గిపురీశా। శ్రీదుర్గి - 19 ప.

ఇందులో చివరి రెండు పాదాలు సుబ్బదాసు కల్పించినవి. అట్లాగే

తమలము చేయని నోరును
రమణుల చనుమొనలు రాయని మేనున్
కమలములు లేని కొలకును
హిమధాముడు లేని రాత్రి హీనము సుమతీ। సుమతి - 53 ప.

పై సుమతీ శతక పద్యాన్ని అనుసరిస్తూ ఈ క్రింది పద్యం సుబ్బదాసు రచించాడు.

సోముడులేని రాతిరియు సున్నములేని విడెంబుసేయుటల్
నీమములేని బ్రాహ్మణుడు నీరములేని తటాకముల్ ధరం
కోమలిలేని యిల్లు మిముగూర్చి రచింపని సత్పురాణముల్
ఈ మహిలోను సొంపువహింపవు కృష్ణరమేశ కేశవా। కేశవ-85 ప.

పై పద్యంలో సుబ్బదాసు సున్నములేని విడెంబుసేయుటల్, నీరములేని తటాకముల్ అనేవి సుమతీ శతకంలోని పద్యంలోని రెండు పాదాలకు అనుకరణలు. మిగిలిన పద్యమంతా సుబ్బదాసు స్వతంత్ర రచన. అట్లాగే

ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ।
పాఱకుమీ రణమందున
మీఱకుమీ। గురువులాజ్ఞ మేదిని సుమతీ। అనే పద్యాన్నిఅనుకరిస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీరవలదు గురునాజ్ఞకు
జారవలదు జారచోర సన్నిధినుండన్
గోరవలదు పరభామల
దూరవలదు బంధు జనుల దుర్గిపురీశా । శ్రీ దుర్గి-50 ప.

ఈ పద్యంలో సుబ్బదాసు సుమతీ శతకంలోని 'మీరకుమీ గురువులాజ్ఞ, దూరకుమీ బంధు జనుల' అనే విషయాన్ని గ్రహించి మిగిలిన రెండు పాదాలు తను కల్పించి పై దుర్గి పురీశ శతకంలోని పద్యాన్ని రచించాడు. ఈ విధంగా సుమతీ శతకం లోని రచన సుబ్బదాసు శతకాలలో అక్కడక్కడ మనకు కన్పిస్తుంది.

వేమన శతకం :

సుబ్బదాసు శతకాలమీద సుమతి శతకం కన్నా ఎక్కువ ప్రభావం చూపింది వేమన శతకం. వేమన తన శతకంలో లోకనీతిని చెప్పేటప్పుడు పురాణాలనుండి ఉదాహరించటం పరిపాటి.

కంకుభట్టనంగ । గాషాయములు గట్టి
కొలిచె ధర్మరాజు ।కోరి విరటు
కాలకర్మగతులు కనిపెట్టవలెనయా ,[1]
విశ్వదాభిరామ వినురవేమ । వేమన 212 ప.

కాలము కలసిరానపుడు ఎలాంటి వానికైనా కష్టాలు తప్పవంటూ ధర్మరాజంతటి వాడు కాషాయ వస్త్రాలు ధరించి కంకుభట్టుగా విరాటరాజుకి సేవ చేశాడని వేమన వివరించాడు. ఇదే పద్ధతిలో సుబ్బదాసు తన శతకంలో నాలుగైదు పద్యాలు రచించాడు.

1. వేమన నీతిపద్య రత్నావళి, సి.వి. కృష్ణా బుక్‌డిపో, వాల్‌టాక్స్‌రోడ్, మద్రాసు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధరను మహాత్ములకై నను
గొరమాలిన పనులు కూడుకొను నొక్కతరిన్
విరజుకడ జేరి నకులుడు
తురగములకు నాటగఱపె దుర్గిపురీశా । శ్రీ దుర్గి 84 ప.

ఇది వేమన ననుసరించి శ్రీ దుర్గి పురీశ శతకంలో సుబ్బదాసు చెప్పిన పద్యం. ఇలాంటివే ఈ శతకంలో

"మర్యాదాహీనునికడ కార్యులు జేరినను ...." శ్రీదుర్గి 85 ప.
"అర్జునుడు అటగరపదె ...." శ్రీదుర్గి 82 ప.
"పాపంబుచెఱచు అట్టిది .... " శ్రీదుర్గి 91 ప.

మొదలైన పద్యాలు పై వేమన పద్యాన్ని పోలి మనకు శ్రీదుర్గిపురీశ శతకంలో కన్పిస్తాయి.

సుబ్బదాసు వేమన శతకంలోని ఒకటి లేక రెండు పాదాలను తీసికొని అదే బాణిలో సీస పద్యం రచించటం విశేషం.

విత్తమొకరికిచ్చి వితరణగుణమును
చిత్తమొకనికిచ్చి చెరచినాడ
బ్రహ్మచేతలన్ని పాడైన చేతలు
విశ్వదాభిరామ వినుర వేమ ।

ఈ ఆట వెలదిని సుబ్బదాసు గోపాల శతకంలో సీసంగా మార్చిన తీరు గమనింప దగింది.

విత్తమొకనికిచ్చె వితరణగుణచింత
ఒకనికిచ్చెను రెండు నొకనికీక
విద్యమొకనికిచ్చె వినయసంపన్నత్వ
మొకనికిచ్చెను రెండునొకనికీక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుగుణమొకనికిచ్చె మిగులుగా నాయువు
నొకనికిచ్చెను రెండునొకనికీక
సుకము సాహసబుద్ధి యొకనికిచ్చెను దళ
యొకనికిచ్చెను రెండు నొకనికీక

సంతునొకనికిచ్చెను సాదమొకని
కిచ్చె రెండను ఒకనికీక బ్రహ్మ
శ్రీరమా దేవిలోల। కౌశేయ చేల।
భక్తజనపాల। దుర్గిగోపాలశీల। గోపాల - ప.

సుబ్బదాసు, వేమననీతి పద్యాలనే కాక తాత్త్విక సంబంధమున్న పద్యాలను కూడా అనుకరించాడు.

అలుసుతులుమాయ యన్నదమ్ములు మాయ
తల్లిదండ్రిమాయ తానుమాయ
తెలియనీదు మాయ దీనిల్లు పాడాయ
విశ్వదాభిరామ వినురవేమ। వేమన నీతిపద్య రత్నావళి 487 ప.

అనే పద్యాన్ని మార్చి సుబ్బదాసు ఈ క్రింది పద్యాన్ని రచించాడు.

ఎల్లలోకంబులును మాయ యిల్లు మాయ
కమలహితచంద్ర పంచభూతములు మాయ
తల్లిదండ్రులు సతులును తనువు మాయ
భక్తవశవర్తి దుర్గి గోపాలమూర్తి। భక్త - 98 ప.

వేమన భార్యా పిల్లలు, అన్నదమ్ములు, తల్లిదండ్రులు, తాను మాయ అని చెప్తే, సుబ్బదాసు లోకాలు, యిల్లు, తల్లిదండ్రులు, పిల్లలు, శరీరమే కాక సూర్యచంద్రులు, పంచభూతాలు కూడా మాయంటాడు. ఇలాంటి పద్యాన్నే శ్రీదుర్గిపురీశ శతకంలో ఈ క్రింది విధంగా రచించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్ల తన తల్లిదండ్రులు
కల్ల సహోదరులు సుతులు కల్ల ధనంబుల్
కల్లయని తెలియవలదా
తొల్లిటి మర్యాదగనుచు దుర్గిపురీశా। శ్రీదుర్గి - 64 ప.

అట్లాగే సుబ్బదాసు భక్తవశవర్తి శతకంలో ఆత్మ స్వరూప నిరూపణ విషయంలో కూడా వేమనను అనుకరించాడు.

మనసులోని ముక్తి। మరియొక్కచోటను
వెదుకబోవువాడు। వెఱ్ఱివాడు
గొఱ్ఱె జంకబెట్టి। గొల్లవెదకురీతి
విశ్వదాభిరామ వినురవేమ। వేమన నీతిపద్య రత్నావళి 405 ప.

ఈ వేమన పద్యాన్ని అనుకరిస్తూ సుబ్బదాసు

ఘటములోనున్న యాత్మను కానలేక
భుజముపైనున్న గానక భూములందు
వెర్రిగొల్లడు మేకను వెదకినట్లు
భక్తవశవర్తి దుర్గి గోపాల మూర్తి. భక్త. 48 ప.

అంటూ సుబ్బదాసు వేమనను అనుకరించాడు. ఈ విధంగా తన శతకాలలో వేమన ననుకరించిన విధము మనకు కనిపిస్తుంది.

సుబ్బదాసు శతకాలలో సుమతి శతకం వేమన శతకం ప్రభావం పలుచోట్ల కనబడుతుంది. కాని కవి చౌడప్ప శతకం ప్రభావం ఒక్క శ్రీ దుర్గిపురీశ శతకం లోని పది పద్యాల విషయంలో మాత్రమే మనకు కనిపిస్తుంధి.

వెన్నెల పసయగు రాత్రుల
కెన్నులు పస సస్యములకు నింతులకెల్లన్
జన్నులు పస యటుమీదట
గన్నులు పస కుందపసవు కవి చౌడప్పా। కవి చౌడప్ప శతకం 31 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ చౌడప్ప పద్యాన్ని బోలి సుబ్బదాసు ఈ క్రింది పద్యాలు రచించాడు.

చన్నులు పస యువతులకును
కన్నులు పస యింద్రియముల కన్నిటికి సం
పన్నుడు పస గ్రామానికి
దొన్నెలు పస అబ్యమునకు దుర్గి పురీశా !   శ్రీ దుర్గి 100 ప.

ఈ విధంగానే శ్రీ దుర్గిపురీశ శతకంలో

" తిండి పస జీవకోటికి .... " 86 ప.
" తిట్టేపస కలహమునకు .... " 78 ప.
" ఆకులు పస వృక్షములకు " .... 97 ప.
" అన్నము పస, దేహమునకు .... " 98 ప.
" మేడలు పస వాడలకును .... " 99 ప.
" నీరు పస నారుకెల్లను .... " 101 ప.
" బొట్టే పస నిటలమునకు .... " 102 ప.
" మేపులు పస రూపులకును .... " 103 ప.

ఈ విధంగా పై పద్యాలన్నింటిని కవిచౌడప్ప ననుకరించి సుబ్బదాసు రచించాడు.

రామభక్తుడై రామదాసుగా పేరుగాంచి కటకటాలపాలైన కంచెర్ల గోపన్న రచించిన శతకం దాశరధి శతకం. సుబ్బదాసు ఈ శతకంలోని ఒకటి రెండు పద్యాలను బోలిన పద్యాలు తన శతకంలో రచించాడు.

ఖండన భీముడార్తజన బాంధవుడుజ్వ్వల బాణతూణ కో
దండ కళా ప్రచండ భుజతాండవ కీర్తికి రామమూర్తికిన్
రెండవసాటి దైవమిక లేడనుచున్ గడగట్టి భేరికా
డాండ డడాండ డాండ నినదంబు లజాండము నిండ మత్త వే
దండమునెక్కి చాటెదను దాశరథీ కరుణాపయోనిధీ !   దాశరధి 34 ప.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పద్యాన్ని పోలిన పద్యాన్ని సుబ్బదాసు తన కేశవ శతకంలో రచించాడు.

బంధవిమోచనుండు నతపాలుడు రాక్షస మేఘమాలికా
గంధవహుండు కేశవునికన్నను దైవము లేదటంచు నే
గంధ గజంబుపై గడనుగట్టిన భేరియు నాదమొప్ప ధం
ధంధణ యంచుచాటెద ముదంబున ధారుణిలోన కేశవా। కేశవ 30 ప.

రామదాసు రామునికన్నా గొప్పదైవం లేదని ఒక ఉత్పలమాలికను రామునికి వేస్తే ఇక్కడ సుబ్బదాసు కేశవునికన్నా గొప్ప దైవం లేదని ఉత్పలమాలను కేశవునికి వేశాడు. ఈ ఒక్కటే ఇందులో వున్నటువంటి తేడా.

సుబ్బదాసు కృష్ణ శతకంలోని ఒక కందాన్ని తీసికొని ప్రపంచీకరించి అందంగా ఒక సీసాన్ని తన గోపాల శతకంలో వ్రాయటం గమనించదగింది.

నీవే తల్లివి తండ్రివి
నీవే నాతోడునీడ నీవె సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నాపతియు గతియు నిజముగ కృష్ణా। కృష్ణ శతకము 2 ప.

ఈ పద్యాన్ని సుబ్బదాసు

తల్లిదండ్రివి నీవె దాత దైవము నీవె।
సఖుడవు నీవె నాస్వామి నీవె।
గురుడవునీవె నా కోరికలు నీవె
పతి గతియును నీవె ప్రభుడవీవె
తోడునీడలు నీవె పాడి పంటలు నీవె
ఆప్తుండవీవె సహాయమీవె
నాభాగ్యమును నీవె। నా భోగ్యమును నీవె।
సకలంబు నీవె। నాచదువునీవె।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాపుదాపులు నీవె నాకాపునీవె
పితములును నీవె। నాదుసద్గతియునీవె।
శ్రీరమాదేవి లోల। కౌశేయ చేల
భక్తజనపాల దుర్గి గోపాలశీల। గోపాల 20 ప.

అంటూ గోపాల శతకంలో ఈ సీస పద్యాన్ని వ్రాశాడు. కృష్ణశతకంలోని పద్యం సీస పద్యంలో సగానికి మాత్రమే సరిపోయింది. మిగిలిన సగం సీస పద్యాన్ని సుబ్బదాసు స్వతంత్రంగా రచించాడు.

ఈ విధంగా పోతన తదితర కవుల ప్రభావం సుబ్బదాసు మీద ఉంది. సుబ్బదాసు ఇతర కవుల రచనలను అనుకరించటంలో ఒక విశేషం ఉంది. సుబ్బదాసు అనుకరించిన పద్యాలన్నీ తప్పనిసరిగా బహుళ జనాదరణ పొందిన పద్యాలే. సంస్కృత శ్లోకాలుకూడా జనాదరణ పొందినవే. అందుచేతనే సుబ్బదాసు శతకాలలో పద్య భావాలు, శ్లోక భావాలు అప్రయత్నంగా చోటు చేసుకొన్నాయి.

ఉపసంహారం

సమాజంలో మనం ఎందరో వ్యక్తుల్ని చూస్తుంటాం. అందులో కొందరిని వాక్సుద్ధి గలవాళ్ళని మనం అంగీకరిస్తాం. ఎందుకంటే వాళ్ళన్నమాట జరిగి తీరుతుంది గనుక. ఈ వాక్సుద్ధి సుబ్బదాసుకు కూడా వుంది. అతని మహిమలు చాలా వరకు వాక్సుద్ధికి నిదర్శనాలు.

సుబ్బదాసు మనకు సంఘసంస్కర్తగా కూడా కన్పిస్తున్నాడు. పల్నాటి ప్రజలు కరువుకాటకాలతో వున్నప్పుడు, కలరా, మశూచి మొదలైన వ్యాధులు వ్యాపించినపుడు ప్రజల్లో ధైర్యం కలిగించి ప్రజలు భీతిల్లకుండా చేసినవ్యక్తి ఇతడు. అందుకు తార్కాణం అతడు "రామదండు" స్థాపించటం, అంటువ్యాధులు ప్రబలినపుడు ఆ యా గ్రామాల్లో పర్యటించి వారికి ధైర్యవచనాలు చెప్పటం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బదాసు విశిష్టాద్వైతాన్ని స్వీకరించినా, అతని రచనల్లో మనకు అక్కడక్కడా అద్వైత భావన కనబడుతుంది. అయినా ఈ రెండింటిని మించిన భక్తిభావం అతనిలో ఉన్నట్లు మనకు అతని రచనలే సాక్ష్యాధారం. అతని రచనల్లోని ధారకు కూడా ఈ భక్తిభావమే కారణమయి వుంటుంది.

అతని రచనల్లో మనకు ముఖ్యంగా నానార్థ స్థవాలు, కందార్థ దరువులు కంద పద్యాలు ఒకదానిలో ఒకటి పునరుక్తులుగా మనకు కనిపిస్తున్నాయి. వెల్లువికిన భక్తిభావమే ఈ పునరుక్తికి కారణమై వుంటుంది.

ఇతడు గణ, యతి, ప్రాస, లక్షణ. కావ్య, శబ్దసంగతులు, అమర నిఘంటువులను ఎరుగనని చెప్పుకొన్నంత మాత్రాన అతనికి వాటిలో ప్రవేశం లేదని చెప్పటానికి అవకాశం లేదు. అయితే ఛందో వ్యాకరణాలకు మాత్రం సుబ్బదాసు ప్రాముఖ్యం ఇవ్వలేదు. అలంకార గ్రంథాలతో కుస్తీ పట్టకపోగా అష్టాదశ పురాణాలు అవగాహన చేసికొన్న వ్యక్తిగా అతడు మనకు కన్పిస్తాడు.

సుబ్బదాసు పురాణ పరిజ్ఞానం పుష్కలంగా ఉంటుందనటానికి తార్కాణమే చిత్తశతకంలోని ఈ క్రింది 112వ పద్యం.

సూనుని సూను సూనునకు సూనుడునై యుదయించి తమ్ముడై
సూనుని పౌత్రి సూనునకు సూనుని సూనుని పౌత్రి పౌత్రి త
త్సూనుని భాగ్యమెల్ల బలసూదను కిచ్చినయట్టి వల్లవీ
సూనుడు నైన దుర్గి మధుసూదను జేరి భజింపు చిత్తమా।

హలంబట్టి వ్యవసాయాన్ని, కలంబట్టి సాహితీ వ్యవసాయాన్ని చేసిన మహనీయుడు సుబ్బదాసు. ఈ మహనీయుడ్ని ఇక్కడివారు పలనాటి పోతనగా భావిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం - 1

శ్రీ చిరుమామిళ్ళ సుబ్బదాసుని గురించి అతని పౌత్రుడు రామయ్య చెప్పిన సీస మాలిక. ఇది 'సుబ్బదాసు చరిత్రి' పేరుతో నున్న గ్రంథంలో ముద్రింప బడింది. ఇది సుబ్బదాసు మరణ కాలాన్ని తెలియజేస్తుంది.

సీస మాలిక

శ్రీగురు చరణ రాజీవముల్ ధ్యానించి
హరిహర బ్రహ్మలన్ (సరి) భజించి
శ్రీగౌరి భాషల స్థిరభక్తి ప్రార్థించి
గణనాయకుని సదా ప్రణుతిజేసి
వామలూర వ్యాస బాణాది కవులను
సద్భక్తిచే సదా (సం) స్మరించి
సీసమాలిక కృతిజేయ దలంచితి
అవధరింపుడు బుధులార మీరు
అస్మత్పితామహుండగు చిరుమామిళా
న్వయ జలధి హిమాంశుడైన ఘనుడ
మల వర్తనుడ సుబ్రహ్మణ్య కవిజన
శ్రేష్ఠ(డు) నిష్టా గరిష్టుడా (త్మ)
విద్యావిదుండు జీవేశ్వరైక్యాను సం
ధానుడు నార్యసన్మానితుండు
వరవృషనామ సంవత్సరమున పుష్య
బహుళ సప్తమిన ప్రభాతమందు
గామంబులను బాసి (వ్యా)మోహముల గోసి
యతుల వైరాగ్యోపరతిని ధర్మ
వర గ్రామమునకు ప్రాగ్భాగంబుగా నొక్క
క్షేత్రంబునందు నాసీనుడగుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భజియించి దశవిధ పవనంబులను జ్ఞాన
కర్మేంద్రియంబుల కదలనీయ
కుండుట గని, జనుల్ తండోపతండంబు
లై వచ్చి వందన మాచరించి
ముకుళిత హస్తులై మొనసిన భక్తిని
ప్రార్థింపగా, నేత్ర పత్రములను
దెఱచి, సత్కారుణ్య దృష్టిచే జూచి, మీ
రెందుకీ విధమున సందడింప
దగదు జగంబు మిథ్యా మృగజలముల
వలన గలిగెగాన దెలిసి (తలచి)
జ్ఞప్తియు మఱపును గలుగని నిర్గుణ
బ్రహ్మభావంబున బరగుడనుచు
పలికి నేత్రమ్ము లెప్పటివలె మూసిన
(నట) విబుధజనంబు అమ్మహాను
భావు విమానంబుపై నిడుకొని వచ్చి
గ్రామంబులో సుతల్పమున జేర్చి
యాదినమును రాత్రి యంతయు సద్గోష్ఠి
జరుపుచు కాలంబు జరుపుచుండ
సమయమందున సారసాప్తు డావిర్భావ
మయ్యె నంతట నమ్మహాను భావుడు
శబ్ద తన్మాత్రల శ్రవణాది పంచక
మనస్కమున జేర్చి మనసు పరమ
(పదమున) పరిశుద్ధ పరిపూర్ణమందున
నైక్యంబు జేసిన నఖిల జనులు
సువిచారులై మున్న (సుబ్బకవీంద్రుడే)
గాత్రమందుండియే ఘనుడు విజన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగునని యోగసమాధి నుండెనో యట్టి
క్షేత్రంబునందు రాజిలను (తూ) ర్య
వాద్యంపుల్ చెలగంగ, వరనృత్య గీతముల్
రంజిల్ల ధూప నీరాజనాది
సహితంబుగను దెచ్చి, సద్భక్తిని సమాధి
గావించి, సన్మార్గ (గతిని) దప్ప
కుండను ప్రత్యబ్దమందునను తదీయ
యారాధనమ్ము నియతిని జేయు
చున్న వార(ము) విబుధజనోత్తముగ నా
రిక్తసంసార యుక్తులు లేశమైన
బ్రహ్మ భావంబు విడిచిన పరముగలదె
జగత విడనాడి వినుడు సజ్జనులు మీరు.

---

1. సీసమాలికలో కుండలీకరణములలో యివ్వబడిన అక్షరములు అసలు అక్షరములు లుప్తముకాగా ఈ అక్షరములను వుంచారు. ఎవరు పరిష్కరించారో తెలియుటలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకార గ్రంథసూచి

అనంతరామశాస్త్రి, నేతి : వ్యాసపూర్ణిమ,
అరుణా పబ్లికేషన్స్, గుంటూరు, 1981.

అప్పకవి, కాకునూరి : అప్పకవీయము,
వావిళ్ళ రామస్వామిశాస్త్రులు & సన్స్,
చెన్నపురి, 1934.

ఈశ్వరదత్తు, కుందూరి : ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము,
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి,
కళాభవన్, హైదరాబాద్,
ద్వితీయ ముద్రణ - 1979.

ఉమాకాన్తం, అక్కిరాజు : పల్నాటి వీరచరిత్ర, భూమిక,
శ్రీరామ ముద్రాక్షరశాల,
మద్రాసు - 19, 1911.

గిరిజాలక్ష్మి, కె. : కాసుల పురుషోత్తమకవి
శతకద్వయ సౌందర్యం,
శ్రీ గిరిజా ప్రచురణలు, గుంటూరు-6.

గోపాల కృష్ణారావు, కోవూరి : ఆంధ్రశతక సాహిత్య వికాసము,
ప్రతిభా ఆర్ట్ ప్రింటర్స్,
హైదరాబాదు - 1976.

గోపాలకృష్ణారెడ్డి, బండి (బంగోరె) : మాలపల్లి నవలపై ప్రభుత్వ నిషేధాలు,
ఫ్రీడమ్ ప్రెస్, మద్రాసు. 1979.

పోతన, బమ్మెర : శ్రీ మదాంధ్ర మహాభాగవతము.

మాధవశర్మ, పాటిబండ్ల : ఛందశ్శిల్పము,
శివాజీ ప్రెస్, సికింద్రాబాద్, 1966.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగనాథాచార్యులు, కె. కె. (సం) : తెలుగులో తొలి సమాజకవులు, ఆంధ్రసారస్వత పరిషత్, తిలక్‌రోడ్, హైదరాబాద్, 1983.

రంగాచార్యులు, చలమచర్ల : ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము.

రామరాజభూషణుడు : కావ్యాలంకార సంగ్రహము, వ్యాఖ్యాత సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి,

రామిరెడ్డి, దువ్వూరి : కవికోకిల గ్రంథావళి-4, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, సికింద్రాబాద్, 1967.

లక్ష్మికాంతం, పింగళి : ఆంధ్రసాహిత్య చరిత్ర, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 1974.

లక్ష్మికాంతం. పింగళి : సాహిత్యశిల్ప సమీక్ష, వి. వి. ప్రెస్, తిరుపతి, 1970.

లక్ష్మీనారాయణ, రావిపాటి : పల్నాటి చరిత్ర, రామకృష్ణ ముద్రాక్షరశాల, తొలికూర్పు, 1953.

వల్లభరాయుడు, వినుకొండ : క్రీడాభిరామము, శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, 1972.

వీరభద్రరావు, చిలుకూరి : ఆంధ్రుల చరిత్రము ప్రథమ భాగము.

వీరభద్రాచార్యులు, కన్నెగంటి : సుబ్బదాసు చరిత్ర, ఆరవ ముద్రణ, 1984.

వీరయ్య, దరువూరి : గుంటూరు మండల సర్వస్వం, యువకర్షక ప్రచురణలు. గుంటూరు, 1959.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేంకటకృష్ణశర్మ, వేదం : శతక వాఙ్మయ సర్వస్వము, 1951.

వెంకటరామరెడ్డి, దొడ్ల (అను) : నారదభక్తి సూత్రములు,
శ్రీ రామకృష్ణ మఠం, మద్రాసు, 1983.

వేంకటలక్ష్మీ నరసింహారావు, వాసిలి : నన్నయ్య కవిత్వము - అక్షర రమ్యత,
విశ్వర్షి గ్రంథమాల, చేబ్రోలు,
గుంటూరు జిల్లా, 1977.

వేంకటశాస్త్రి, ముసునూరి : విద్యార్థి కల్పతరువు,
వెంకట్రామ అండ్ కో,
పంచమ ముద్రణ, 1980.

సాంబశివరావు, పులిచెర్ల (సం) : శ్రీ చిరుమామిళ్ళసుబ్రహ్మణ్యకవికృతులు
రాజ్యలక్ష్మీ ప్రెస్, గుంటూరు-2, 1978.

సుబ్బదాసు, చిరుమామిళ్ళ : అంబరీషోపాఖ్యానము,
రుక్మాంగద చరిత్ర, మరికొన్ని శతకాలు
ఓంకార ముద్రాక్షరశాల,
గుంటూరు, 1951.

సుబ్బదాసు, చిరుమామిళ్ళ : శ్రీకృష్ణ లీలామృతము, ప్రహ్లాద చరిత్ర
సిటీ ప్రెస్, గుంటూరు, 1948.

సుబ్బదాసు, చిరుమామిళ్ళ : వేదాంతసార ప్రబోధిని,
సిటీ ముద్రాక్షరశాల, గుంటూరు, 1948.

సుబ్బారావు, వంగూరి : శతక కవుల చరిత్రము, బెజవాడ,
ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల,
మొదటి కూర్పు, 1924.

సుబ్బారావు, వంగూరి : ఆంధ్ర వాఙ్మయ చరిత్రము,
కమలకుటీర్, నరసాపురం, 1957.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతర గ్రంథాలు

ఆంధ్రప్రదేశ్ దర్శిని : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ, ప్రథమ ముద్రణ, 1976.

తెలుగు విజ్ఞాన సర్వస్వము (సంపుటము - 4) : తెలుగు భాషా సమితి, హైదరాబాద్, 1961.

భగవద్గీత : తాత్పర్యకర్త, మళయాళస్వాములవారు, శ్రీ వ్యాసాశ్రమము, చిత్తూరు జిల్లా, 1979.

భర్తృహరి సుభాషితములు ఆంధ్రపద్యసహితము : సాహిత్య కల్పలత, గుంటూరు-2, 1968.

లక్ష్మమ్మ కథ : యస్. వి. గోపాల్ అండ్ కో. మద్రాసు, 1982.

వేమన నీతి పద్య రత్నావళి : సి. వి. కృష్ణా బుక్‌డిపో, వాల్‌టాక్స్ రోడ్, మద్రాసు, 1970.

శతక సంపుటములు : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవనం, హైదరాబాదు, 1968.

సుమతి, వేమన, దాశరథి, కృష్ణ తదితర ముఖ్య శతకాలు :

Census of India, 1961. : District Census Hand Book, Guntur District.

వ్యాసాలు

పల్నాటి భక్తకవి సుబ్బదాసు : వాసిలి వెంకట లక్ష్మీనరసింహారావు, ఆంధ్రప్రభ దినపత్రిక, 24-12-1978.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని సవరణలు

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
4	15	సమాపలోని	సమీపంలోని
5	12	అనంద	ఆనంద
6	3	1959	1859
8	12	ఈసడింపదినా	ఈసడింపబడినా
12	10	హలక్ష్మమ్మ	మహలక్ష్మమ్మ
17	15	వరంవర	పరంపర
21	1	ధద్మారాయుడు	ధర్మారాయుడు
23	9	కుందుర్తి	కుంమారి
35	14	చూర్జికలు	చూర్ణికలు
38	3	ఆచల	అచల
42	17	పా్రకృము	పా్రకృతము
43	23	నుజాత	సుజాత
44	19	వృషాధివశతకం	వృషాధిపశతకం
49	9	భావించటం జరిగింది	భావించవచ్చు
50	11	కృష్టాయ	కృష్ణాయ
52	16	నుషుమ్న	సుషుమ్న
54	22	నమరసిఘంటు	నమరనిఘంటు
55	21	సుఖమనగా	ముఖమనగా
64	15	అవశ్యకత	ఆవశ్యకత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట	పంక్తి	ఉన్నది	ఉండవలసినది
65	10	నరరూపకత్వము	నరూపకత్వము
66	23	ఏంపవలసిన	ఏలవలసిన
68	10	కంపనుబిడ్డ	కంపనుబడ్డ
79	9	అనగా, అది	అనగా అది
81	4	అకాంబు	అకారంబు
83	13	అగ్ని, ఆకాశముల	అగ్ని వాయు ఆకాశముల
83	13	పను	ఏసు
86	21	అనునని	అనునవి
89	10	పషయాలను	విషయాలను
100	20	వృత్యనుప్రాస	వృత్యనుప్రాస
103	2	చించటంలో	రచించటంలో
103	12	యటంను	యటంచు
109	5	అర్యులు	ఆర్యులు
112	14	తెల్పిపో	తెల్పిపో
113	4	వరమ	పరమ
113	9	ఫణిరాకాళింగ	ఫణిరాట్పకాళింగ

116804
पुस्तकालय
कांगड़ी विश्वविद्यालय

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Accn on 13.2.91
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

"Forwarded free of Cost, and with the compliments of The Department of Education, Government of India, New Delhi."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar